ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 232, పేజీలు : 10+4 వెల : 6.50

విద్యార్థులకు ఐబి సిలబస్ 2లో

షెడ్యూలు ప్రకారమే రాష్ట్రంలో ఎన్నికలు: మంత్రి అమర్నాథ్ 6లో

## 33% 'నారీశక్తి'కి

# లోక్‌సభ ఆమోదం



### బిల్లుకు అనుకూలం - 454; వ్యతిరేకం - 2

- కొత్త పార్లమెంటులో పాసైన తొలి చరిత్రాత్మక బిల్లు
- ఎనిమిది గంటలుపైగా సాగిన సుదీర్ఘ చర్చ
- మూడు దశాబ్దాలుపైగా పెండింగ్‌లో మహిళా రిజర్వేషన్
- ఒబిసి కోటా కోసం విపక్షాల పట్టు
- ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరిన అమిత్‌షా
- ఇక రాజ్యసభ ముందుకు బిల్లు
- డీలిమిటేషన్ తర్వాతే 33% రిజర్వేషన్ అమలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** మూడుదశాబ్దాలుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లపై ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగసవరణ బిల్లుకు లోక్‌సభలో మెజార్టీ ఎంపిలు ఆమోదం తెలిపారు. నారిశక్తి వందన్ అధినియం 2023 పేరిట ప్రవేశపెట్టిన ఈబిల్లుపై చర్చలో సుమారు 60మందికిపైగా ఎంపిలు పాల్గొన్నారు. ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం ఈబిల్లును ఆమోదించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాప్రకటించారు. కొత్తపార్లమెంటు భవనంలోజరిగిన మొట్టమొదటి లోక్‌సభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు 454మంది ఎంపిలు అనుకూలంగాను ఇద్దరు మాత్రమే వ్యతిరేకంగాను ఓట్లువేసారు. దీనితో ఈ చరిత్రాత్మక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లయింది. ఈ బిల్లుపై మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులను సభ్యులందరికీ అందించారు. ఓటింగ్ జరిగే ప్రక్రియపై లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్‌కుమార్‌సింగ్ సభ్యులందరికీ వివరించారు. బిల్లుకు మద్దతిస్తున్నట్లయితే ఎస్ అని ఆకుపచ్చ స్లిప్‌పై రాయాలి. వ్యతిరేకిస్తే ఎరుపురంగు స్లిప్‌పై నో అని రాయాలని చెప్పారు. తర్వాత జరిగిన ఓటింగ్‌లో మొత్తం 454 మంది సభ్యులు బిల్లుకు మద్దతిచ్చారు. ఓటింగ్‌కు కొద్దిసేపటిముందే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభలోకి వచ్చారు. అంతకుముందు న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్‌లోక్‌సభలో బిల్లునుప్రవేశపెట్టారు. ఈ బిల్లుతోపాటే రాజ్యాంగసవరణ బిల్లును కూడాప్రవేశపెట్టి మంత్రి బిల్లు ఆవశ్యకతను వివరించారు. ప్రతిపక్షాల పరంగా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా గాంధీ ఈబిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు ఇస్తోందని, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ కలలు నేటికి సాకారం అయ్యాయని చెప్పారు. ఒబిసికేటగిరి మహిళలకు కూడా ఈ రిజర్వేషన్‌లో భాగం చేయాలని డిమాండ్ చేసారు. అంతకుముందు డిఎంకె నుంచి కణిమోజి, ఎన్సీపీనుంచి సుప్రియా సూలే, టిఎంసినుంచి ≫2

### నెరవేరిన రాజీవ్ కల

#### - బిల్లుపై సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో బుధవారం చర్చ సాగింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ దీనిపై చర్చను మొదలుపెట్టి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ≫2

## ప్రభుత్వ ఉద్యోగులకు

# జిపిఎస్ అమలు

### పదవీ విరమణ నాటికి ఇంటిస్థలం కేటాయింపు

- రాష్ట్ర కేబినెట్ సంచలన నిర్ణయం
- జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం
- పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం
- బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇంటిస్థలం మంజూరు
- వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు ఓకే
- కురుపాం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే
- వైద్యరంగంలో జీరో వేకెన్సీ పాలసీ అమలు: సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సంచలనాత్మక నిర్ణయాలను తీసుకుంది. సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం ఎపి కేబినేట్ ఇంచుమించు 50వరకు అజెండా అంశాలు ప్రధానంగా చర్చించి.పలు తీర్మానాలను ఆమోదించింది.ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎస్ అమలుతో పాటు పలువరాలు,సివిల్స్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన వారికి రూ.50వేలు,మెయిన్స్ ఉత్తీర్ణులైతే రూ.లక్ష వరకు ఇవ్వాలని నిర్ణయించారు.ఇందు కోసం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది.ఉద్యోగులకు పదవి విరమణ అనంతరం కచ్చితంగా పెన్షన్ అమలు చేసే విధంగా జిపిఎస్‌ను కేబినేట్ ఆమోదించింది.ఈ విధానాన్ని అనుసరించి ఉద్యోగి పదవి విరమణ చేసే నాటికి ఇంటి స్థలం లేని వారికి తప్పనిసరిగా నివేశ స్థలం కేటాయింపును ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుంది.రిటైర్డ్ ఉద్యోగులకు,వారి పిల్లలు కుడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారు.పిల్లల చదువులు కుడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఉండి ప్రయోజనాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలి ≫2

## ఆర్డీఎఫ్, మావోయిస్టులపై

# మరో ఏడాది నిషేధం

### గుంటూరు, వైజాగ్ జిజిహెచ్‌లలో 350 పోస్టుల భర్తీ

### రాష్ట్ర సమాచార మంత్రి చెల్లుబోయిన వేణు




సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంవలో ఆర్డీఎఫ్, కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టుపై మరో ఏడాదిపాటు నిషేదాన్ని విధించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్(వేణు) తెలిపారు. క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన,అత్యాధునీక వైద్యసేవలను అందించేందుకు వీలుగా గుంటూరు, విశాఖ ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు, గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టు కార్యక్రమాలను ప్రభుత్వం కంట్రోలు చేసిందన్నారు. ఆ సంస్థ రిక్రూట్‌మెంట్‌లు లేవన్నారు. ఆ పార్టీప్రభావం పూర్తిగా నియంత్రించేందుకు వీలుగా ఈ పార్టీపై నిషేదాన్ని పొడిగించామన్నారు. సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎపి స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) బిల్లుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు.

గుంటూరు,వైజాగ్ జిజిహెచ్‌లో 350 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు.గత ప్రభుత్వం విధానాల కారణంగా వైద్య,ఆరోగ్యసేవ రంగాల్లో సేవలు నిర్వీర్యం అయ్యాయన్నారు.ఆరోగ్యశ్రీతో పాటు పలు ప్రయోజనాలు రోగులకు అందలేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యరంగంలో పలు సంస్కరణలను తెచ్చిందన్నారు. ఇంటికి అతి సమీపంలో వైద్యసేవలను అందిస్తూ విలేజీక్లినిక్‌లు అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అంతే కాకుండా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటి ముంగిటకే వైద్య సేవలు మరింత విస్తృతం కానున్నాయన్నారు.53వేల ఉద్యోగాలను వైద్య,ఆరోగ్యశాఖలో ఇప్పటి వరకు ఇచ్చామన్నారు.ఒక్క ఖాళీలేకుండా నిర్ణయం తీసుకున్నామన్నారు.

కాకినాడ బల్క్ డ్రగ్ పార్కును నక్కపల్లిలో ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.కేంద్రం సూచించిన స్థలంలో ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు, ఎపిహైకోర్టులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ఆమోదం మంత్రివర్గంలో లభించిందన్నారు. ఎపి జీఎస్టీ ≫2

## దసరా నుంచే

# 'విశాఖ పాలన'

### స్పష్టం చేసిన సిఎం జగన్

### 'జమిలి'పై కేంద్రానికి మద్దతు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో పరిపాలనా రాజధాని అంశంపై సిఎం జగన్ స్పష్టత నిచ్చారు.దసరా నుంచి కార్యనిర్వాహక రాజధాని వ్యవహారాలు అమలులోకి వస్తాయని వెల్లడించారు.ఈ సారి విజయదశమికి వైజాగ్‌నుంచి తన కార్యకలపాలు ఆరంభమవుతాయని తెలిపారు. విశాఖ నుంచి తన విధులు నిర్వహిస్తానని సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఇది ఎప్పుడనే అంశంపై సందిగ్ధత కొనసాగింది. బుధవారం తన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో సిఎం జగన్ మాట్లాడుతూ విశాఖనుంచి దసరానుంచి తన కార్యక్రమాలను నిర్వహిస్తానని స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి విశాఖలో కార్యాలయాల నిర్ధారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.వన్ నేషన్,వన్ ఎలక్షన్‌పై సిఎం జగన్ స్పందిస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రులను ఆదేశించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంపై సిఎం జగన్ మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా చంద్రబాబు అవినీతి స్కాంలపై చర్చిద్దామని స్పష్టం చేసారు.

అసెంబ్లీ సమావేశాలను అందరు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. జమిలీ ఎన్నికలు వచ్చినా పర్వాలేదు. అలాగైనా ఎన్నికలు వచ్చే ఏడాది ఉంటాయోమో, ఆదిశలో కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప,గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచివచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచి చొరవ ≫2





## నేటినుంచి

# అసెంబ్లీ


**విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతాయి.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి అయిదురోజుల పాటు ఈ సమావేశాలు జరుగనున్నాయి.ఈ సమావేశాలు నిర్ణయించాలనే విషయంపై బిఎసి సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ, శాసన మండలి ఉదయం తొమ్మిదిగంటలకే ప్రారంభమవుతాయి. జిపిఎస్‌తో సహా వివిధ కీలక బిల్లులపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.ఇప్పటికే ఈ సమావేశంలో ప్రతిపాదించి,ఆమోదించే అంశాలకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ≫2

## చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై

# తీర్పు నేటికి వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబును తమకు అయిదురోజుల పాటు విచారించేందుకు తమ కస్టడీకి అప్పగించాలన్న సిఐడి పిటిషన్‌పై తీర్పును విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 21వ తేది ఉదయం 11.30గంటలకు వెల్లడించనున్నది.ఈ కస్టడీ పిటిషన్‌పై బుధవారం ఎసిబి కోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబు, సిఐడి తరుపు న్యాయవాదులు సుదీర్ఘసమయం పాటు కోర్టులో తమ,తమ వాదనలు విన్పించారు. వాదనలు పూర్తయిన తరువాత తీర్పును గురువారం ప్రకటిస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించి అన్ని కీలకాధారాలున్నాయని సిఐడి తరపున ఎఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఎసిబి కోర్టులో వాదనలు విన్పించారు.ఈ కేసుతో ప్రమేయంఉన్న ప్రతి ఒక్కరిని మరింత విచారించాల్సి వుంది. ఈకేసులో రికవరీకంటే కుట్ర కోణాన్ని వెలికి తీయడం ముఖ్యం,ఇందుకు చంద్రబాబును కస్టడీలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఎఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వివరించారు.చంద్రబాబు తరపున సిద్ధార్ద్ లూథ్రా, సిద్ధార్ద్ అగర్వాల్‌లు కోర్టులో తమ వాదనలు విన్పించారు. చంద్రబాబును కోర్టులో హాజరు పరిచిన సెప్టెంబరు10న సీఐడీ కస్టడీ కోరలేదన్నారు.మరుసటి రోజు అంటే సెప్టెంబర్11న కస్టడీకి ≫2



చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్, ప్రజ్ఞాన్

## రేపు చందమామకు

# సూర్యోదయం

### మన రోవర్, ల్యాండర్‌లు నిద్ర లేస్తాయా?

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించిన చంద్రయాన్-3 సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనుందా?. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన శివశక్తి పాయింట్ వద్ద మన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మేల్కొంటాయా? అన్నది ఇప్పుడు ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో కీలక ఘట్టంగా మారింది. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగడంతోనే మనం అంతరిక్ష పరిశోధనలో సరికొత్త రికార్డు సాధించాం. ఒక లూనార్ డే అంటే 14 రోజుల పాటు జాబిల్లి దక్షిణ ధ్రువం మీద చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఎంతో విలువైన సమాచారాన్ని అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందజేశాయి. అయితే 14 రోజుల అనంతరం చంద్రునిపై చీకటి రోజు రావడంతో ల్యాండర్, రోవర్‌లను నిద్రావస్థలోకి చేర్చారు. మరో లూనార్‌డే అంటే 15 రోజుల చంద్రుడిపై చీకటి రోజు మరో కొన్ని గంటల్లో ముగియనుంది. శుక్రవారం ఈ ఆసక్తికర సంఘటనల కోసం ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రుని మీద నిద్రపోతున్న చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్‌ను, ప్రజ్ఞాన్ రోవర్‌ను మళ్లీ నిద్ర లేపేందుకు భారత అంతరిక్ష పరిశోశన సంస్థ ప్రయత్నించనుంది. దీనితో సెప్టెంబర్ 22న చంద్రునిపై సూర్యోదయం కోసం భారత శాస్త్రవేత్తలు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. మరో 14 రోజుల పాటు ఈ రెండు అన్నదమ్ముల వంటి పరికరాలు పనిచేస్తే అది ఒక సరికొత్త చరిత్ర కానుండగా, మరింత విలువైన సమాచారాన్ని భూకేంద్రాలకు అందించే అవకాశం ఉంది. అలా కాకుండా ఉంటే చంద్రుని దక్షిణ ధ్రువంపై మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు భారతరాయబారులుగా అక్కడే ఉండిపోతాయి. ≫2



## తిరుమలలో మరో

# చిరుత బందీ

### నడకదారిలో మళ్లీ ఎలుగుబంటి సంచారం

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో బుధవారం ఉదయం మళ్లీ ఓ చిరుత బందీ అయ్యింది. ఇప్పటికే పట్టుబడిన ఐదు చిరుతల్లో రెండింటిని రెండు రోజుల క్రిందట వదలిపెట్టిన విషయం విదితమే. మరో మూడు చిరుతలు తిరుపతి ఎస్వీజూలో ఉన్నాయి. కాగా గత నెలలో తిరుమలకు వస్తున్న ఆరేళ్ల లక్షిత బాలికపై దాడిచేసి, దారుణంగా చంపితినిన ఘటనాస్థలిలోనే ఈ చిరుతను ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులు బుధ ≫2



మహిళాబిల్లు లోక్‌సభ ఆమోదం పొందడంతో పాట్నాలో బిజెపి మహిళా మోర్చా కార్యకర్తల ఆనందోత్సాహాలు



మహిళాబిల్లు ఆమోదంతో ఢిల్లీలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తల సంబరాల దృశ్యం

# లోక్‌సభ ఆమోదం

≫ కాకోలిఘోష్ దస్తీదార్, తదితరులు ఈ బిల్లును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్దిపొందేందుకు మాత్రమే ఇపుడు హడావిడిగా తీసుకువచ్చారని, 2014నుంచి అధికారంలో ఉన్న బిజెపి అప్పుడే ఎందుకు తీసుకురాలేకపోయిందని ప్రశ్నలు సంధించారు. అలాగే ఒబిసి కేటగిరీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ రూపొందించాలని డిమాండ్‌చేసారు. ప్రతిపక్ష మహిళా సభ్యులు సంధించిన విమర్శలకు కేంద్రమంత్రి స్మృతి ఇరాని జవాబిచ్చారు. యుపిఎ ప్రభుత్వం 2010లో ఈ బిల్లును ప్రవేశపెట్టినా విఫలం అయిందని, అయినా మాదే విజయం అని చెపుతుంటారని, ఈ బిల్లు ఎప్పుడు వచ్చినా ఆ బిల్లు మాదేనని కొందరు చెపుతుంటారని స్మృతి ఇరాని పేర్కొన్నారు. కులాలవారీగా కోటా డిమాండ్‌చేసిన కాంగ్రెస్ దేశాన్ని పక్కదోవ పట్టించాలనిచూస్తోందని అన్నారు.

బిల్లుపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా విపక్షాల ప్రశ్నలకు ధీటుగా స్పందించారు. గత ప్రభుత్వాలు అమలుచేయలేనిమహిళా రిజర్వేషన్ తమ ప్రభుత్వం అమలుచేస్తోందని, దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తమ ప్రభుత్వమే మహిళా రిజర్వేషన్, మహిళా సాధికారతకు పాటుపడుతోందని, బహుశా భవిష్యత్తులోకూడా మరే పార్టీ, ప్రభుత్వం కూడా చేయలేని కార్యాచరణ బిజెపి ప్రభుత్వం అమలుచేసిందన్నారు.

ఒబిసి కోటాపై స్పందిస్తూ సాక్షాత్తూ దేశప్రధాని నరేంద్రమోడీయే ఒబీసి అభ్యర్థి అని ఒబిసిలకు ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చినప్రాధాన్యం గతంలో మరే ఇతర పార్టీ కూడా ఇవ్వలేదని విపక్ష విమర్శలను తిప్పికొట్టారు. జెడియు, ఆర్జెడి, ఎస్పీ పార్టీలప్రతినిధులు కేవలం ఓటు బ్యాంకు స్వార్థం కోసమే ఈ బిల్లును తెచ్చారని, 2024 ఎన్నికలనుంచే ఎందుకు అమలుచేయరని ప్రశ్నించారు. మహిళా సంక్షేమపం, సాధికారతపై చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లను తక్షణమే అమలులోకి తీసుకురావాలని వారు డిమాండ్‌చేసారు.

# నెరవేరిన రాజీవ్ కల

≫ ఈ నారీ శక్తివందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సమర్ధిస్తోంది. ఇది నాకు చాలా ఉద్వేగభరిత క్షణం ఈ బిల్లును తీసుకురావడంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్వప్నం పూర్తిగా నెరవేరింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని నా భర్త రాజీవ్ గాంధీ ఆనాడు రాజ్యసభలో బిల్లు తీసుకొచ్చారు. కానీ అది రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఆ తర్వాత మాజీ ప్రధాని పివి నరసింహారావు హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్లును అమల్లోకి తీసుకురాగలిగింది. దానిఫలితమే, స్థానికసంస్థల్లో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మంది మహిళలు ప్రాతినిథ్యం వహించగలిగారు అని సోనియా గాంధీ తెలిపారు.

ఈ బిల్లు ఆమోదం పొందాలని మేం ఆకాంక్షిస్తున్నాం. అయితే కొన్ని ఆందోళనలు కూడా ఉన్నాయి. మహిళలు రాజకీయ బాధ్యతలు చేపట్టాలని గత 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇంకా ఎంత కాలం వేచిచూడాలి. ఈ బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలి. ఆలస్యమైతే మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఈ కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి. చట్టం సమర్ధ అమలుకు తక్షణమే కులగణన చేపట్టాలి అని సోనియాగాంధీ కోరారు.

# ‘విశాఖ పాలన’

≫ చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలుగుతున్నాం, ఉద్యోగుల సూచనలు, వారి తెలిపిన సవరణలకు అనుగుణంగా జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్దీకరించామన్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తామన్న పనులు 99శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.

చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు. మీరు చేయాల్సిందల్లా మనం చేసిన, చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన వ్యయంతో తట్టుకోవాలన్నారు. స్కామ్‌ల్లో జైలుకు వెళ్లిన వారి గురించి ప్రజలకు తెలుసునన్నారు. నేరం చేసి, దానికి కుడా రాజకీయ ప్రచారం కోసం వినియోగించుకోవాలని ఆలోచించే వారికి భంగపాటు తప్పదన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 237404
2nd Prize Rs.7000/- 79785
3rd Prize Rs.3500/-
01742 05942 10426 25182 58395
59006 68667 69106 85750 91004
4th Prize Rs.200/-
0779 0959 1543 2226 2475 2739 5210
5897 6105 8141
5th Prize Rs.100/-
0488 1306 1839 3702 4216 5697 6670
7053 7953 8357
6th Prize Rs.50/-
0002 1132 2572 4197 5892 7380 8572
0052 1174 2837 4239 5977 7481 8847
0096 1403 2843 4334 6010 7692 8866
0142 1478 2903 4347 6151 7728 8993
0251 1514 3015 4397 6244 7735 9138
0279 1530 3067 4575 6247 7767 9233
0435 1886 3107 5005 6410 7848 9443
0470 1985 3245 5321 6601 7928 9595
0475 1996 3520 5409 6642 7941 9736
0642 2152 3703 5462 6722 8034 9892
0698 2181 3709 5533 6868 8061
0711 2206 3719 5535 6950 8213
0833 2366 3850 5548 7238 8226
1043 2377 3898 5757 7261 8268
1079 2408 4119 5864 7325 8400

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 486321
2nd Prize Rs.7000/- 84244
3rd Prize Rs.3500/-
04734 09522 23627 33511 39277
48098 75081 81624 92738 95332
4th Prize Rs.200/-
0470 2112 4903 7395 7614 7681 7710
7907 8046 9752
5th Prize Rs.100/-
0289 0621 1193 7337 7594 7602 8390
8603 9761 9895
6th Prize Rs.50/-
0019 1612 3261 4658 6128 7565 8877
0027 1755 3265 4686 6172 7625 8920
0154 2030 3389 4809 6268 7637 9059
0216 2054 3401 5014 6303 7686 9118
0230 2121 3540 5043 6630 7770 9205
0279 2194 3692 5044 6750 7842 9292
0347 2545 3977 5167 6875 7856 9538
0705 2679 4076 5242 6876 8126 9649
0786 2726 4205 5703 7138 8231 9731
0809 2849 4223 5723 7185 8361 9966
1048 3074 4248 5828 7251 8530
1051 3133 4259 5865 7436 8540
1065 3140 4414 5972 7462 8661
1182 3185 4448 5993 7514 8704
1468 3199 4635 6121 7539 8718

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 631953
2nd Prize Rs.7000/- 30309
3rd Prize Rs.3500/-
08962 13221 31763 39351 43983
52844 62092 68989 79117 98538
4th Prize Rs.200/-
0814 0910 1375 1492 1797 1826 3933
5953 6020 9298
5th Prize Rs.100/-
0979 1705 2492 5021 5528 5979 6252
7237 7703 8797
6th Prize Rs.50/-
0007 1895 2773 4198 6001 6979 9040
0017 1958 2853 4364 6076 7214 9126
0049 1981 3141 4385 6133 7302 9166
0434 2189 3142 4408 6141 7335 9281
0469 2243 3157 5102 6148 7374 9291
0548 2340 3255 5195 6195 7607 9595
0669 2428 3367 5305 6307 7755 9682
0681 2491 3424 5450 6366 7823 9689
0686 2498 3722 5479 6401 7883 9918
1347 2530 3764 5500 6526 8449 9939
1467 2531 3776 5622 6536 8610
1670 2571 3782 5712 6677 8852
1811 2598 3825 5884 6789 8995
1854 2753 3862 5937 6900 9013
1877 2766 3879 5949 6951 9017

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 544138
2nd Prize Rs.7000/- 20599
3rd Prize Rs.3500/-
01247 02105 20202 23482 40610
42340 55854 62648 81901 89000
4th Prize Rs.200/-
1267 1310 2325 3394 3624 4203 4671
9035 9089 9853
5th Prize Rs.100/-
0630 0746 1812 2894 3212 4036 4453
5743 7341 9765
6th Prize Rs.50/-
0105 1476 2896 4001 5351 7398 8796
0117 1513 2966 4220 5475 7446 8885
0291 1605 3109 4528 5535 7465 8949
0324 1678 3201 4627 5581 7510 8984
0415 1687 3204 4629 5636 7528 9333
0475 1935 3275 4827 5731 7666 9380
0592 2140 3298 4838 5825 7727 9510
0623 2293 3335 4850 5844 7729 9683
0945 2382 3442 4899 6149 7868 9768
0949 2502 3600 4961 6374 7948 9835
1071 2542 3627 4985 6513 8035
1123 2638 3637 5009 6601 8044
1179 2749 3725 5066 6625 8362
1377 2770 3841 5076 6661 8419
1395 2862 3905 5088 6696 8652

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 767200
2nd Prize Rs.7000/- 00441
3rd Prize Rs.3500/-
12237 15242 27921 45697 53484
62467 72429 75835 94597 95583
4th Prize Rs.200/-
0019 0151 1919 2860 3053 3742 3814
7181 7635 9105
5th Prize Rs.100/-
0528 1438 2379 4136 5238 5466 5733
6625 7322 9666
6th Prize Rs.50/-
0035 1720 3178 4281 6182 7931 8769
0266 1747 3268 4305 6467 7953 8845
0296 1888 3272 4440 6539 7970 8856
0329 1940 3333 4495 6739 8046 9318
0345 1999 3538 4612 6810 8057 9381
0352 2081 3597 4644 6908 8062 9519
0456 2172 3754 4672 7045 8085 9536
0737 2268 3756 4782 7094 8139 9579
0771 2319 3778 4821 7211 8195 9625
0929 2373 3818 5101 7617 8263 9900
1084 2408 3876 5233 7661 8293
1289 2487 3997 5354 7708 8433
1335 2493 4022 5404 7783 8557
1441 2687 4147 5561 7832 8611
1502 2697 4268 5959 7868 8653

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 638162
2nd Prize Rs.7000/- 05631
3rd Prize Rs.3500/-
03977 24759 27894 30122 33106
43359 72091 74418 98810 99378
4th Prize Rs.200/-
0901 5691 6130 6251 7224 8133 8919
9615 9774 9956
5th Prize Rs.100/-
1079 3249 4337 4634 7031 7281 7663
8070 9210 9242
6th Prize Rs.50/-
0108 1181 2913 4647 6442 7788 9056
0267 1330 2925 4710 6509 7869 9180
0300 1549 2946 4757 6526 7884 9275
0498 1592 3187 4837 6636 8008 9334
0567 1671 3374 5056 6680 8219 9498
0635 1853 3477 5125 6819 8324 9644
0660 2123 3490 5450 6824 8469 9651
0681 2150 3508 5747 6845 8569 9697
0848 2234 3695 5754 7090 8663 9762
0858 2285 3853 5878 7138 8667 9854
0933 2356 3886 5949 7311 8668
0941 2636 4019 5957 7328 8696
0964 2672 4238 6062 7422 8750
0980 2802 4355 6137 7448 8857
1114 2877 4403 6415 7711 8936

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 457438
2nd Prize Rs.7000/- 83368
3rd Prize Rs.3500/-
17019 23968 25317 28245 63509
71159 77482 78021 78144 87734
4th Prize Rs.200/-
1243 1583 3108 3895 3951 7182 9064
9431 9490 9691
5th Prize Rs.100/-
0266 3300 3752 3906 5447 6399 7127
7470 8964 9347
6th Prize Rs.50/-
0277 2357 3528 4868 6268 7577 8923
0390 2364 3578 4882 6307 7752 8946
0852 2365 3613 5023 6352 8013 8974
1066 2391 3621 5172 6429 8022 8980
1112 2435 3709 5211 6439 8097 9044
1202 2503 3898 5243 6469 8107 9192
1239 2619 3999 5269 6637 8175 9375
1275 2727 4115 5371 6714 8226 9555
1287 2728 4133 5488 6715 8441 9847
1471 2828 4249 5692 6738 8487 9913
1518 2899 4455 5946 6927 8604
1643 3056 4495 5992 6952 8693
1807 3082 4616 6048 7209 8738
1942 3294 4643 6196 7465 8795
2006 3433 4834 6200 7467 8885

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 351505
2nd Prize Rs.7000/- 75889
3rd Prize Rs.3500/-
02287 02634 20843 26015 42161
55065 55258 75739 87805 96012
4th Prize Rs.200/-
2543 2577 6148 6815 6886 7072 7778
8276 8697 9392
5th Prize Rs.100/-
0493 1231 1375 1883 3297 5544 6040
6792 8111 9289
6th Prize Rs.50/-
0076 1295 2909 4358 6468 7982 9236
0194 1324 3053 4464 6495 8057 9334
0257 1559 3058 4591 6596 8095 9360
0377 1588 3079 4603 6746 8278 9515
0400 1620 3307 4736 6869 8282 9615
0620 1707 3446 4930 6974 8352 9729
0709 1752 3457 5034 7050 8382 9851
0844 1937 3534 5160 7139 8575 9882
0885 2056 3656 5235 7171 8602 9927
0913 2073 3799 5236 7207 8665 9968
0916 2279 3856 5441 7263 8897
0987 2520 3929 5632 7369 8906
1202 2597 4020 5687 7415 8923
1229 2729 4156 6002 7797 9177
1232 2832 4259 6180 7915 9178

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 174329
2nd Prize Rs.7000/- 62148
3rd Prize Rs.3500/-
05380 14096 19250 33418 49801
64460 67572 74748 76392 87201
4th Prize Rs.200/-
0477 2094 2528 2677 3622 4701 5112
6250 8096 9916
5th Prize Rs.100/-
3066 4425 4680 4920 5545 5644 5657
6706 9663 9998
6th Prize Rs.50/-
0005 1346 2730 3942 5289 6874 8474
0029 1423 2955 4206 5378 6991 8591
0074 1701 3075 4249 5625 7028 8902
0249 1710 3175 4276 5705 7155 8955
0274 1829 3327 4288 5775 7421 9191
0379 1847 3366 4320 5819 7444 9397
0390 2281 3374 4474 5844 7525 9516
0443 2334 3438 4517 5883 7640 9595
0530 2372 3544 4673 5907 8097 9616
0658 2403 3615 4699 6124 8160 9866
0685 2419 3692 4704 6225 8182
0941 2456 3754 4864 6275 8374
1255 2604 3865 4992 6295 8376
1260 2654 3889 5154 6645 8403
1292 2676 3910 5208 6735 8466

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 647112
2nd Prize Rs.7000/- 38700
3rd Prize Rs.3500/-
07323 12062 16646 52057 53203
63828 69694 75835 89946 94470
4th Prize Rs.200/-
1489 1561 4741 4909 6354 6507 7415
7601 8600 9206
5th Prize Rs.100/-
1754 2038 4027 4248 4457 4940 5196
5827 6159 8060
6th Prize Rs.50/-
0020 1588 3361 5009 6601 7557 8940
0100 1940 3394 5366 6765 7723 8946
0192 1972 3749 5488 6813 7899 9286
0224 1979 4043 5494 6849 7957 9314
0274 2043 4062 5648 6855 7991 9381
0286 2110 4198 5766 6924 8043 9389
0367 2147 4254 5849 6983 8116 9656
0470 2189 4424 5853 7010 8210 9679
0643 2402 4449 5948 7100 8249 9956
0672 2624 4509 6127 7131 8286 9962
0693 3019 4553 6248 7301 8572
0790 3158 4686 6276 7339 8658
0811 3221 4846 6283 7404 8701
0995 3225 4898 6293 7405 8815
1013 3323 4969 6298 7435 8841

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 863208
2nd Prize Rs.7000/- 96615
3rd Prize Rs.3500/-
17822 28913 39610 41304 52123
52838 63605 63789 85234 85667
4th Prize Rs.200/-
1651 1899 2967 3643 3970 6154 6332
8116 9008 9862
5th Prize Rs.100/-
1313 3602 4239 5002 5134 5796 6836
7931 9468 9735
6th Prize Rs.50/-
0021 1490 2927 5078 6452 7773 8898
0070 1498 3237 5153 6475 7925 9114
0118 1543 3466 5260 6482 8008 9490
0142 1685 3649 5278 6489 8091 9561
0303 1703 3708 5302 6636 8158 9720
0354 1738 3747 5320 6706 8182 9751
0414 2058 3763 5348 6714 8322 9772
0462 2091 3858 5389 6987 8464 9863
0468 2484 3914 5751 7139 8476 9879
0775 2515 3956 6027 7179 8500 9998
0893 2575 4361 6073 7398 8532
1001 2637 4562 6118 7462 8613
1124 2707 4583 6132 7469 8688
1249 2798 4726 6172 7701 8716
1438 2874 4769 6416 7721 8807

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 449967
2nd Prize Rs.7000/- 73763
3rd Prize Rs.3500/-
16363 27204 27985 38415 49698
51904 62296 73512 84541 95661
4th Prize Rs.200/-
1306 2017 3989 4087 5573 6220 8179
8488 9274 9834
5th Prize Rs.100/-
0733 1960 2763 3355 3769 5172 5483
5731 6824 9298
6th Prize Rs.50/-
0127 1079 2986 4435 5905 7758 9165
0172 1209 3088 4579 6133 7860 9170
0247 1766 3103 4739 6199 7865 9194
0452 1854 3240 4772 6205 7893 9325
0525 1911 3467 4873 6266 7930 9650
0571 1963 3569 4992 6268 8049 9718
0613 1976 3745 5079 6272 8150 9733
0655 2083 3836 5081 6336 8268 9805
0718 2233 3866 5274 6445 8308 9866
0883 2600 3978 5543 6546 8373 9914
0921 2613 3992 5589 6563 8379
0936 2620 4299 5675 6587 8566
0944 2645 4311 5685 6728 8972
1041 2780 4359 5722 7040 9133
1050 2819 4426 5806 7416 9155

# సూర్యోదయం

≫ **నిద్ర లేచే శక్తి ఉందా?**

ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు మళ్లీ నిద్ర లేచి స్లీప్ మోడ్ నుంచి యాక్టివేట్ అవుతాయా అన్నది ఇప్పటికి ప్రశ్న. అయితే వాటి బ్యాటరీలు పూర్తిగా ఛార్జ్ చేసి ఉన్న కారణంగా అది జరిగే అవకాశం లేకపోలేదని కొందరు శాస్త్రవేత్తలు ఆకాంక్షిస్తున్నారు. బ్యాటరీ కూడా పూర్తిగా ఛార్జ్ చేసి ఉందని చెబుతున్నారు. ఇస్రో అనుకున్నట్లు ల్యాండర్, రోవర్ యాక్టివేట్ అయితే మన శాస్త్రవేత్తలు సృష్టించిన ఇస్రో భూకేంద్రాల పనితీరు ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించక మానదు. ఒకవేళ యాక్టివేట్ కాకుండా ఇవి రెండూ స్లీప్ మోడ్‌లోనే ఉంటే భవిష్యత్తులో అయినా అవి పనిచేసే అవకాశాలు ఉన్నాయా అన్నది మరో ప్రశ్న. చంద్రుడి మీదకు వెళ్లే ఇతర దేశాల రోవర్లు మన ప్రజ్ఞాన్ నుంచి ఏమైనా రహస్య సమాచారాన్ని సేకరిస్తాయా వంటి ప్రశ్నలు కూడా లేకపోలేదు. మొత్తంమీద ప్రస్తుతం చంద్రయాన్-3 పరిశోధన ఇంకా కొనసాగుతుందా, ఆగిపోతుందా అన్న దాని మీద విశేషమైన చర్చలు, నమ్మకాలు కొనసాగుతున్నాయి.

# అసెంబ్లీ

≫ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి . బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్ళస్థలం మంజూరుకు, వైద్యవిధాన పరిషత్ సవరణ బిల్లుకు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు ఆమోదం, కురపం ఇంజినీరింగ్ కళాశాలల్లో 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయింపు తదితరంశాలపైన ఏపీ వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతుంది. చంద్రబాబుపై వచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఆరోపణలుపైన ఈ సమావేశంలో చర్చిస్తారు. తొలుత ఈ సమావేశాలకు దూరంగా ఉండాలనుకున్న టిడిపి సభ్యులు, సమావేశాలకు హాజరవ్వాలని టిడిపిఎల్‌పి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# తీర్పు నేటికి వాయిదా

≫ కోరుతూ మెమో ఎలా దాఖలు చేస్తారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. పాత అంశాలతో ఎలా కస్టడీకి అడుగుతున్నారన్నారు. ఈ కేసు న్యాయ స్థానం విచారణలో ఉండగా సీఐడీ అధికారులు రాష్ట్ర పరిధి దాటి ఏ విధంగా మీడియా సమావేశాలు పెడతారని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి ప్రకటించారు.





బుధవారం న్యూఢిల్లీలో జాతీయ మానవహక్కుల సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్

## అధికారిక కార్యక్రమాలు రద్దు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌కు వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం మంత్రి మండలి సమావేశంలో సిఎం జగన్ కొంత అలసటగా కన్పించారు. అయినప్పటికి ఆయన ఉత్తేజంగా, ఉల్లాసంగా ఉండేందుకు కన్పించారు. అయితే జర్వం తీవ్రం కావడంతో ఆయనను వ్యక్తిగత సహాయక సిబ్బంది వైద్యులను పిలిపించి పరీక్షలు చేయించారు. దీంతో ఆయనకు వైద్యం అందించిన వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సిఎం జగన్‌కు సూచించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన అన్ని అపాయింట్‌మెంట్లను అధికారులు రద్దు చేసారు. ముఖ్యమంత్రి జ్వరం నుంచి కొలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు.

# చిరుత బందీ

≫ వారం తెల్లవారుజామున పట్టుకోవడం విశేషం. ఇప్పటికే చిరుతల బారినుండి రక్షణకు కాలినడక భక్తులకు ఊతకర్రలు అందించిన విషయం కూడా తెలిసిందే. అటవీమార్గంలో చిరుత సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో చిరుత బందీ అయింది. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలోనే ఎలుగుబంటి సంచారాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. దీంతో ఇప్పుడు నడకమార్గంలో మళ్లీభక్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పుడు పట్టుబడిన చిరుత లక్షితను చంపిందా? అనే కోణంలో నమూనాలు పరిశీలించనున్నారు.

# యేడాది నిషేధం

≫ చట్ట సవరణకు నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రివర్గ నిర్ణయాన్ని అనుసరించి తొమ్మిదిమంది జీవిత ఖైదీలకు క్షమాబిక్షపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. విశాఖలో అయిదు ఎకరాల స్థలంలో భారీ సమావేశ ప్రాంగణ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవినీతి కుంభకోణాలకు సంబంధించి సిఐడి నమోదు చేసిన కేసులు గమనిస్తే ఆయన ప్రజలను ఎంతగా మోసగించారో అర్ధమవుతుందన్నారు. విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలనే నిర్ణయం ఎప్పుడో జరిగిందన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జిపిఎస్ అమలు

≫ పింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకం. వారందరిస్తున్న సహకారంతోనే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. వారికి మనం అండగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సీపీఎస్‌ను రద్దు చేస్తానని వారికి వాగ్దానం చేసామన్నారు. ఈ విషయంలో ఎంతో కసరత్తు చేసాం. సీపీఎస్‌ను రద్దు చేసామన్నారు. ఇందుకు ప్రత్యామ్నయం జిపిఎస్‌ను తీసుకుని వచ్చామన్నారు. ఈ విధానాన్ని సిపిఎస్ ఉద్యోగసంఘాల నేతల ముందు ఉంచామన్నారు. వారి సూచనలను మేరకు జిపిఎస్‌లో పలు సవరణలు తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ చిరు ఉద్యోగులకు తాము తీసుకున్న ఈ నిర్ణయం వలన చిరుద్యోగులకు మంచి జరుగుతుందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం కేబినేట్‌లో కీలకామోదం లభించింది. 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మంచి జరుగుతుంది. వారి విషయంలో గతంలో పెట్టిన పరిమితులను తీసివేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలో విలీనం చేసారు, ఈ నిర్ణయానికి సంబంధించి కొన్ని సవరణలు చేసారు. సదరు సవరణ బిల్లును మంత్రిమండలి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో సవరణ బిల్లుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో సంయుక్త సర్టిఫికేషన్ ఉండేలా చట్టసవరణ, ఇందులో చదువుతున్న విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్, ప్రైవేటు యూనివర్శిటీల్లో కుడా నాణ్యత ఉండేలా చర్యలు, ఈ మార్పు వలన పిల్లలకు మంచి జరుగుతుంది. ఇంతకు ముందు ఉన్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, కొత్తగా ఏర్పాటు చేసే విశ్వవిద్యాలయాలకు ప్రపంచంలోని టాప్ 100 విశ్వవిద్యాలయాలతో టై అఫ్ ఉండేలా చట్టసవరణ, దీని వలన జాయింట్ సర్టిఫికేషన్‌కు వీలు కలుగుతుంది. ఇప్పుడు నడుస్తున్న ప్రైవేటు కాలేజీలు యూనివర్శిటీలుగా మారితే వచ్చే అదనపు సీట్లలో 35శాతం సీట్లు కన్వీనర్ కోటాలోకి వస్తాయి. దీని కారణంగా విద్యార్థు మంచి ప్రయోజనం లభిస్తుంది. ఈ బిల్లుకు ఏపీ కేబినేట్ ఆమోద ముద్రవేసింది. కురపం ఇంజినీరింగ్ కాలేజీలో కచ్చితంగా 50శాతం సీట్లు గిరిజనులకు కేటాయించాలనే ప్రతిపాదన, పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం మంత్రిమండలిలో ఆమోదం లభించింది. అసైన్డ్ భూముల క్రమబద్దీకరణకు చట్టసవరణకు ఆమోదం లభించింది. భూదాన్, గ్రామదాన్ చట్టసవరణ బిల్లుకు, దేవాదాయ చట్టసవరణకు బిల్లు కేబినేట్ ఆమోదించింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఈ నెల 30 నుంచి ఆరోగ్యశిబిరాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్‌ను అమలు చేయాలని నిర్ణయించారుమన రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు కమ్యూనికేషన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు వీలు చేకూరుతుంది. బధిర టెన్నిస్ ప్లేయర్ జఫ్రీన్‌కు ఇళ్లస్థలం మంజూరుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వైద్యరంగంలో జీరో వెకెన్సీ పాలసీని అమలు చేయాలని ఎపి మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే దిశలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిమండలి సమావేశంలో సిఎం జగన్ కీలకంగా వ్యాఖ్యానించారు. వైద్యరంగం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏ ఆస్పత్రిలోనైనా ఖాళీని గుర్తిస్తే వెంటనే భర్తీ చేయాలని నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. విద్యావిధానంలో మనం తీసుకుంటున్న మార్పులు పేద విద్యార్థులకు మంచి జరుగుతుందన్నారు. మంత్రి మండలి సమావేశంలో మరిన్ని బిల్లులకు ఆమోదం లభించింది.



సిఎం జగన్ సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమ దృశ్యం

# విద్యార్థులకు ఐబి సిలబస్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం విద్యార్థులకు ఐబీ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. అంతర్జాతీయంగా మన రాష్ట్ర ప్రభుత్వ బడిపిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఐబీ సిలబస్ ప్రవేశంపై ఇప్పటికే మార్గదర్శక ప్రణాళిక తయారీకి సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టే నిర్ణయానికి ఈ రోజు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతర పరిణామాల్లో భాగంగా ఐబీ సంస్థతో సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో ఐబీ సంస్థతో ఎంవోయూ కార్యక్రమం జరిగింది, ఐబీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఏంఓయూ చేసుకుంది. ఎంవోయూపై ఐబీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మాట్ కాస్టెల్లో, ఏపీ మాట కాస్టెల్లో, ఏపీ విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ సంతకాలు చేసారు, సింగపూర్, వాషింగ్టన్ డీసీ, జెనీవా. యూకేల నుంచి వీడియె కాన్ఫరెన్స్‌లో ఐబి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**21-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
షష్ఠి మ.2.14; అనూరాధ మ.3.35
వర్జ్యం రా.9.10-10.46
దుర్ముహూర్తం ఉ.9.59-10.47
మరల మ.2.50-3.38
శుభ సమయం: ఉ.5.00-5.45
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** చెక్కులను అందుకుంటారు. ఆదర్శాలకు ప్రాముఖ్యతనిస్తారు. ఇష్టాగోష్టులు సాగిస్తారు.

**వృషభం:** ఆనందోత్సాహాలతో కాలం గడుపుతారు. పెండింగ్ బిల్స్ మంజూరు. లౌక్యంగా వ్యవహరించి లాభపడతారు.

**మిథునం:** దీర్ఘాలోచనలు సాగిస్తారు. ఫోన్ సంభాషణలు ఎక్కువగా సాగిస్తారు. అనుకూలమైన బదిలీ లభిస్తుంది.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వ్యాపారస్తులకు ఊరట లభిస్తుంది. నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు.

**సింహం:** నలుగురిని కలుపుకుని పనులు సానుకూలపరచుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** జమా ఖర్చులను సరిచూసు కుంటారు. వాహన యోగం. వస్తు భద్రత పట్ల జాగ్రత్త అవసరం.

**తుల:** మీకు ఇష్టం లేని పనుల నుండి తప్పుకుంటారు. చాకచక్యంతో వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. ప్రయోజనాలను పరిరక్షించుకుంటారు.

**ధనుస్సు:** అమ్మకాలకు సంబంధించిన చర్చలు ఊపందుకుంటాయి. రోజువారీ ప్రయాణాల్లో స్వల్ప ఒడుదుడుకులు.

**మకరం:** అందరూ వున్నా మిమ్మల్ని మీరు ఒంటరిగా భావిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా చురుగ్గా ఉంటారు.

**కుంభం:** ఆశించిన రుణాలు అందుకుంటారు. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి.

**మీనం:** వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు. గృహోపకరణాలు అమ్మే వ్యాపారులకు అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భద్రతలో మీకు తోడుగా!

### మాడ వీధుల్లో చిన్నారులు, వృద్ధులకు జియోట్యాగ్

**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్స వాల వాహనసేవల వీక్షణకు విచ్చేస్తున్న చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం పోలీసుల సహకారంతో పిల్లలు, వృద్ధులకు ప్రత్యేకంగా చేతులకు జియో ట్యాగ్ వేస్తున్నారు. బుధవారం ఉదయం సింహ వాహనసేవలో మాఢవీధిలో ఉన్న పిల్లలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిల్లల చేతికి ట్యాగ్ వేసి దానిపై పిల్లల పేర్లు, తల్లిదండ్రుల వివరాలు, ఫోన్‌నంబర్ ఉండేలా చూస్తున్నారు. టిటిడికి పోలీసుసేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వివిధ ప్రదేశాల్లో భక్తులకు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులకు సేవలందిస్తున్నారు. అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు. శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో, రద్దీగా వుండే ప్రదేశాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ట్యాగ్‌లను కడుతున్నారు.

### బిగ్‌బాస్ షోపై తాజా పిటిషన్‌ను

## డిస్పోజ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** బిగ్‌బాస్ షో నిలుపుదల చేయాలని ఏపీ హైకోర్టులో దాఖలైన తాజా పిటిషన్ డిస్పోజ్ అయింది. ఇదే అంశంపై ఇప్పటికే రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. బిగ్‌బాస్-7 షోను నిలిపివేయాలని ఏపీ హైకోర్టులో ఈ ఏడాది జూలైలో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బిగ్‌బాస్ నిర్వాహకులకు, ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న చలనచిత్ర నటుడు అక్కినేని నాగార్జునకు ఏపీ హైకోర్టు నోటీసులు కుడా జారీ చేసింది. ఇప్పుడు అదే విషయంపై మరో ఫిల్ దాఖలైంది. తాజాగా దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పటికే దాఖలైన పిటిషన్లతోనే అనుబంద పిటిషన్‌ను ఫిర్యాదుదారు వేసుకోవచ్చని న్యాయస్థానం సూచించింది.

బిగ్‌బాస్ షో నట్టింట్లో అశ్లీలతను సృష్టిస్తోందని ఆ షోను నిలిపివేయాలని పిటిషన్లు హైకోర్టు విచారణలో ఉన్నాయి. షోకు సంబంధించి ముందస్తుగా వీడియోలను పరిశీలించాలని పిటిషనర్లు కోరారు. సీపీఐ నారాయణ సైతం బిగ్‌బాస్‌షోపై తీవ్ర విమర్శలు చేసారు. ఈ రియాల్టీ షోపై హైకోర్టు కూడా గతంలో కీలకవ్యాఖ్యలు చేసింది. నిర్వాహకులకు చురకలు వేసింది. నిర్వాహకులకు నోటీసులు జారీ చేసింది.

## 'గోవిందకోటి'కి తొలిఅడుగు

### కోటి నామాలు రాసే పుస్తకాలు వితరణ



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంతోబాటు హిందూ సనాతన ధర్మం వ్యాప్తికి 'గోవిందకోటి' రాసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 25ఏళ్లలోపు యువత 'గోవిందకోటి' రాస్తే వారి కుటుంబంలో ఆరుమందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. ఇందుకు అవసరమైన కోటినామాలు రాసే పుస్తకాలను భక్తులకు అందించేందుకు బుధవారం ఉదయం తొలి అడుగు పడింది. తిరుపతిలోని వినాయకసాగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడు గోవింద కోటి రాస్తున్నట్లుగా తీర్చిదిద్దారు. ఈ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఇక్కడ గోవిందకోటి నామాలు రాసే పుస్తకాలను భక్తులకు వితరణ చేశారు. అంతేగాక తిరుపతిలోని వినాయకసాగర్‌లో వినాయక మండపం చుట్టూ గోవిందకోటి నామం రాయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వకండి టిటిడి విజ్ఞప్తి

**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరిగే గరుడసేవకు అలంకరించే గొడుగులను చెన్నై నుండి తిరుమలకు తీసుకువచ్చే సమయంలో గొడుగుల ఊరేగింపులో భక్తులు కానుకలు ఇవ్వరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. బ్రహ్మోత్సవాల సమయంలో ఏటా తమిళనాడు చెన్నై నుండి గొడుగులు హిందూ సంస్థలు తీసుకురావడం పరిపాటి. ఈ గొడుగులు నేటి సాయంత్రం తిరుమలకు చేరుకుంటాయి.

## చంద్రబాబు అరెస్ట్‌ను బిజెపికి ముడి పెట్టడం సరికాదు

### ఆయుష్మాన్ భారత్ ఎపిలో అమలు కాకపోవడం దురదుష్టకరం

### ఏలూరు పర్యటనలో బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శలు



ఏలూరు నగరంలోఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును పంపిణీ చేస్తున్న పురందేశ్వరి

**ప్రభాతవార్త-ఏలూరు:** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడి అరెస్టును బిజెపికి ముడి పెట్టడం సరికాదని, చంద్రబాబు అరెస్టు విధానాన్ని బిజెపి ఆది నుండి ఖండిస్తూనే వుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న మద్యం పాలసీ అక్రమాలపై సిబిఐకి లేఖ రాస్తానన్నారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 73వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా పురందేశ్వరి బుధవారం ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఖండ్రికగూడెం ప్రాంతంలో గల సుఖీభవ కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్రం అందుబాటులోనికి తీసుకువచ్చిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికి వెళ్లినా వైద్య సహాయం పొందవచ్చన్నారు. అలాగే ఈ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. పేదలకు ఉపయోగకరంగా వుండే ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యంలో జరుగుతున్న కుంభకోణాన్ని వెలికితీయాల్సిన అవసరం వుందన్నారు. చంద్రబాబుపై బిజెపి కేసు పెట్టలేదని, అందువల్ల చంద్రబాబు అరెస్టును బిజెపికి ఆపాదించడం సరికాదన్నారు. పొత్తుల విషయం కేంద్ర అధిష్టానం దృష్టిలో వుందని, సహజంగా ఎన్నికలకు మూడు నెలల ముందే పొత్తులపై పార్టీ అధిష్టానం దృష్టి సారిస్తుందని, పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి నేతలంతా కట్టుబడి వుంటామని స్పష్టం చేశారు.

ప్రధాని మోడీ జన్మదినం రోజు ప్రారంభించిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారికి లబ్ధి పొందే గొప్ప అవకాశం కలిగిందని, ఇందుకోసం మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రూ.13 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సకాలంలో ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వెళ్లే అనేక ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయడంలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి వుందని, పోలవరం ప్రాజెక్టు కేంద్రానికి అప్పగిస్తే నిర్వాసితులకు న్యాయం జరిగేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నప్పటికీ నివేదికల ఆధారంగా కేంద్రం ఎప్పటికప్పుడు సకాలంలో నిధులు విడుదలచేస్తూనే వుందని వివరించారు. కాగా రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఏలూరు జిల్లాకు వచ్చిన పురందేశ్వరికి కలపర్రు టోల్‌ప్లాజా వద్ద బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మహిళా మోర్చారాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లాధ్యక్షుడు విక్రమ్ కిషోర్‌లతో పాటు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## కోడికత్తికేసు: ఎన్ఐఎ కోర్టులో వాదోపవాదాలు

### తదుపరి విచారణ 29కి వాయిదా



**జగదాంబ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** విశాఖపట్నంలోని ఎన్ఐఎ -ఎడిజె కోర్టులో బుధవారం కోడికత్తి కేసుపై విచారణ జరిగింది. విచాణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. అనంతరం జనుపల్లి శ్రీనివాసరావు వేసిన బెయిల్ పిటీషన్‌పై నేడు అనగా గురువారం వాదనలు వింటామని జడ్జి చెప్పినట్టు.. నిందితుడి తరుపు న్యాయవాది సలీం తెలిపారు. విచారణ అనంతరం నిందితుడు శ్రీనివాసరావు తరుపు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ 'కోడికత్తికేసు విచారణను ఈనెల29కి వాయిదా వేశారు. శ్రీనివాస్ బెయిల్ పిటిషన్‌పై జడ్జినేడు వాదనలువింటా మన్నారు. సిఎం జగన్ ఖచ్చితంగా కోర్టుకుహాజరుకావాలనీ, విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజు వైఎస్సార్సీపి నాయకులపై కూడా కేసునమోదయ్యిందన్నారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదన్నారు. న్యాయవాదిగా వైఎస్సార్సీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలనీ డిమాండ్ చేస్తున్నాననిస్పష్టం చేసారు. శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరినట్టు చెప్పారు. ప్రతివాదిగా ఉన్న ఎం జగన్‌నేరుగా కోర్టుకుహాజరుకాలేనంటున్నారని తెలపడంతో వీడియో మోడ్ ద్వారా విచారించాలని కోర్టును అభ్యర్థించానని న్యాయవాది సలీం అన్నారు.

**దళిత సంఘాల ఆగ్రహం:**

కోడికత్తికేసులో నిందితుడు దళితుడు కావడం వల్లఇబ్బంది పెడుతున్నారని దళిత సంఘం నేత బూసి వెంకటరావు అన్నారు. సుమారు ఐదు ఏళ్లనుంచి కోర్టుకుహాజరుకావడానికి జగన్ తాత్సరం చేస్తున్నారన్నారు. మాకు న్యాయస్థానాలు మీద పర్తి నమ్మకం ఉందనీ, జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## వలంటీర్లు దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు

### రెండు వ్యవస్థలు రెండు కళ్లు: జగనన్నకు చెబుతాంలో ఎంఎల్ఎ



జగనన్నకు చెబుతాం కార్యక్రమాల్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళవాస్తి,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** వాలంటీర్లు నాకు కనిపించే దేవుళ్లు, సచివాలయ ఉద్యోగులు వరప్రసాదులు ప్రభుత్వానికి రెండు వ్యవస్థలు రెండు కళ్లు అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. జగనన్న పాలన విన్నూత్న పథకాలతో సంస్కరణలతో ముందుకు నడిపిస్తున్నానన్నారు. ప్రజల సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారానికి అధికారులతో 'జగనన్నకు చెబుతాం' కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు తన కంటికి దేవుళ్లుగా కనబడుతున్నారని సచివాలయ ఉద్యోగులు వర ప్రసాదంగా భావిస్తున్నామని కరోనా కష్టకాలంలో వారందించిన సేవలు ఎలా అభివర్ణించేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రసంశల వర్షం కురిపించారు.

**క్షేత్ర స్థాయిలో పరిశీలనకే జగనన్నకు చెబుతాం:**

నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజల ఇళ్లకు ఆర్థిక సంపదను పంపిణి చేసామని అలాగే ఇంకా ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోవటానికి క్షేత్ర స్థాయిలో ప్రజలు ఏం కోరుకుంటున్నారు., తెలుసుకొని అక్కడికక్కడే వివరాలున మోదు చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు మండల స్థాయిలో సమస్యలకు సంబంధించి తెలుసుకొని పరిష్కరించేందుకు చక్కటి వేదికను జగనన్న ఏర్పాటు చేసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1902 కాల్ సెంట ర్లను సిఎం ఏర్పాటుచేసి ప్రజలకు న్యాయం అందుబాటులో ఉంచారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం జగనన్న అనునిత్యం శ్రమిస్తున్నారని అందులో భాగంగానే గ్రామ సచివాలయాలు వాలటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి పేద ప్రజలపై తనకున్న ప్రేమను చాటుకున్నారని వివరించారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు మరువలేనిదని వాలంటీర్లు సేవలు మరువరానిదన్నారు. సచివాలయ సిబ్బంది కూడా ప్రజలతో ప్రేమగా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూరని మునుముందు కూడా వారు ఎంతో ప్రజా సేవ చేయాలని ప్రజా సేవ చేయటం ద్వారా మీరు మీకుటుంబసభ్యులు చల్లగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, ముత్యాల పార్థసారధి, నాని, కొల్లూరు హరి నాయుడు ఆర్‌డిఓ కె.యస్‌రామారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు శ్రీకాళహస్తి ఎంపిడిఓరపీఖాన్, రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రోకు దండిగా నిధులిచ్చి ప్రోత్సాహించాలి :ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక బ్లాక్‌బస్టర్ సినిమా నిర్మాణానికయ్యే బడ్జెట్ కంటే తక్కువ ఖర్చుతో చంద్రయాన్ 3 ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టి అంతరిక్షప్రయోగాల్లో భారత కీర్తి పతాకాన్ని ఎగరేసిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కు దండిగా నిధులు కేటాయించి ప్రోత్సాహించాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. భారత అంతరిక్షయాత్రలో మహోజ్వల ఘట్టం-చంద్రయాన్ విజయం అన్న అంశంపై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రతీ ఒక్కరూ అభినందనీయమన్నారు. భారత అంతరిక్ష కార్యక్రమాల కోసం కేవలం రెండు బిలియన్ డాలర్ల బడ్జెట్ మాత్రమే ఉందన్నారు. అదే అమెరికాకు చెందిన నాసాకు 62 బిలియన్ డాలర్ల బడ్జెట్ ఉందన్నారు. అంటే ఇస్రో బడ్జెట్ కంటే అది 31 రెట్లు అధికమన్నారు. అంతరిక్ష ప్రయోగాల బడ్జెట్‌కు కోతలాని ఆయన ప్రశ్నించారు. భారత అంతరిక్ష ప్రయోగాలలో అంగారక గ్రహంపై పరిశోధనల కోసం ఇస్రో చేపట్టిన మంగళయాన్ మిషన్ అత్యంత తక్కువ వ్యయంతో పూర్తయిందన్నారు. ఇంత తక్కువ వ్యయంతోనే ప్రపంచం అబ్బురపడే అంతరిక్ష ప్రయోగాలు చేస్తున్న ఇస్రోకు దండిగా నిధులు సమకూర్చితే ఇంకా ఎలాంటి అద్భుతాలు సృష్టించగలదో నిరూపిస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలకు కేటాయించిన మొత్తంలో 8శాతం కోత పెట్టడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వైజ్ఞానిక మేధను చెరబట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీది విజయసాయి రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేకమంది సైంటిస్టులను వేధింపులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల రంగంలో దేశం ఆశించింత పురోగతిని సాధించలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఆవిష్కరణలకు పేటెంట్లు తెస్తే డబ్బే డబ్బు అని ఆయన చెప్పారు. 1962నుంచి అంతరిక్ష పరిశోధలను తమ పార్టీ ఎంతో ప్రోత్సాహించిందని కాంగ్రెస్ చెబుతుంటే 2014 నుంచి మేము అందించిన సహకారంతోనే ఇస్రో ఇన్ని ఘన విజయాలు సాధించిందని బిజెపి చెప్పుకుంటోందన్నారు. వీళ్లద్దరి మధ్య అనేక వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికినట్లు చెప్పుకునే ముఖ్యమైన మూడో వ్యక్తి ఉన్నారని, ఆయన ఎపి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని ఆయన వ్యాఖ్యానించారు. ఐటీ విప్లవం తీసుకువచ్చానని, కంప్యూటర్, సెల్‌ఫోన్‌ను తానే కనిపెట్టానని ఆయన ఇప్పటికే వందల సార్లు ప్రకటించుకున్నారన్నారు. ఆయన ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా ఆ పేటెంట్‌లను వినియోగించుకుంటున్న ఐటీ కంపెనీలు, కంప్యూటర్ తయారీ కంపెనీలు, సెల్‌ఫోన్ కంపెనీల నుంచి వేల కోట్ల రూపాయల రాయల్టీ కింద రాబట్టవచ్చని ఆయన కేంద్రానికి సూచించారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఎక్కడున్నామని ఒక్కసారి అవలోకన చేసుకోవాలని అన్నారు. ఇస్రో స్థాపనకు కేవలం నాలుగేళ్ల ముందు ఏర్పాటైన నాసా ఇప్పటివరకు వేయికి పైగా అంతరిక్ష ప్రయోగాలు చేపడితే ఇస్రో కేవలం 200 మిషన్లు మాత్రమే పూర్తి చేయగలిగిందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే మనం మరిన్ని మిషన్లు చేపట్టాలని అప్పుడే అంతరిక్ష వాణిజ్యంలో మన దేశం ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. అంతరిక్ష వైజాఞనిక రంగంలో వలసలు నిలవరించాలన్నారు. దేశీయంగా పెరుగుతున్న అంతరిక్ష కార్యక్రమాల అవసరాలకు తగినట్లుగా మానవ వనరులను సమకూర్చుకోవాలంటే ఇలాంటి సంస్థలు దేశంలో మరిన్నింటిని స్థాపించాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. దేశంలో ఉద్యోగ అవకాశాలు లేక ప్రతీ ఏటా వేలాది మంది ఇంజనీర్లు, సైంటిస్టులు పలు దేశాలకు వలసపోతున్నారన్నారు. వందలాది మంది ఐఐటి గ్రాడ్యుయేట్లు ఉద్యోగావకాశాలు కోసం అమెరికా వంటి దేశాలకు వలస పోతున్నారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ వలసలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ఆయన ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.




## సింహవాహనంపై 'యోగనరసింహుడు'

**తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి కన్నుల పండువగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం ఉదయం దేవదేవుడు అనంతతేజోమూర్తిగా యోగనరసింహుడి అలంకారంలో మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతులందుకున్న మలయప్ప ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులను కరుణించారు. సింహవాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు.


సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహరూప దర్శనంతో అనేకశక్తులు చైతన్యవంతులవుతాయి. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్‌ఒ నరసింహా కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు.

## ముత్యపుపందిరిపై కాళీయమర్దన కృష్ణుడు



**తిరుమల,సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకృష్ణుని అవతారమే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఏడుకొండల్లో ఆవిర్భవించిన స్వామిచల్లని దేవుడు. భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. తిరుమలలో స్వామివారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం రాత్రి మలయప్పస్వామి కాలీయమర్ధన కృష్ణుడి అలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించారు. ముత్యాలు విలువైనవి. చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, సివిఎస్ఒ నరసింహా కిశోర్ పాల్గొన్నారు.

## తామర,తులసి గింజలతో స్నపన తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు బుధవారం మధ్యాహ్నం గోవిందుని ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు, జీయంగార్లు ఉత్సవమూర్తులకు విశ్వక్సేనారాధన, పుణ్యాహావచనం, ముఖప్రక్షాళన, ధూపదీపనైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు సుగంధద్రవ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుంచి 3గంటల వరకు వేదోక్తంగా జరిపించారు. అనంతరం రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలు, తామర, తులసి గింజల మాలలు ఉత్సవర్లకు అలంకరింపజేశారు. తమిళనాడు తిరుపూర్‌కు చెందిన రాజేందర్ ఈ మాలలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం నుండి ఘాట్‌లో ద్విచక్రవాహనాలు బంద్



**తిరుమల, సెప్టెంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శుక్రవారం రాత్రికి (రేపు)అత్యంత ప్రధానమైన గరుడసేవ నిర్వహిస్తారు. ఈ గరుడవాహనసేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి. ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నారు. గరుడసేవ రేపు రాత్రి జరగనుంది. ఈ ఏడాది గరుడసేవ రాత్రి 7గంటలకే ప్రారంభమవుతుంది. గరుడసేవను దృష్టిలో వుంచుకుని సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం కల్పించడంతోబాటు గరుడసేవ వీక్షించేలా చూస్తున్నారు. ఇందుకోసం గురువారం సాయంత్రం 6గంటల నుండి శనివారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలను టిటిడి పూర్తిగా రద్దుచేసింది. ఎప్పటిలాగే భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. పెరటాసి మాసం కావడంతో...శుక్రవారం రాత్రికి గరుడసేవరోజు భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు, అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదనపు లడ్డూలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
"e" Procurement Short Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023
Tender Notice No.: 22/2023-24/CE/SE(P-II)/EE(PD-I)/DB/GVMC, Dt: 20.09.2023
Number of Works : 03, Value of Works : Rs.9.16 Crores
Tender Opening Dt: 20.09.2023, Closing Date : 29.09.2023
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I) Cell No.: 98483 08824.
For Commissioner

వార్త


మనసులో మాలిన్యం ఉన్నప్పుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం.

- యూంగ్

# 'నారీశక్తి'కి వందనం!

సామాజికంగా సమగ్రాభివృద్ధి సాధనకు రాజకీయ అధికారమే ఎంతో కీలకమని భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో స్పష్టం చేశారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళాశక్తిని రాజకీయ అధికారంవైపు ఎదగకుండా అడ్డుకోవడానికి కారణం పురుషాధిక్య భావజాలం అనేది వాస్తవం. ఎట్ట కేలకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళాలోకం ఆకాంక్షను నెరవేరుస్తూ లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధి నియమ్' బిల్లును కేంద్రప్రభుత్వం మంగళ వారం లోక్‌సభలో ప్రవేశపెట్టి బుధవారం చర్చ అనంతరం ఆమోదింపచేసింది. బిల్లుకు వ్యతిరేకంగా కేవలం రెండు ఓట్లు మాత్రమే రాగా, అనుకూలంగా 454 ఓట్లు వచ్చాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో రెండోరోజు పార్లమెంటు నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలిరోజే కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగం (128వ సవరణ బిల్లును 2023 దిగువసభలో ప్రవేశపెట్టారు. అంతకంటే ముందు సోమవారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్ర వేశారు. బిల్లుపై బుధవారం నుండి చర్చ ప్రారంభమైంది. గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంటు నూతన భవనంలో లోక్‌సభ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లుగా ఇది రికార్డుకెక్కింది. పదిహేనేళ్లపాటు అమలులో ఉండే ఈ రిజర్వేషన్‌లో వెంటనే కాకుండా 2026లో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) తర్వాత అమలులోకి తేవాలని నిర్ణయించారు. అది పూర్తయి రిజర్వేషన్ అమలులోకి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. అన్ని ఆటంకాలు దాటుకొని చట్ట ప్రకారం ఆమోదముద్రలు పడితే 2029లో పార్లమెంటులో ఈ రిజర్వేషన్ చట్టప్రకారం కోటా అమలు అయ్యే అవకాశం ఉంది. అయితే 2026 డీలిమిటేషన్ పూర్తయితే ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశాలున్నాయి. అయితే 2024 ఎన్నికల నుండే ఈ బిల్లును అమలు చేయాలని బుధవారం లోక్‌సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయ అధికారాల్లో సగంపాలు ఇవ్వాలనే డిమాండ్ ఏనాటినుంచో ఉంది. అనేక చర్చలు, సుదీర్ఘ అధ్యయనాల తర్వాత 1996లో మొట్టమొదటిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లు పార్ల మెంటు ముందుకు వచ్చింది. దాదాపు రెండున్నర దశాబ్దాలకుపైగా అది రకరకాల ఆటంకాలను ఎదు ర్కొంటూ వ్యూహాలు, ప్రతివ్యూహాలతో అటకెక్కించారనే చెప్పొచ్చు. కొన్నిపార్టీలు ఈ రిజర్వేషన్లపై ప్రత్యక్షంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తుంటే మరికొన్ని పైకి మద్దతు తెలుపుతున్నట్లు చెబుతున్నా లోపాయికారీగా మోకాలడ్డుతూనే ఉన్నాయి. దేవెగౌడ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి 11వ లోక్‌సభలో ఆ తర్వాత 1998 డిసెంబరులో అటల్‌బిహారీ వాజ్‌పేయి హయాంలో 12వ లోక్‌సభలో అనంతరం 1999 డిసెంబరులో వాజ్‌పేయి హయాంలోనే 13వ లోక్‌సభలో చర్చకు తెచ్చారు. 2008 మన్మోహన్ సింగ్ కాలంలో రాజ్యసభ ముం దుకువచ్చింది. తర్వాత దాన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. అయితే ఈ పాత బిల్లుకు 2014 లోనే కాలం చెల్లిందని న్యాయశాఖామంత్రి అర్జున్ మేఘ్వాల్ చెప్తున్నారు. దీన్ని విపక్ష సభ్యులు వ్యతిరేకించారు. ఆ వాదనను తోసిపుచ్చుతూ అందుకే ఇప్పుడు కొత్తగా 128వ రాజ్యాంగ సవరణ బిల్లు 2023ను కొత్త పేరుతో లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లు న్యాయశాఖమంత్రి వెల్ల డించారు. ఈబిల్లు చట్టరూపం దాలిస్తే ప్రస్తుతం 543 మంది సభ్యులున్న లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం 181కి చేరుతుంది. మూడింటరెండొంతులు మెజార్టీ స్పష్టంగా ఉన్నా ఇంతకాలం ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆ బిల్లువైపు చూడలేదనే చెప్పొచ్చు. మేనిఫెస్టోలో కూడా మహిళా రిజ ర్వేషన్ అమలు చేస్తామని కేంద్రపెద్దలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇన్నాళ్లకు ఈ బిల్లును గట్టెక్కిం చేందుకు మోడీ ప్రభుత్వం నడుం కట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. వాస్తవంగా భారత దేశ ఎన్నికల్లో మహిళా ఓటర్ల భాగస్వామ్యం క్రమక్రమంగా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతున్నది. మొన్న 2019 లోక్‌సభ ఎన్నికల్లో 67.2శాతం పురుష ఓటర్లు పోలింగ్‌లో పాల్గొ నగా మహిళలు దాదాపు అదే స్థాయిలో (67శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది. మహిళా ఓటర్లు నిర్ణయాత్మక పాత్రలో ఉన్నారనే విషయం ఎన్నో రాష్ట్రాల ఎన్నికల్లో స్పష్టమైంది. ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ 2016 తమిళనాడు ఎన్నికల్లో జయలలిత గెలవడానికి మహిళా ఓటర్లు మూలం. 2019సంవత్సరానికి ముందు దాదాపు మూడింటరెండువంతులు రాష్ట్రాల్లో పురుషులకన్నా మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2019 నాటికి స్త్రీ పురుషులు సరిసమానంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇలామహిళల ఓటింగ్ శాతం యేదాదియేడాదికి పెరుగుతున్నా పదవుల విషయంలో మాత్రం పురోగతిలేదనే చెప్పొచ్చు. ఓట్ల శాతంలో నాలుగోవంతుకు కూడా చేరుకోలేదు. ఏదిఏమైనా ఈ మహిళా బిల్లు పూర్తిగా అమలులోకి వస్తే విధానాల రూపకల్ప నలోనూ నారీశక్తి భాగస్వామ్యానికి ప్రాధాన్యత లభిస్తుంది. ఈబిల్లును గతంలోలాగా కుంటిసాకులతో అటకెక్కించకుండా అన్నిపార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలిపి పట్టాలెక్కించాలి.

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

గురువు లేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనిషి సమానం.



సత్యసాయి బాబా

# ప్రజావాక్కు



### మహిళా బిల్లు ఆమోదం!

చట్టసభల్లో మహిళలకు 33శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు ఉద్దేశించిన రిజర్వేషన్ బిల్లుడ్రాఫ్టని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం అభినందనీయం. ఇక పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడమే తరువాయి. ఏళ్లనాటి కలనిజం కాబోతుందని ఆలోచించడానికి ధైర్యం చాలడం లేదు. ఎందుకంటే ఇదే రకం తంతు 26 ఏళ్లగా మళ్లీమళ్లీ జరుగుతూవచ్చింది. కాబట్టి బిల్లు అన్ని అవరోధాలను దాటి చట్టంగా రూపుదిద్దుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకథ విన్నప్పుడల్లా ఉట్టిమీద చేపల కూర కథ గుర్తుకు వస్తుంది. ఇంట్లో అందరూ పక్కా శాఖాహారులే. అయితే ఉట్టి మీద చేపలకూర మాయం అవుతుంది. ఎలానో అంతు పట్టదు. ఇదీ అంతే. పార్లమెంట్‌లో బిల్లు పాస్ కావడానికి అవసరమైన సంఖ్యాబలం ఎప్పుడూ ఉంటుంది. బలమైన అధికార, ప్రతిపక్షాలు ఇరువైపులా బిల్లుపట్ల సానుకూలంగా ఉంటాయి. కానీ ఒక్కసారి కూడా పాస్‌కాదు. 2010లోమాత్రం రాజ్యసభలో పాస్‌అయినా లోక్‌సభ మొహంచూడలేకపోయింది. వాస్తవానికి గట్టిగా అనుకుంటే ఇట్టే అమలులోకి రావాల్సిన చట్టం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చట్టం చుట్టంకాదు

స్కిల్ ఆర్థికనేరం రుజువైనందున ప్రతిపక్ష నేత నారాచంద్ర బాబు నాయుడు జైలు జీవితం గడుపుతున్నారు. తప్పు చేసిన వారుఎప్పటికైనా శిక్షనుఅనుభవించక తప్పదు. పదేపదే మేము అధికారంలోకి వస్తేఎవ్వరినీ వదలమంటూ వీధిరౌడీల్లా పరుష పదజాలం ఉపయోగిస్తూ, శాంతికి భంగం కలిగించే విధంగా ప్రజలను రెచ్చగొడుతూ, మాట్లాడే ఈ ద్వయం ప్లస్, రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్రం రెండుగా విడిపోయి చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పుడు జనాలునమ్మకంతో జగనన్నకు పట్టం కట్టారు. 40కిపైగా సంక్షేమ పథకాలతో పాలనను పరుగులు తీయిస్తూ ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా ఉన్నారు. వచ్చేఎన్నికల్లో కూడా సిఎం కావడం తథ్యం.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### బెల్టు షాపులను నియంత్రించాలి

రాష్ట్రంలోప్రతిగ్రామంలో మరీముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్యనే ప్రతి వైన్‌షాపులకు రెండు లక్షల రూపాయలను టెండర్ వేసిపొందడం జరిగింది. బెల్ట్‌షాపుల వలన వైన్స్ షాపులు గిరాకీతగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఉండే విధంగా బెల్ట్‌షాపులను రద్దు చేయాలి.

-ఆర్. రవీందర్, జనగాం

### ప్రపంచశాంతిని కోరుకోవాలి

శాంతి ఉన్న ప్రదేశం సకల సౌభాగ్యాలతో విలసిల్లుతుంటుంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపైన అనేకసార్లు భారత దేశం తనవాణిగా వినిపించింది. వినిపిస్తూనే ఉంది. శతాబ్దాల కాలంక్రితం అలెగ్జాండర్‌లా దేశాలపైదండెత్తి సామ్రాజ్య విస్తరణ చేయాలనుకునే సంస్కృతి నుండి దేశాలు బయటపడ్డా ఇప్పటికీ చైనా, పాకిస్థాన్ లాంటి దేశాలు కక్షపూరిత ధోరణి కావచ్చు. ఐక్యరాజ్యసమితి ద్వారా అనేక మార్గదర్శ కాలు రూపొందించబడినా అగ్రరాజ్యాల బేఖాతరువలన అవి పూర్తిగాఅమలుకు నోచుకోవడంలేదు. ప్రస్తుతం ఆక్రమణ ధోరణి కంటే ఆధిపత్య ధోరణికి ప్రాధాన్యత పెరిగిపోయింది. చంద్రయానం, సూర్య యానంఅంటూ అంతరిక్షంలోకి దూసుకుపోతున్న ఈ కాలంలో కూడా సంకుచితమైన ఆలోచనలతో ప్రగతి నిరోధకంగా తయారైన యుద్ధకాంక్షకుగాని, ఉగ్రవాద చర్యలకు గాని పూనుకోకుండా శాంతిసంక్షేమంకోసంప్రజలందరూప్రపంచశాంతిని కోరుకోవాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఉపాధ్యాయులకు స్కూళ్లో తంబ్ వేయడం లేకపోతే ప్లాట్లు అమ్ముకోవడానికో, బీమాచేసుకోవడానికో వారంతా వెళ్లిపోతారంటూఉపాధ్యాయులపట్లఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాలతో మరింత ప్రమాదమని, స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించినా మెచ్చుకోరని, సిఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రం వాళ్ల దృష్టిలో పిచ్చోడని, మంచిని గమనించకపోతే ఎలాఅని, ఇంత అన్యాయంగా టీచర్లు ఉంటే ఎలాఅని, సమాజం ఎప్పుడు బాగుపడుతుందని టీచర్ల పిల్లలను మాత్రం ప్రైవేట్ స్కూల్‌లో చేర్పిస్తారని అన్నారు. మీడియాలో ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి వెంటనే ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కాలికేయుల పాలన పోవాలి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్రరాష్ట్రం వంటి తెలుగు రాష్ట్రాలను ఏలిన ఏముఖ్యమంత్రి కూడా పదవిలో లేనప్పుడు జైలుకెళ్లలేదు. అప్పటి పాలకులు ప్రతిపక్ష నాయకులను సమాన స్థాయిలో గౌరవించేవారు. నేటి విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత కక్షలో భాగంగా తాను 16 నెలలు రిమాండ్ ఖైదీగాజైలులో ఉన్నందున అదేతరహాలో కనీసం16 రోజులైనా చంద్రబాబునాయుడు జైలులోపెట్టాలని అధికార అహంతో జైలుకు పంపించారు.

-తిప్పినేని రామదాసప్పనాయుడు, మేడ్చల్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆరు గ్యారంటీలతో అధికారం చేజిక్కేనా?

**తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.**

శ్రీరామ్

మరొక రెండు నెలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసేవే. కాబట్టి ఈ ఎన్నికలలో గెలుపుని అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ బిజెపిలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలని బిఆర్ఎస్ ముందుకెళుతుంటే కాంగ్రెస్, బిజెపిలు మొదటిసారి గెలిచి తెలంగాణలో పాగా వేయాలని రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన మొదటి శాసనసభ ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన పార్టీగా గెలుపుని అందుకోవటంలో కాంగ్రెస్‌పార్టీ భంగపడింది. రెండో శాసనసభ ఎన్నికలలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని ఓడించడానికి ఐదు పార్టీలతో మహాకూటమి ఏర్పాటు వ్యూహం కూడా బెడిసి కొట్టి పరాజయం పాలైంది. కానీ మూడోసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో విజయతీరాలకు చేరడానికి తన రాజకీయ వ్యూహాన్ని కాంగ్రెస్ పార్టీ మార్చుకున్నట్లుగా కనిపిస్తుంది. బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడంతోపాటు తెలంగాణ సెంటిమెంటుని సంక్షేమ పథకాలతో ఓటర్లను తనవైపునకు తిప్పుకొని విజయం సాధించాలనే ఎత్తుగడలతో ముందుకెళుతున్నట్లుగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సంక్షేమం. దేశంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డుపరిస్థితులు ఎదురైనప్పుడు గెలుపుకోసం ఇందిరాగాంధీ ఇచ్చిన గరీబ్‌హటావో నినాదంతోపాటు 20సూత్రాల ఆర్థిక పథకం కాంగ్రెస్‌ని ఒడ్డున పడేశాయి. కర్ణాటక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఐదు గ్యారంటీలు కీలకపాత్ర పోషించాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపు కోసం ఒకవైపు ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి డిక్లరేషన్‌లను ప్రకటిస్తూ తుక్కుగూడ సభ నుండి మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం లాంటి ఆరు గ్యారంటీలను ప్రకటించారు. ఈ ఆరు గ్యారంటీల ద్వారా మహిళలు, రైతులు, వృద్ధులు, పేదలు, యువ ఓటర్లను ఆకర్షించాలనేది కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడగా కనిపిస్తుంది. ముఖ్యంగా మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా మహిళలకు ప్రతినెల 2500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం లాంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్‌లలో కాంగ్రెస్‌పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటలో ఇలాంటి హామీలతో మహిళా ఓట్లను ఆకర్షించగలిగాయి. అధికారంలోకి రాగలిగాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటియాభైలక్షల మహిళా ఓటర్లను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ ప్రకటించిన మహాలక్ష్మి గ్యారంటీ మహిళా ఓట్లను ఆకర్షించగలిగితే కాంగ్రెస్ విజయ అవకాశాలు మెరుగుపడతాయి. గృహజ్యోతి గ్యారంటీ ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ కూడా ఓటర్లపై ప్రభావం చూపెట్టబోతుంది. 2004లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతులకు ఉచిత విద్యుత్ హామీ నాడు కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చిన విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అలాగే ఇందిరమ్మ ఇండ్లు గ్యారంటీలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్లస్థలం ఇస్తామనే హామీ ఉద్యమకారులపై పడితే పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రయోజనాలు పొందని ఉద్యమకారులు కాంగ్రెస్ వైపునకి మొగ్గితే బిఆర్ఎస్‌కి రాజకీయంగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. తెలంగాణ ఇచ్చిన పార్టీ ఇమేజ్‌తోపాటు డిక్లరేషన్లు గ్యారంటీలు సంక్షేమ అజెండా కాంగ్రెస్




పార్టీని విజయతీరాలకు చేరుస్తుందని బలంగా విశ్వసిస్తుంది. 2019 లోక్‌సభ ఎన్నికల తరువాత వరుస ఓటమితో కుదేలైన కాంగ్రెస్ పార్టీ హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సాధించిన విజయంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే కర్ణాటక విజయంలో ఐదు గ్యారంటీలతోపాటు సిద్ధరామయ్య డికె శివకుమార్ జోడి, సునీల్ కనుగోల్ సెందిల్ ఎన్నికల వ్యూహాలు, రాహుల్ ప్రియాంక గాంధీల ప్రచారం బిజెపిపార్టీ పాలన అవినీతితోపాటు కాంగ్రెస్ పార్టీ కలిసి కట్టుగా పనిచేయడం కాంగ్రెస్ పార్టీకి విజయం దక్కేలా చేశాయి. కాంగ్రెస్‌పార్టీ విజయ పరంపర కర్ణాటక నుండి తెలంగాణ మీదుగా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల వరకు కొనసాగి 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి బలాన్ని పెంచుకుంటే తప్ప మళ్లీ కాంగ్రెస్‌కి పూర్వవైభవం దక్కదు. కాబట్టి కాంగ్రెస్ గెలిచి తీరాలని కాంగ్రెస్ అదినాయకత్వం భావిస్తుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో బలమైన అధికార బిఆర్ఎస్‌ని కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎదుర్కొని గెలిపించే నాయకత్వం ఎక్కడ అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2004లో 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డి శ్రీనివాసుల జోడి సమిష్టి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించిన విధంగానే ఇప్పుడు కాంగ్రెస్ సమిష్టిగా ఎన్నికలలో పోరాడి గెలవగలదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో చేరికలతో కాంగ్రెస్‌పార్టీ తన పూర్వపు బలాన్ని కొంత పెంచుకోగలిగినా అది ఖమ్మం, నల్గొండ మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలకే పరిమితమైందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ చేవెళ్ల లాంటి ఐదు లోక్‌సభ నియోజక వర్గాల పరిధిలోని దరిదాపు 35శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీకి గెలుపు అవకాశాలు లేవని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు తన నివేదికలో చెప్పినట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ అంత సులభం కాదనే వారు లేకపోలేదు. గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. దాని కార్యక్రమాలు పెరిగినాయి. రాహుల్ గాంధీ జోడోయాత్ర తరువాత కాంగ్రెస్ పార్టీ కొంత నాయకత్వ సమస్య నుండి బయటపడగలిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ తన పాత సంప్రదాయ రాజకీయపద్ధతుల నుండి బయటపడకపోతే ఈతరం యువ ఓటర్లను ఆ పార్టీ చేరుకోలేకపోవచ్చు. దేశంలో మోడీని రాష్ట్రంలో కెసిఆర్‌ని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే కాంగ్రెస్ కూడా నూతన రాజకీయ వరవడిని అలవర్చుకోవాలి. డిక్లరేషన్లు, గ్యారంటీలు ప్రకటించడమే కాదు. వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి ఓట్ల రూపంలో మలిచే యంత్రాంగాన్ని కాంగ్రెస్ తయారు చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు సాధించగలుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి త్రిముఖపోటీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు అటు కాంగ్రెస్ ఇటు బిజెపిలో మధ్య చీలిపోతే సునాయాసంగా గెలుస్తామని బిఆర్ఎస్ భావిస్తున్న తరుణంలో గెలుపుకోసం కాంగ్రెస్ రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలే ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను మలుపు తిప్పుతాయనడంలో సందేహంలేదు. ఇక్కడ గెలిచిన పార్టీకి రాజకీయంగా సానుకూలమైన వాతావరణం కలుగుతుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ రణక్షేత్రాన్ని తలపించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసన సభఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ఇంకా సుదూర ప్రయాణం మిగిలి ఉందనేవాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వశ్రేణులు గ్రహించాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలు కాంగ్రెస్‌లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఉండవచ్చు. కానీ కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోరులో ఒక జాతీయ పార్టీ గెలిచింది. కానీ తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు ఒక బలమైన ప్రాంతీయ పార్టీని గెలవాలి అనే రాజకీయ సమీకరణాలను గుర్తుంచుకోవాలి. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నచోట జాతీయ పార్టీలు గెలుపుకోసం ఎంతగా శ్రమించాలో కాంగ్రెస్ లాంటి గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలియని రాజకీయం కాదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై బలమైనముద్ర వేయబోతున్నాయని చెప్పడంలో సందేహంలేదు. ●

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్యరాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి యేటా సెప్టెంబరు 21ని ప్రపంచశాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచ శాంతిదినాన్ని 1982 సెప్టెంబర్‌లో నిర్వహించారు. 2002లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజికాభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని, ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరువాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భవించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచయుద్ధాన్ని నివారించడంలో విఫలమగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్యసమితి స్థాపించ బడింది. ప్రతిసభ్య దేశమూ ఐ.రా.స సాధారణసభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐరాస చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐరాస సభ్యత్వం రావాలంటే ఐరాస భద్రతా సభ ఆమోదంపై ఐరాస సాధారణ సభ తీర్మానంజరగాలి. నియమాలప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హతకలిగిఉంటాయి. కాని ఐరాసా ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్యదేశాలకు (బెలారస్, భారతదేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతేకాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటెవిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్నిదేశాలు కూడా మరికొన్ని ఐరాస సభ్యదేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐరాస సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐరాస ఏర్పడినప్పుడు 51 మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదావారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమించింది. ఉదాహరణకు సోవియెట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతం 193దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. యుద్ధాలు జరగకుండా చూడడం, అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం, దేశాలమధ్య స్నేహసంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించేటట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అయితే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయింది. ఐక్యరాజ్యసమితిలోని అగ్రరాజ్యాల ఆధిపత్యం కొనసాగుతుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్రరాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేకపోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీనపడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 76 ఏళ్లపాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ మానవాళిని కాపాడగలదని ఆశిద్దాం. ●

# కుల, చేతివృత్తులకు భరోసా విశ్వకర్మ యోజన

డాక్టర్ శ్రవణ్ కుమార్ కందగట్ల

దేశంలోని కులవృత్తులను, చేతివృత్తులను బలోపేతం చేయడానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లాంటి ఒక బృహత్తరమైన పథకాన్ని విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రారంభించిన గురు-శిష్య పరంపరను లేదా చేతులు, పనిముట్లతో పనిచేసే చేతివృత్తులు, కళాకారులచే సాంప్రదాయ నైపుణ్యాల కుటుంబ ఆధారిత అభ్యాసాన్ని బలోపేతం చేయడం, పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న కొత్త కేంద్ర ప్రభుత్వ పథకం. దేశంలో పేద మధ్యతరగతి సంప్రదాయ చేతివృత్తి కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారుస్తుందనే విధంగా ఉంది. భారతదేశంలోని ఈ చేతివృత్తులు, కళాకారులు, వ్యవసాయ కార్మికుల తర్వాత అతిపెద్ద ఉపాధి సమూహం. మనదేశంలో వ్యవసాయేతర రంగంలో 2030 నాటికి దాదాపు 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయని అంచనా. ఆ దిశగా సూక్ష్మ, చిన్నసంస్థల పాత్రను పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశంలో 200 మిలియన్లకుపైగా జీవనోపాధి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చేతివృత్తుల ఆర్థికవ్యవస్థతో ముడిపడి ఉంది. 50 శాతం కంటే ఎక్కువ మంది చేతివృత్తుల కళాకారులు మహిళలు, అట్టడుగు వర్గాలకు చెందినవారు ఉన్నారు. పనికి ఆహార పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఒక విప్లవాత్మకమైన విధానాన్ని తీసుకొచ్చి ఉపాధిని కల్పిస్తే, ఈ విశ్వకర్మ పథకం కూడా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేతి వృత్తులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక పరిపుష్టికి దోహదం చేసేలాఉంది. ఎందుకంటే మహాత్మాగాంధీ వంద రోజుల ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు జరిగి దేశంలో ఉన్న ప్రజలందరికి వేతన ఉపాధి అందించి దోహదపడింది. ఆ తరువాత దేశంలో అంతటి ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పథకంగా ఈ పథకం దాదాపు ముప్పైలక్షల కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగితే తప్పకుండా దేశ చేతివృత్తుల, హస్తకళల ప్రజల ఆర్థిక స్థితిగతులు మారుస్తుంది. విశ్వకర్మ యోజన అనేది సాంప్రదాయక చేతిపనులు, నైపుణ్యాలలో నిమగ్నమై ఉన్న వ్యక్తులకు ఆర్థిక సహాయం అందించడానికి రూపొందించబడిన భారత ప్రభుత్వ దూరదృష్టితో కూడిన కార్యక్రమం. ఈ పథకం హస్తకళాకారులకు బలమైన మద్దతు వ్యవస్థను అందించడానికి, భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో కూడా దోహదపడుతుంది. చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం విశ్వకర్మ యోజన గొడుగు కింద, దేశవ్యాప్తంగా 18 చేతివృత్తుల కులాల సాధికారత కోసం 13వేల కోట్ల రూపాయల ప్రత్యేక కేటాయింపులను కేటాయించారు. ఈ యోజన ద్వారా దాదాపు 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ పథకం హస్తకళాకారులకు రూ. మూడు లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందచేస్తుంది. వారి కళాత్మక కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఆర్థిక పరిమితులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అనుకూలమైన వడ్డీ రేట్లతో దశలవారీ రుణ పంపిణీ ప్రారంభ దశలో ఈ పథకం చేతివృత్తుల వారికి ఐదుశాతం వడ్డీరేటుతో రూ.ఒక లక్షవరకు రుణాలను అందచేస్తుంది. ఈ వడ్డీరేటు ప్రస్తుత మార్కెట్ రేట్లకంటే గణనీయంగా తక్కువగా ఉంది. కళాకారులు అధిక వడ్డీఛార్జీల భారం లేకుండా క్రెడిట్‌ని పొందగలుగుతారు. తదుపరి దశలో ఈ పథకం ఐదు శాతం వడ్డీ



రేటును కొనసాగిస్తూ రూ. 2లక్షల వరకు క్రెడిట్ మద్దతును అందిస్తుంది. సమగ్ర నైపుణ్యం పెంపుదల వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఈ యోజన అధునాతన శిక్షణా కార్యక్రమాల ద్వారా చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంపొందించడంపై పనిచేసేలా ఉంది. ప్రధాన మంత్రి ఈ పథకం కింద సాంప్రదాయ కళాకారులకు సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి అమూల్యమైన అవకాశాన్ని అందుకుంటారని, ఈశిక్షణ వడ్రంగులు, టైలర్లు, బుట్టలు అల్లేవారు, క్షురకులు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరులు, మిఠాయిలు చేసేవారు, చెప్పులు కుట్టేవారు, ఇతరుల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి వారికి అధునాతన సాంకేతికతలు, జ్ఞానంతోసాధికారత కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని పెంపొందించడం ద్వారా ఉపాధి కల్పించడం దీని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం కింద వివిధ శిక్షణా కార్యక్రమాల మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దీనివల్ల చేతివృత్తిదారులు ఎలాంటి ఆర్థికభారం లేకుండా నాణ్యత శిక్షణ పొందగలుగుతారు. సాంప్రదాయ కళాకారుల ఆదాయాలను పెంచడం, సాంప్రదాయ కళలు, చేతిపనుల రంగంలో కొత్త ఉద్యోగాలు, అవకాశాలను సృష్టించడం, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, ప్రచారం చేయడం, అలాగే సాంప్రదాయ భారతీయ కళలని, చేతిపనులను ప్రపంచ మార్కెట్లో మరింత పోటీగా మార్చడం లక్ష్యాలుగా పెట్టుకొని పనిచేసే గ్రామీణ స్థాయిలో సాంప్రదాయ వృత్తులలో కొత్త అవకాశాలని సృష్టించవచ్చు. నేటి ఆధునిక కాలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి అవకాశాల కోసం ఎక్కువగా నగరాలకు వలస వస్తున్న ఈ తరుణంలో కులవృత్తులపై ఆధారపడిన వారికి ఇతర వృత్తులపై ఆధారపడకుండా సొంత వృత్తిని కొనసాగించడానికి దోహదపడుతుంది. అలాగే చేతివృత్తుల వారికి సులభంగా రుణాలు అందేలా చూడటం, నైపుణ్యాన్ని మెరుగుపరచడం అధునాతన సాంకేతికతలు, పరిజ్ఞానంతో కళాకారులను సన్నద్ధం చేయడం, ఆధునిక సాధనాలను కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించడం, డిజిటల్ లావాదేవీలను స్వీకరించడానికి చేతివృత్తుల వారిని ప్రోత్సహించడం, చేతివృత్తుల వారి చేతి పనులను సమర్థవంతంగా మార్కెటింగ్ చేయడంలో వారికి సహాయం చేయడం లాంటివి ఇందులో ప్రధానంగా ఉన్నా వారికి ఈఅంశాలపై పూర్తి అవగాహన కల్పించాలి. అప్పుడే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయి. ఈ పథకం పునాది కేంద్ర మద్దతుతో నిర్మించబడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం దానిసమర్థవంతమైన అమలులో కీలకం. అందుకు రాష్ట్రప్రభుత్వాలు సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా 18 కులాలకు సంబంధించిన వారికి మూడులక్షల రూపాయలవరకు ఎటువంటి షూరిటీలేకుండా లోన్లు మంజూరు చేయడంవల్ల వారికి కొంత ఆర్థికంగా సహాయం చేసినట్లు అవుతుంది. అదేవిధంగా వారు కులవృత్తులలో నూతన ఉత్పత్తులను తయారు చేయడానికి కావలసిన శిక్షణను కూడా ఇవ్వడం వల్ల వారు కొంత ఆర్థికంగా ఎదిగి పేదరిక సూచి కంటే మెరుగైన స్థానంలోకి వెళ్లే అవకాశాలున్నాయి. విదేశీ ఉత్పత్తులు కాకుండా స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులకు ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం పలు కులవృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల నగదు ప్రకటిస్తున్నారు. కానీ లబ్ధిదారుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అదే విధంగా వారికిస్తున్న ఆర్థికసహాయం చాలాతక్కువ. ఏదిఏమైనా కులవృత్తులను ప్రోత్సహించడానికి దేశంలో ఉన్న పేద మధ్యతరగతి వెనుకబడిన బిసివర్గాలను సాంప్రదాయక కులవృత్తులపై ఆధారపడుతున్న వారిని ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం తప్పకుండా సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నారు. ●

# పిల్లలకు ఫుల్ ఫేర్



## రైల్వేకు రూ.2800 కోట్ల ఆదాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** రైళ్లలో చిన్నారుల ప్రయాణానికి సంబంధించి సవరించిన నిబంధనల కారణంగా భారతీయ రైల్వేకు రూ.2800 కోట్లు అదనపు ఆదాయం సమకూరింది. సవరించిన నిబంధనలు అమల్లోకి వచ్చి ఏడేళ్లు కాగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.560 కోట్లు వచ్చినట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ మేరకు ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సమాచారం ఇచ్చింది. రైళ్లలో ఒకప్పుడు 5-12 యేళ్ల చిన్నారులకు సపరేట్ బెర్త్ ఎంచుకున్నా టిక్కెట్ ధరలో సగం మాత్రమే వసూలు చేసేవారు. 2016 మార్చి 31న కొత్త నిబంధనలను రైల్వే శాఖ ప్రకటించింది. సపరేట్ బెర్త్/సీటు ఎంచుకుంటే పెద్దల్లానే పూర్తి టిక్కెట్ ధర వర్తిస్తుందని తెలిపింది. ఒకవేళ సపరేట్ బెర్త్ వద్దనుకుంటే హాఫ్ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ నిబంధనలు 206 ఏప్రిల్ 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 2016-17 నుంచి 2022-23 వరకు వేర్వేరు ఆర్థిక సంవత్సరాల్లో రైల్వే శాఖకు ఎంత మొత్తం ఆదాయం సమకూరిదీ ఆర్‌టిఐ దరఖాస్తుకు రైల్వే శాఖ సమాధానం ఇచ్చింది. గడచిన ఏడేళ్లలో ఫుల్ ఫేర్ చెల్లించి సపరేట్ బెర్త్/సీట్‌ను వినియోగించుకుని 10 కోట్ల చిన్నారులు ప్రయాణించినట్లు రైల్వే శాఖ తెలిపింది. 3.6 కోట్ల మంది మాత్రమే హాఫ్ టిక్కెట్ ధర చెల్లించినట్లు పేర్కొంది. అంటే రైళ్లలో ప్రయాణించే చిన్నారుల్లో 70శాతం మంది ఫుల్ టిక్కెట్ చెల్లించే ప్రయాణిస్తున్నట్లు వెల్లడైందని ఆర్‌టిఐ కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ పేర్కొన్నారు. దూర ప్రయాణాలు చేసే వారు సపరేట్ బెర్త్ వినియోగించుకుంటున్నారని, దీనివల్ల రైల్వేకు అదనపు ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

## తక్షణమే అమలుకురావాలి
## ఒబిసి మహిళలకూ కల్పించాలి
## లోక్‌సభలో బిల్లుపై చర్చలో సోనియా గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** లోక్‌సభలోప్రవేశపెట్టినమహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తున్నదని పార్టీ పార్లమెంటరీ విభాగం చీఫ్ సోనియాగాంధీ ప్రకటించారు. అయితే ఈ కోటాను తక్షణమే అమలుచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒబిసి మహిళలకు సైతం రిజర్వేషన్లు ఉండాలని రానున్న కొత్తచట్టంలో ఈ అంశాన్ని కూడా జోడించాలని ఆమె డిమాండ్‌చేసారు. ప్రతిపక్షం వైపునుంచి మహిళా బిల్లుపై చర్చను ప్రారంభించిన సోనియా మాట్లాడుతూ ఈ బిల్లును తీసుకురావడంలో జరిగిన జాప్యం వల్ల భారతీయ మహిళలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. దివంగత ప్రధాని తన భర్త రాజీవ్‌గాంధీ కన్నకలలు పాక్షికంగా మాత్రమే సాకారంఅయ్యాయన్నారు. ఈ బిల్లు పూర్తిగా ఆమోదం పొందితే తన భర్త కలలు సిద్ధించినట్లవుతుందని అన్నారు. బిల్లు ఆమోదించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే తమకు ఆందోళన కూడా ఉందని, గడచిన 13 ఏళ్లుగా భారతీయ మహిళలు రాజకీయ అవకాశాలకోసంఆశతో ఎదురుచూస్తున్నారని, ఇపుడు వారిని మరికొంతకాలం వేచి ఉండాలని చెపుతున్నారని, రెండు, నాలుగు, ఆరు, లేదా నిమిదేళ్లు ఇలా ఎంతకాలం అనికాంగ్రెస్ పార్లమెంటరీచీఫ్ ప్రశ్నించారు. భారతీయ మహిళల పట్ల ఈ వైఖరి సమంజసమేనా అని ఆమె ప్రశ్నించారు. ఈ బిల్లును వెంటనే అమలుకు తీసు కు రావా ల న్న ది కాం గ్రెస్ పార్టీ డిమాండ్ అని పూర్తి గా అమ లు చేయ డంతోపాటు ఎస్సీ ఎస్టీ ఒబిసి మహిళల కలలు కూడా సాకారం అయ్యేటట్లు రిజర్వేషన్లలో పొందుపరచాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిల్లులో ఈరిజర్వేషన్లు 15 ఏళ్లపాటు కొనసాగుతాయని, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కొనసాగుతాయని, ఎస్సీఎస్టీ రిజర్వేషన్లపరిధిలోనే మహిళా రిజర్వేషన్లు ఉంటాయని అన్నారు. నారీశక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లును తక్షణమే అమలుకు తీసుకురావాలని, అన్ని అండ్డంకులను దాటేటట్లు చర్యలు చేపట్టి అమలుచేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు. పొగచూరిన పొయ్యిలుననపన కిచెన్లనుంచి ప్రకాశవంతమైన స్టేడియంలవరకూ భారతీయ మహిళల ప్రయాణం సుదీర్ఘమైనదని అన్నారు. చివరకు తాము అనుకున్న లక్ష్యాలకు చేరారరని సోనియా కొనియాడారు. భారతీయ మహిళలు సహనానికి ఓర్పునకు మారుపేరని సముద్రమంత విశాలమైన మనసు ఉన్నవారని ఆమె కొనియాడారు. తన సొంత ప్రయోజనాలకోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఎప్పుడూ తప్పులు చేయదని, హిమగిరుల వంటి సమున్నత స్థానం సాధించారని, సంక్లిష్టసమయాల్లో భారతీయ మహిళఇచ్చే నైతిక మద్దతు ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఒకమహిళ ఓర్పును సహనాన్ని అంచనావేయడం కష్టమని, అవిశ్రాంతంగా పనిచేస్తుందని, అలసట అనేది ఆమెకు తెలియదని సోనియా పేర్కొన్నారు. ఈ బిల్లుప్రవేశపెట్టిన రోజు తనకు ఎంతో కీలకమైన రోజని, తన జీవితభాగస్వామి రాజీవ్‌గాంధీ మొట్టమొదటిసారి రాజ్యాంగ సవరణను తెచ్చి మహిళలను ప్రోత్సహించే బిల్లును తెచ్చారని, ఫలితంగానే స్థానిక సంస్థల్లో మహిళల పాత్రపెరిగిందన్నారు. అయితే రాజ్యసభలో ఏడు ఓట్లతోనే వీగిపోయిందని, తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పివినరసింహారావు హయాంలో అది ఆమోదం పొం దిందన్నారు. ఈ బిల్లుసవరణ కారణంగానే నేడు దేశంలో 15 లక్షల ఎన్నికైన మహిళాప్రతినిధులు స్థానిక సంస్థల్లో ఉన్నారన్నారు. తొలుత సభాకార్యకలాపాలుప్రారంభం కాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ బుధవారం ఈ బిల్లును లోక్‌సభలోప్రవేశపెట్టారు. మహిళా సాధికారతకు నిర్దేశించిన ఈ బిల్లును రాజకీయాలకు అతీతంగా ఆమోదించాలనికోరారు. దీనితోపాటు రాజ్యాంగసవరణ బిల్లును కూడా లోక్‌సభలోప్రదేశపెట్టారు. కొత్తపార్లమెంటు భవనంలోప్రవేశపెట్టిన మొట్టమొదటి బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లుకావడం విశేషం. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో ఈ రిజర్వేషన్లద్వారా 33శాతం అమలుకు వస్తుందని అన్నారు. జనాభా గణన, పునర్విభజన ప్రక్రియ పూర్తయినతర్వాతనుంచి ఈ రిజర్వేషన్లు అమలుకువస్తాయన్నారు.

# కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది

## భారత్‌పై ఆరోపణలకు అమెరికా నిపుణుల హెచ్చరిక

**ఒట్టావా, సెప్టెంబరు 20:** ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై పలు దేశాలు స్పందిస్తున్నాయి. అమెరికాలోని కొంతమంది నిపుణులు ట్రూడో తీరును తీవ్రంగా ఖండించారు. కెనడా చర్య సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. అటు ఈ వ్యవహారంపై స్పందించిన ఆస్ట్రేలియా భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరమని పేర్కొంది. భారత్, కెనడా మధ్య చోటు చేసుకున్న పరిణామాలపై వాషింగ్టన్‌లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ ఖలిస్తానీ ఉద్యమాన్ని లాభార్జనగా చూస్తున్న కొంత మంది చేతుల్లో ట్రూడో కీలుబొమ్మగా మారారు. ఖలిస్థానీ నేత హత్యలోకి భారత్‌ను లాగుతూ అతడు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఇది రాజకీయంగా ట్రూడోకు దీర్ఘకాలంలో లాభం చేకూరుస్తుందేమో గానీ, నాయకత్వ లక్షణం మాత్రం కాదు. ఈ వ్యవహారంలో అమెరికా నేతలు ఎట్టిపరిస్థితుల్లో జోక్యం చేసుకోకూడదని భావిస్తున్నాం. ఎందుకంటే కెనడా నిప్పుతో చెలగాటమాడుతోంది అని ట్రూడో తీరుపై మండిపడ్డారు. భారత్‌పై కెనడా ఆరోపణలు ఆందోళనకరం. అయితే ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మా భాగస్వామ్య పక్షాలతో కలిసి తాజా పరిణామాలను మేం సునిశితంగా పరిశీలిస్తున్నాం. మా ఆందోళనలనుభారత్‌తో కూడా పంచుకున్నాం. దీనిపై ఇంతకంటే మేం మాట్లాడలేం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ విలేకరులతో అన్నారు. అటు బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపి తన్మన్‌జీత్ సింగ్ కూడా దీనిపై ట్విటర్ వేదికగా స్పందించారు. కెనడా వ్యాఖ్యలు ఆందోళనకరం. దీనిపై యుకె ప్రభుత్వంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. న్యాయం జరగాలి అని పేర్కొన్నారు. ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్‌తీవ్రంగా ఖండించింది. ఇదే సమయంలో భారత రాయబారిపై కెనడా బహిష్కరణ వేటు వేయగా, బదులుగా భారత్ ఆ దేశ రాయబారిని బహిష్కరించింది. దీంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు రాజుకున్నాయి.

# ప్రస్తుతం 81 మంది ఉన్నాం

## త్వరలో 181 అవుతాం

## బిజెపి ఎంపి హేమామాలిని



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాను మద్దతిస్తున్నట్లు బిజెపి ఎంపి హేమామాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళల కోసం తీసుకున్న ఈ గొప్ప నిర్ణయంతో సెప్టెంబరు 19 చారిత్రాత్మక రోజుగా మారింది. నూతన పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ మొదటి బిల్లు త్వరలోనే ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నాం. ప్రస్తుతం 81 మంది మహిళా ఎంపిలున్నారు. ఈ బిల్లు తర్వాత మా సంఖ్య దాదాపు 181 అవుతుంది. దీంతో మహిళా ప్రాతినిథ్యం పెరుగుతుంది. మహిళలకు ఆకాశమే హద్దు. కాబట్టి మరింత ఉత్సాహంతో ప్రజా జీవితంలో పని చేసేందుకు వారు ముందుకురావాలి అంటూ ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కొత్త పార్లమెంట్ భవనంలో లోక్‌సభ మొదటి సమావేశంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడంతో పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 బిల్లుకు పూర్తి మద్దతునిస్తున్నట్లు అగ్రనాయకురాలు సోనియాగాంధీ తెలిపారు. ప్రస్తుతం ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది.

# 'హిందుస్థాన్' ఆస్తులు జప్తుచేసిన ఇడి



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హిందూస్థాన్ ఇన్‌ఫ్రాకాన్‌కు సంబంధించిన 71.48 కోట్ల స్థిరాస్తులను జప్తుచేసింది. అవినీతికి సంబంధించిన కేసులో ఈడీ వెంటనే కంపెనీస్థిరాస్తులను స్తంభింపచేసింది. వ్యవసాయేతర భూములు, నివాసిత భవనాలు వంటివి కర్ణాటకలోని మైసూరు, బెంగళూరు నగరాల్లో ఉన్నట్లు ఈడీ ప్రకటన విడుదలచేసింది. దక్షిణ కర్ణాటకతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్రాంతంలోకూడా ఉన్నాయని ఈడీ వివరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పిన ఈడీ తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని వెల్లడించింది.

# సియాచిన్‌లో కూడా లేడీ నర్సులేనా?

## సైన్యంలో పురుషులను నర్సులుగా ఎందుకు నియమించరు: హైకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సైన్యంలో పురుష నర్సుల నియామకాలపై నిషేధం వెనుక ఉన్న హేతుబద్ధతను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. సాయుధ దళాలలో లింగ సమానత్వం గురించి మాట్లాడుతూ సియాచిన్‌లో మహిళా అధికారిని నియమించగలిగినప్పుడు ఒక పురుషుడిని కూడా సైన్యంలో నర్సుగా ఎందుకు నియమించకూడదని నిలదీసింది. సైన్యంలో కేవలం మహిళలకే నర్సులుగా అవకాశం కల్పించే మిలిటరీ నర్సింగ్ సర్వీస్ ఆర్డినెన్స్ 1943, మిలిటరీ నర్సింగ్ సర్వీస్ రూల్స్ 1944ను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్రశర్మ, జస్టిస్ సంజీవ్ నరులతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ సైన్యంలో ఈ సంప్రదాయం దీర్ఘకాలం నుంచి కొనసాగుతోందని తెలిపారు.



అయితే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పుడే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆమె అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ ప్రకటనకు మద్దతు తెలిపిన ధర్మాసనం అవును, పార్లమెంటులో ఒకవైపు మీరు మహిళలకు సాధికారత గురించి మాట్లాడుతున్నారు. మరోవైపు మీరు పురుషులు నర్సులుగా చేరలేరు అని చెబుతున్నారు. అయితే ఒక మహిళ అయితే సియాచిన్‌లో విధులు నిర్వర్తించినప్పుడు, పురుషుడిని నర్సుగా ఎందుకు నియమించకూడదు అని ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో మహిళలు చేరేందుకు సుప్రీంకోర్టు అనుమతించిందని, లింగవివక్ష తగదని పదే పదే చెబుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని భాటి ధర్మాసనానికి తెలిపారు. ఇదిలా ఉండగా పిటిషన్ వేసిన ఇండియన్‌ప్రొఫెషనల్ నర్సుల సంఘం తరఫున న్యాయవాది అమిత్ జార్జ్ మాట్లాడుతూ ఇప్పుడు అన్ని ఆసుపత్రుల్లో పురుష నర్సులు ఉన్నారు. ఒక వర్గాన్ని మినహాయించే పద్ధతికి సైనిక వ్యవస్థలో కూడా చోటు లేదని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని అన్నారు. అనంతరం తదుపరి విచారణను నవంబరుకు వాయిదా వేసింది. అంతకుముందు ఈ విషయంలో కేంద్రం వైఖరిని తెలియచేయాలని ధర్మాసనం కోరింది. నర్సింగ్ శిక్షన పొంది, అర్హత కలిగిన అనేక వేల మంది పురుషులు దేశంలో ఉన్నారు. సైన్యం నర్సింగ్‌కార్ప్స్‌లో వారికి అవకాశం కల్పించకపోవడం అన్యాయం. రాజ్యాంగ విరుద్ధం ఇది వారి ఉపాధి, వృత్తిపరమైన పురోగతిని కోల్పోయేలా చేస్తోంది అని నర్సుల సంఘం తన అభ్యర్థనలో పేర్కొంది. దీని వల్ల సైన్యం, దేశం నిబద్ధత కలిగిన నిపుణుల సమూహాన్ని కూడా కోల్పోతోందని తెలిపింది.

# లోక్‌సభ ఎన్నికల కోసమే హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లు

## టిఎంసి కాకోలిఘోష్ దస్తీదార్, జెడియు రాజీవ్‌రంజన్‌సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సార్వత్రిక ఎన్నికలకు ముందు హడావిడిగా బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకురావడం కేవలం రాజకీయ జిమ్మిక్కులేనని, మహిళలపై ప్రేమతో కాదని, కేవలం రాజకీయ లబ్దికోసమేనని టిఎంసి, జెడియులు విమర్శించాయి. లోక్‌సభలో ఈ చర్చపై జెడియు నేత రాజీవ్‌రంజన్‌సింగ్ మాట్లాడుతూ ఈ బిల్లు కేవలం ఓటుబ్యాంకు జిమ్మికు మాత్రమేనని అన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచేందుకు ఈ బిల్లును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము సిద్ధమేనని,మేం మద్దతిస్తున్నట్లు తెలిపారు. మహిళకు సంపూర్ణ సాధికారత చేకూరాలనే కోరుతున్నామన్నారు. 2024 ఎన్నికలంటే బిజెపికి భయం పట్టుకుందని, ఇండియా కూటమి ఆవిర్భావంనుంచీ కూడా భయం మొదలయిందని, అందుకనే మహిళా ఓటుబ్యాంకుకోసం బిజెపి ఈ జిమ్మిక్కులు చేస్తోందన్నారు. ఇదే బిల్లుపై టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ మాట్లాడుతూ బిజెపి 2024 ఎన్నికలనుంచే అమలుచేయాలన్న చిత్తశుద్ధితో లేదని 2014లో ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదని, హడావిడిగా ఇప్పుడే తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని టిఎంసి ఎంపి కాకోలి ఘోష్ దస్తీదార్ విమర్శించారు. కనీసం వచ్చేఏడాది జరిగే పార్లమెంటు ఎన్నికలనుంచి అయినా అమలుచేసే చిత్తశుద్ధి బిజెపిలో కనిపించడంలేదన్నారు. అందులోనూ ఈ బిల్లు షరతులతో కూడిన బిల్లుగా ఉందని, వివాదాస్పద నియోజకవర్గాలపునర్విభజన, జనాభా గణన తర్వాతనే అమలుచేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, దీనివల్ల భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో బలం తగ్గుతుందని, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు బలం పెరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. పునర్విభజన కసరత్తు బిజెపికి బలంచేకూర్చేందుకేనని, ఎందుకంటే పార్టీ ఎక్కువ మంది ఎంపిలను హిందీ బెల్ట్‌నుంచే పొందుతుందని ఆందోళన వ్యక్తంచేసారు. జనాభా నియంత్రణలో విఫలం అయిన రాష్ట్రాలనుంచే ఎక్కువమంది ఎంపిలు వస్తారని, ఈరాష్ట్రాలు ఇప్పటికీ మహిళా సాధికారతలో వెనుకబడే ఉన్నాయని అన్నారు. బిఆర్‌ఎస్; సిపిఐ వంటి పార్టీలు కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేసాయి. ప్రస్తుత బిల్లును ఆమోదించినప్పటికీ కూడా ప్రభుత్వ వైఖరి చూస్తుంటే 2034నాటికి మాత్రమే అమలవుతుందన్న ఆందోళన కాకోలి వ్యక్తంచేసారు.దేశం పేరు, నగరాల పేర్లు మార్చడానికి ఉన్న ప్రాధాన్యతలు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘనులపై చర్యలు తీసుకోవడంలో లేదని, బిజెపి మహిళా ఎంపిలు ఈ దిశగా ఎందుకు ఆలోచించడంలేదని, వారి దృక్పథం మారాలని కోరారు. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దేశప్రతిష్టను విశ్వవ్యాప్తంచేసిన రెజ్లర్లు జంతర్‌మంతర్‌లో ఆందోళన చేస్తే ఇప్పటికీ చర్యలు



లేవని, ఈ వేధింపులకు పాల్పడిన వ్యక్తి ఈరోజు మనమధ్య సభలో ఉన్నారని టిఎంసి ఎంపి విమర్శించారు. ఇదేనా మహిళలపట్ల మనకున్న గౌరవం, ఇదేనా మహిళా సంక్షేమానికి బిజెపి ఇచ్చే ప్రాధాన్యం అని కాకోలి ఘోష్‌ప్రశ్నించారు. హత్రాస్, ఉన్నావ్‌లలో మహిళలపై హత్యాచారాలుజరిగాయని, చిన్నారి ఆశీఫాను రాళ్లతో కొట్టిచంపారని, రెజ్లర్లపైనా చేయిచేసుకున్నారని ఇదేనా మహిళలకిచ్చే గౌరవం అని ప్రశ్నించారు. మహిళా సాధికారతపై మాట్లాడుతున్న పార్టీ 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని,దురదృష్టం ఏమిటంటే పార్టీపరంగా ఈ 16 రాష్ట్రాల్లో ఒక్కరు కూడా మహిళాముఖ్యమంత్రి లేరని గుర్తుచేసారు. మాపార్టీ అధినేత్రి మమతా బెనర్జీ మహిళలకు ముందే గుర్తింపు తెచ్చారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మారాష్ట్రంలో మహిళాప్రాతినిధ్యం ఉందన్నారు. రాజ్యసభలో 33శ్రాతానికిపైగా ఉన్నామని, పార్లమెంటరీ విధానంతోనే మేం అమలుచేసామని టిఎంసి సుమారుగా 40శాతం మహిళ సభ్యులను కలిగి ఉందని అన్నారు. జాతీయ నేరరికార్డులబ్యూరో గణాంకాల్లోకూడా బెంగాల్‌లో అతితక్కువ నేరాలు మహిళలపై నమోదయ్యాయన్నారు. అదే ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా అత్యాచారంకేసులున్నాయని, 56వేలుగా నమోదయితే రాజస్థాన్‌లో 40వేలు,మహారాష్ట్రలో 39వేల కుపైగా కేసులునమోదయిన అంశాన్ని దస్తీదార్ గుర్తుచేసారు.

# మహిళా రిజర్వేషన్‌లో దక్షిణాదికి తక్కువ? ఉత్తరాదికి ఎక్కువా!

## చర్చకు దారితీసిన కుటుంబ నియంత్రణ వ్యవస్థ


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు జనాభా గణన, శాస్త్రీయ పునర్విభజన లింకు పెట్టడంతో జనాభా గణన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదన్న వాదనలు వినవస్తున్నాయి.మహిళా రిజర్వేషన్‌పై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో పునర్విభజన జరిగిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సీట్లు మాత్రమే మహిళలకు అందుతాయని, ఎందుకంటే ఆ రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ చట్టబద్ధంగా కొనసాగుతోందని, అదే ఉత్తర భారత దేశంలో మహిళల జనాభా ఎక్కువ ఉన్నందున తమకు ఎక్కువ సీట్లు వస్తాయని, దక్షిణాదికి తక్కువ ప్రాతినిధ్యం వస్తుందన్న ఆందోళనలు పెరిగాయి. ప్రభుత్వం ఈ ఆందోళనను గమనించి అవసరమైన మేరకు చర్యలుతీసుకుంటుందని ఎంపిల్లోనే చర్చలు బయలుదేరాయి. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల అనంతరం నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి రిజర్వేషన్లు అమలుచేస్తారు. ఇందుకు సంబంధించి డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలి. అన్ని పార్టీలప్రతినిదులతో కొనసాగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# అప్పు చెల్లించలేదని చిరు వ్యాపారిని నగ్నంగా ఊరేగించిన కమిషన్ ఏజెంట్

**లక్నో, సెప్టెంబరు 20:** తీసుకున్న రుణం చెల్లించలేదని ఓ చిరు వ్యాపారిపై కొందరు వ్యక్తులు తమ ప్రతాపం చూపించారు. అతడిని తీవ్రంగా గాయపరిచి అనంతరం నగ్నంగా ఊరేగించారు. ఈ అమానవీయ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకొంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నోయిడాకు చెందిన ఒక వ్యక్తి వెల్లులి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వ్యాపరాంలో పెట్టుబడి కోసం నెల క్రితం మార్కెట్లో కమీషన్ ఏజెంట్ సుందర్ నుంచి రూ.5,600లను అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఏజెంట్ వచ్చి తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగాడు. ఆ చిరు వ్యాపారి తన వద్ద ఉన్న రూ.2,500లను అతడికి ఇచ్చాడు. మిగిలిన డబ్బు చెల్లించేందుకు కాస్త సమయం కావాలని అడిగాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఏజెంట్ మరికొందరితో కలిసి ఆ వ్యాపారిపై విరుచుకుపడ్డాడు. అతడిని గదిలో వేసి కర్రలతో చితకబాదారు. అంతటితో వారు ఊరుకోలేదు. బాధితుడి దుస్తులు తీసేసి మార్కెట్‌లో నగ్నంగా ఊరేగించారు. దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరస్గఆ మారింది. దీంతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తూ, కామెంట్లు పోస్టు చేశారు. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు ఏజెంట్ సుందర్‌తో పాటు మరొకరిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలియచేశారు.


# రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' మాయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** పార్లమెంటు కొత్త భవనంలోకి ఎంపీలు అడుగుపెట్టిన సమయంలో వారికి భారత రాజ్యాంగ ప్రతులను అందించారు. అయితే అందులోని పీఠికలో




సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడం వివాదాస్పదమయ్యింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీతో పాటు ఇతర పార్టీల నేతలు తీవ్రంగా మండిపడ్డారు. వాటిని తొలగించడం రాజ్యాంగంపై దాడేనన్నారు. ఎంపీలకు ఇచ్చిన రాజ్యాంగ కొత్త కాపీల్లోని పీఠికలో 'సోషలిస్ట్, సెక్యులర్' పదాలు లేవు అని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యే ముందు పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో ఆమె మాట్లాడారు. ఇదే విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, '1976లో చేసిన సవరణతో వాటిని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన విషయం మనకు తెలుసు. తాజాగా ఇచ్చిన ప్రతుల్లో ఇవి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చాలా తెలివిగా ఈ పనిచేసినట్లు అనిపిస్తోంది. ఇది ఆందోళన కలిగించే విషయం' అని అన్నారు. ఇక సిపిఎం నేత బినోయ్ విశ్వమ్ మాట్లాడుతూ ఆ పదాలను తొలగించడం నేరమన్నారు. ఒకసారి సవరణలు నోటిపై చేసిన తర్వాత పాత రాజ్యాంగాన్ని ప్రచురించకూడదని విపక్ష నేతలు స్పష్టం చేస్తున్నారు. రాజ్యాంగ ప్రతుల్లోని పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు లేకపోవడంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్‌వాల్ స్పందించారు. అవి రాజ్యాంగ పీఠిక 'ఒరిజినల్ పత్రాలు' అని పేర్కొన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయంలో అవి లేవని, 1976లో చేసిన 42వ సవరణ ద్వారా వాటిని రాజ్యాంగ పీఠికలో చేర్చినట్లు గుర్తుచేశారు. అయితే తాజా కాపీలు అనుకోకుండా ఇచ్చారా? లేక ఉద్దేశపూర్వకంగానే అందించారా? అనే విషయంపై ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు.

# కుర్మి సంఘాల నిరవధిక రైల్‌రోకో పిలుపు విరమణ



**ఝర్‌గ్రామ్(బెంగాల్):** మూడురాష్ట్రాలపరిదిలో కుర్మి సంఘాలు చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాయి. పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఈ కులానికి సంబంధించి రైల్‌రోకోకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనితో యథావిధిగా అనినన రైళ్లను కొనసాగిస్తామని తూర్పుకోస్తా రైల్వే వెల్లడించింది. కుర్మిసమాజ్ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించడంతో రైల్వే రాకపోకలు యధావిధిగాపునరుద్ధరిస్తామని ప్రకటించింది. ఆగ్నేయ రైల్వే, తూర్పుకోస్తా రైల్వే ప్రాంతాల్లోని అన్ని రూఇట్లలోను తాము రైళ్లను నడుపుతామని బెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో నిరవధిక రైల్‌రోకోకు కుర్మిసంఘాలు పిలుపు ఇవ్వడంతోముందుపాక్షికంగా మాత్రమే నిర్వహించాలని వెల్లడించాయి. ఈనెల 20వ తేదీనుంచి నిరవధి రైల్‌రోకో తప్పదని హెచ్చరించాయి. అంతకుముందు రద్దుచేసిన, రూట్లను బదలాయించిన అన్ని రైళ్లను తిరిగి యథావిదిగా పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మా సంఘాల సీనియర్ నాయకులను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని, సమిష్టి నిర్ణయంతో భవిష్యత్తు కార్యాచరణ ఈనెల 30న మళ్లీప్రకటిస్తామని అన్నారు. ఆదివాసి కుర్మిసమాజ్ నాయకుడు అజిత్ మహతో మాట్లాడుతూ పూరూలియాలో జరిగే సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. తోతెమిక్ కుర్మివికాస్‌మోర్చా నాయకుడుశీతల్ ఓహ్‌దార్ మాట్లాడుతూ బుధవారం నుంచి తమ ఆందోళనను జార్ఖండ్‌లో మళ్లీ కొనసాగిస్తామని చెప్పారు. అయితే రైల్‌రోకోను మాత్రం కుర్మిసంఘాలు ఉపసంహరించుకున్నాయి. దీనివల్ల మూడు రాష్ట్రాల్లోని తొమ్మిది రైల్వే స్టేషన్లలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో కుర్మాలీ భాషను చేర్చాలని కుర్మికులస్తులను ఎస్టీజాబితాలోచేర్చాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. కుర్మితెగ ఎంపిలుతమ డిమాండ్‌ను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రస్తావించాలనికోరారు. నిరవధిక రైల్‌రోకోను మూరి, గోమోహ్, నిమిధ్, ఘూగ్రా స్టేషన్లలో నిర్వహించాలని, బెంగాల్‌లోని ఖేమాసులీ, కుస్తార్ స్టేషన్లే, హరిచందన్‌పూర్; జారైకేలా, ధన్‌పూర్ ఒడిశా రాష్ట్రంలోని స్టేషన్లలోను నిరవధిక రైల్‌రోకో నిర్వహించాలని ముందు నిర్ణయించారు.

# కాంగ్రెస్‌లోకి సినీ హీరో రాజా

**విజయవాడ,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుచలనచిత్ర కథానాయకుడు(ఆనంద్‌ఫేం) రాజా కాంగ్రెస్ పార్టీలో చేరారు.విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర కార్యాలయంలో రాజా మీడియాతో మాట్లాడుతూ తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అభిమానినన్నారు. సినిమా రంగంలో తనకు మంచి హిట్స్ ఉన్న దశలోనే ఆధ్యాత్మికజీవితంపై ఆశతో అటువైపు వెళ్ళానన్నారు. సినిమాలు మానేసి ఆధ్యాత్మిక జీవితంలో కొన సాగుతున్న తనను మణిపూర్ అల్లర్లు కలిచివేతకు గురిచేసాయని తెలిపారు.ఈ అల్లర్లపై ఒక్కరు నోరు మెదపలేని భయానక స్థితిలో ఉండగా, భవిష్యత్తు ప్రధానిగా నిలిచే రాహుల్‌గాంధీ అత్యంత సాహసోపేతంగా ఈ ఘటనను ఖండించారన్నారు. రాహుల్ సాహసం,సెక్యూలర్ భావాల పట్ల ఆయనకు ఉన్న నమ్మకం అనిర్వచనీయమన్నారు.రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలన్ని సాహసోపేతం అన్నారు. అందరికి న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు.విశాఖ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ సన్నిహితుడు మురారీ ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు,పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్రా కిరణ్,ఏఐసీసీ సభ్యులు కొలనుకొండ శివాజీ,పార్టీ నాయకులు ఖాజా మొహిద్దీన్,వి.గుర్నాధం.డాక్టర్ జంధ్యాల శాస్త్రి,సాకే శంకర్,గౌస్,కుర్షీదా, అనాసరీ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన చలనచిత్ర కథానాయకుడు ఓ మంచి కాఫీ లాంటి సినిమా ఆనంద్ ద్వారా ప్రసిద్దుడు,పలు హిట్‌చిత్రాలను తన ఖాతాలో వేసుకున్న రాజా చిన్నచిత్రాల పట్ల పెద్ద నిర్మాతలు చూపుతున్న వివక్షను ఖండించడం ద్వారా వార్తల్లోకి ఎక్కారు. సినిమాల్లో నటిస్తూనే ఆధ్యాతిక కార్యక్రమాల్లో కీలకంగా పాల్గొన్న రాజా, తరువాత తెలుగు ఇండస్ట్రీలో మంచి అవకాశాలు వచ్చినా తిరస్కరించారు.సినిమాలు మానేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఆసక్తి చూపించారు.మణిపూర్‌లో స్త్రీల నగ్న ప్రదర్శన,ఆధ్యాత్మిక ఆలయాలపై దాడులను ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా కొంత కాలం నుంచి ఖండిస్తున్నారు.ఈ పరిణామాల నడుమ ఆయన కాంగ్రెస్‌లో చేరారు.ఆయన రాకను పార్టీ శ్రేణులు ఆహ్వానించాయి.



పూజలందుకుంటున్న స్వామి, అమ్మవార్లు

# నెమలి వాహనంపై శివపుత్రుని తేజసం

**కాణిపాకం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం సర్వాలంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి నెమలివాహనంపై అధిరోహించి భక్తులకు అభయహస్తమిచ్చారు. ఉదయం ఉభయదారులు వరసు ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో పూలి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడు నెమలివాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఈఓ ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఈ వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ఇన్‌చార్జ్ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తిరిగే పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా విజయవాడ డివిజన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల రాకపోకలను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. అలాగే..

నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని రైళ్ల రద్దు ..

ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు, విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్లలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగాను, ఇంకొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. 23 వరకు విజయవాడ-బిట్రగుంటల మధ్య తిరిగే నెంబర్ 07978 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24 వరకు గుంటూరు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 17228 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 24 వరకు డోన్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. వీటితోపాటు.. కాచిగూడ- నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక రైళ్లను, విజయవాడ-గుంటూరు- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. వీటితోపాటు హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 07337/38 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 23 వరకు రద్దు చేశారు. బిట్రగుంట నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07977 ప్రత్యేక రైలును ఈ నెల 24 వరకు, బిట్రగుంట-చెన్నై-బిట్రగుంట మధ్య తిరిగే నెంబర్ 17237/38 ప్రత్యేక రైళ్లను ఈ నెల 22 వరకు రద్దు చేశారు. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక రైళ్లను, గుంటూరు నుంచి విశాఖట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 24 వరకు రద్దు చేశారు. విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 వరకు, విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 22, 23 తేదీల్లో, విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17243 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు రాయగడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17244 ఈ నెల 19 నుంచి 25 వరకు, మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24 వరకు, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 నుంచి 25 వరకు, డోర్నకల్-విజయవాడ-డోర్నకల్‌ల మధ్య తిరిగే నెంబర్ 07755/56 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 24 వరకు రద్దు చేశారు.

# నిరాహార దీక్షలో కుప్పకూలి మరణించిన టిడిపి నాయకురాలు చిక్కాల సత్యవతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్టులను నిర్బంధ జైలు ఘటనలను ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్రబాబుకు తోడుగా రీలే నిరాహార దీక్షల శిబిరంలో బుధవారం సాయంత్రం కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తెలుగేదశం పార్టీ నాయకులు హుటాహుటీన ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు స్థానికంగా ఉన్న వారు వెల్లడించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుల నేపథ్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరంలో సత్యవతి కీలక భూమిక పోషించారు. సత్యవతి మృతి పట్ల పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీలో మంచి మహిళా నాయకురాలును కోల్పోయామని వారి కుటుంబానికి తమ ప్రగాడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు.

# శివాలయ పునర్నిర్మాణం వేగవంతం చేయాలి

## చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పలు అనుబంధ ఆలయాలు,కైలాసగిరుల్లో వెలసి శిధిలావస్థకు చేరుకున్న ఆలయాల పునర్నిర్మాణానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత దశల వారిగా చర్యలు తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఆలయాలకు సంబంధించి అవగాహన కల్గిన ఎఇఒ ధనపాల్ రావటంతో పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ కైలాసగిరిలో వెలసిన హర హర తీర్థంలో పురాతనమైన స్వామి అమ్మవార్ల ఆలయం శిధిలావస్తకు చేరుకున్నాయి.ఈ ఆలయం పునర్నిర్మాణానికి ఏడాది క్రితం నిర్ణయం తీసుకున్నారు.ఈ ప్రాంతంలో ప్రస్తుతం రాజీవ్ నగర్, జగనన్న కాలనీలు వచ్చాయి. వేలాది కుటుంబాలు ఇక్కడ ఇళ్ళ నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకున్నారు.ఈ ప్రాంతాలు మరో ప్రపంచంగా మారాయి.హర హర తీర్థంలో చక్కటి ఆహ్లాదకర వాతావరణం. ఇక్కడ ఆలయాలను పునర్నిర్మాణానికి పూనుకున్నారు. ఇదో పర్యాటక కేంద్రంగా ఉంది.ఇక్కడ స్వామి ఆలయంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసే విధంగా పాలక మండలిలో కూడా తీర్మానం చేసామన్నారు.ఇక్కడ రూ. 40లక్షల బడ్జెట్‌తో పునర్నిర్మాణం పనులు చేపట్టామన్నారు.ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు పరిశీలిస్తున్నట్లు వివరించారు. సంక్రాంతి లోపల పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.ఇక ఇంజనీరింగ్ అధికారులు పనుల నిర్వహణలో నాణ్యతను పాటించాలని సూచించారు.దేవాలయానికి సంబంధించిన పనులు ఎవరు చేస్తున్నా నాణ్యతలో రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పది కాలాల పాటు ఉండే దేవాలయాలు భక్తి భావం ఉట్టిపడేటట్లు చూడాలని సూచించారు.ఆయనతో పాటు పరిశీలనల్లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, బాలాజి, సుదర్శనం రెడ్డి, కామేశ్వరరావు,సుధాకర్ తదితరులు ఎపాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఉభయసభల్లో గళమెత్తనున్న టిడిపి నేతలు

## ప్రభుత్వ దుర్మార్గాలు, పాలకుల దోపిడీ, ప్రజా సమస్యలపై నిలదీస్తాం - టిడిఎల్పీ సమావేశంలో నేతలు

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ, మండలిలో టిడిపి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో వివరాలను పార్టీ నేతలు నిమ్మల రామనాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, బిటి నాయుడు వివరించారు.. నాలుగేళ్లుగా వైకాపా ప్రభుత్వంలో అసెంబ్లీ, శాసన మండలి జరుగుతున్న తీరుపై సమగ్రంగావిశ్లేషించామని, పవిత్రమైన చట్టసభను (అసెంబ్లీ) లోటస్ పాండ్ వైకాపా కార్లాయంగా మార్చేసిన పాలకుల వైఖరిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇవాల్టి నుంచి ప్రారంభంకానునన అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన , టిడిపి అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుపై గళమెత్తాలని నిర్ణయం తీసుకున్నట్టు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణను ఈ ప్రభుత్వం అపహాస్యంగా మార్చిందన్నారు. ప్రతిపక్షం ఏదైనా తరీఆ్మనం ఇచ్చినపుడు దాన్ని ఆమోదించకపోవటం, ఒక వేళ ఆమోదించినా టిడిపి సభ్యులకు దానిపై మాట్లాడే అవకాశమివ్వకపోవటం చేస్తున్నారని అన్నారు. అధికార పక్షానికి 7,8 గంటలు సమయమిస్తూ, ప్రతిపక్షానికి మాత్రం కనీసం 10 నిముషాలు కూడ ఇవ్వటం లేదన్నారు.. ప్రతిపక్షానికి ఇచ్చే అరకొర సమయంలో టిడిపి సభ్యులు మాట్లాడుతున్నపుడు, మంత్రులు, పదేపదే అడ్డుతగులుతున్నారని అన్నారు.. ప్రజాగళం అసెంబ్లీలో విన్పించకుండా ప్రతిపక్ష సభ్యులను అడ్డుకుంటున్న పాలకపక్ష తీరును నిలువరిస్తూ, గట్టిగా పోరాడాలని నిర్ణయించుకునామన్నారు. 38 కేసుల్లో నిందితుడు, 158 స్టేలు తెచ్చుకున్న జగన్‌రెడ్డి నీతినిజాయితీలకు మారుపేరైన చంద్రబాబు అన్యాయంగా జైలుకు పంపారన్నారు. ఈ వాస్తవాన్ని ప్రజలు కూడ గమనించారన్నారు. అసెంబ్లీ జరిగే 5 రోజులు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులుఎత్తివేయాలనే డిమాండే ప్రధాన అజెండగా టిడిపి అధికారపార్టీపై పోరాడుతుందని తెలిపారు.

### చిక్కాల సత్యవతి మృతి బాధాకరం - లోకేష్ సంతాపం

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కాకినాడలో టిడిపి నిర్వహించిన రిలేదీక్షల్లో పాల్గొని అస్వస్థతకు గురైన నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి మృతి బాధాకరమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం తెలిపారు.. సత్యవతి మృతితో పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకురాలిని కోల్పోయిందన్నారు.. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.. సైకో జగన్ చేయించే అక్రమ అరెస్టులు చంద్రబాబును ఏమీచేయలేవని, నిజాయితీ, పారదర్శక పాలన ఆయనకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

## ఐటి మంత్రి గుడివాడ అమర్నాథ్



**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని, సీఎం జగన్ నేతృత్వంలో తమ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తోందనాన్నరు.ఒక వేళ కేంద్రం జమిలి ఎన్నికలు నిర్వహించిన అందుకు సైతం తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల కున్న నమ్మకం, వారి పట్ల ఆయనకున్న విశ్వాసమే విజయం పట్ల తమలో ఈ దీమాను దృఢంగా ఉంచిందన్నారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై తమకు రాజకీయ కక్ష సాధింపు ఉద్దేశమే లేదన్నారు.గత అసెంబ్లీలో విపక్షనేతగా ఉన్న సీఎం జగన్ పట్ల చంద్రబాబు, అయ్యన్న తదితరులు వ్యవహరించిన తీరు,అనేక రకాలు అవమాన పరిస్దితులను మనస్సులో పెట్టుకునే వాళ్ళమన్నారు. చంద్ర బాబును జైలులో పెట్టించే వాళ్ళమన్నారు. చంద్రబాబు తప్పు చేసారు.అందుకు సాక్ష్యాలు సీఐడీ చూపిస్తుందన్నారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్దానం పరిధిలో ఉందన్నారు. అక్కడే నిర్ణయాలు జరుగుతాయన్నారు.విశాఖలో అక్టోబరు 23 నుంచి ముఖ్యమంత్రి కార్యకలాపాలు ప్రారంభమగు తాయన్నారు.ఏ కేసులోనైనా నేరాన్ని వ్యవస్దలను మేనేజ్ చేస్తూ కొంత కాలం తప్పించుకో వచ్చునన్నారు. చంద్రబాబు 15 ఏళ్ళపైగా తనపై వచ్చిన నేరాభియోగాల్లో స్టేలు తెచ్చుకుని ముందుకు నడుస్తున్నాడన్నారు.ఇప్పుడు స్టే అవకాశం లేకపోవడంతో బావురుమంటున్నారన్నారు. స్దానికంగా చంద్రబాబుపై టీడీపీనే స్పందించదు.ఇక్కడ ఓటు లేని కొంతమందితో పక్క రాష్ట్రాల్లోల భారీ ఆందోళన జరిగినట్లు టీడీపీ బిల్డ్‌అప్‌లు ఇస్తోందన్నారు.

# 8మంది విద్యార్థినిల జడలు కత్తిరించిన టీచర్ సస్పెన్షన్


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కాకినాడ తిలక్‌వీధిలో ఉన్న సూర్యనారాయణపురం సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల జెడలను కత్తిరించిన ఉపాధ్యాయునిపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. విద్యార్థినీ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత వస్త్రధారణ విషయంలో శ్రద్ద కనబరచాలని హెచ్చరిస్తున్న ఉపాధ్యాయుని ఆదేశాలు లెక్క చేయకుండా విద్యార్థులు జుట్టు విరబూచుకుని రావడంతో కోపోద్రక్తురాలైన ఉపాధ్యాయుని మంగాదేవి 8 మంది విద్యార్థుల జెడలను కత్తిరించి వేయడం వివాదానికి తావిచ్చింది. తల్లిదండ్రులు ఆందోళన చెందడంతో పాఠశాల విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి విద్యార్థిని విద్యార్థుల నుండి వాంగ్మూలం తీసుకున్నారు. మండల విద్యాశాఖాధికారి వన్ గణేష్ బాబు, ఎంఈఓ 2 విచారణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా విద్యాశాఖ డివైఈఓ శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఉపాధ్యాయుని మంగాదేవికి సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు.

# నేను తిరిగొచ్చేలోపు 'చంద్రబాబు జైల్లో ఉండాలి' అన్న మాట నిజం కాదా?

## లండన్ నుంచి రాగానే గన్నవరంలో భూమిని ముద్దాడిన ఘటన వాస్తవమే కదా

## సిఎం జగన్‌కు టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య సూటి ప్రశ్న

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:** లండన్ వెళ్లేముందు మీరేం చేస్తారో తెలియదు ..నేను తిరిగొచ్చేలోపు చంద్రబాబు జైల్లో ఉండాలి' అని అధికారులతో చెప్పిన మాట నిజం కాదా? సిఎం సారూ.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు.. బుధవారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిరాధారమైన కేసును అంటగట్టి చంద్రబాబును జైలుపాలు చేశారన్నారు. కాగా జగన్‌చెప్పినట్టే జరిగింది, ఏ నేరం చేయకపోయినా నిరాధారమైన కేసులు మోపి తప్పుడు సాక్ష్యాలు సృష్టించారన్నారు. చంద్రబాబుకు ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్ ఫ్రస్టేషన్ అధికమై ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా చంద్రబాబునురాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టటం చాలా అన్యాయం అన్నారు. ఈ ఘటనపై అనేక మంది బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి జగన్ తాత్కాలిక ఉపశమనాన్ని పొందారని అన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అంటే బహుశా ఇదే కాబోలు అని వ్యాఖ్యానించారు.. తాను 16 నెలలు జైల్లో ఉంటే చంద్రబాబును 16 రోజులైనా సెంట్రల్ జైల్లో ఉంచాలన్నదే జగన్ ధ్యేయం అన్నారు. లండన్ నుంచి గన్నవరం చేరుకుని భూమిని ముద్దాడిన విషయం వాస్తవం కాదా?



చంద్రబాబును జైల్లో పెట్టాలన్న లక్ష్యం నెరవేరుతుండటంతో జగన్ లండన్ నుంచి గన్నవరం వచ్చాక గన్నవరంలో విమానం దిగి భూమిని ముద్దుపెట్టుకున్నది నిజం కాదా అని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినవారిని కౌగిలించుకుని నోట్లో స్వీట్లు కుక్కటం జగన్ కు చంద్రబాబుపై ఎంత ద్వేషం ఉందో తెలుస్తోం దన్నారు.. జగన్ అరెస్టు అయినపుడు జగన్ చెడు గురించి ప్రజలు పుంఖాను పుంఖాలుగా చెప్పుకున్నారని, చంద్రబాబు అరెస్టు అయినపుడు సైబరాబాద్ కట్టించింది చంద్రబాబే, హైటెక్ సిటీని కట్టించింది ఈయనే... మెరుగైన రోడ్లు నిర్మించింది కూడ చంద్రబాబే అని గొప్పగా చెప్పుకుంటున్నారని అన్నారు. మహిళా మంత్రి రజనీ కూడ చంద్రబాబు నాటిన మొక్కను నేను... పెరిగి పెద్దై మీ ముందుకొచ్చానని జగన్‌తో చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు.. మీ కేబినేట్‌లో ఒక వెకిలి మహిళా మంత్రి చంద్రబాబును అరెస్టు చేస్తే పరపురుషుల నోట్లో స్వీట్లు కుక్కుతూ పైశాచిక ఆనందం పొందింది నిజం కాదా? అని అన్నారు. అవినీతి పరులను అరెస్టు చేస్తే అవినీతి బయటపడుతుందని, కానీ చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి బయట పడుతోందన్నారు.

జగన్ ఆదేశాలను పాటించే ఒక టీం తయారైంది:

జగన్ ఆదేశాలను పాటించే టీం ఒకటి తయారైందని, వారు జగన్ ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుతో జగన్ అవినీతిని కప్పిపుచ్చుకోలేరని, జగన్ రూ.43 వేల కోట్లు కొట్టేశారని సిబిఐ చెప్పిందని, జగన్‌పై సిబిఐ కోర్టులో 11 కేసులు నడుస్తున్నాయన్నారు.. ప్రతిశుక్రవారం కోర్టు మెట్లు ఎక్కుతున్నారు కదా.. ఇంతటిఅవినీతి చరిత్ర కలిగిన జగన్ చంద్రబాబుపై కేసు పెట్టటం, అరెస్టు చేయటం బాధాకరమని అన్నారు. ఓడిపోతానని తెలిసే జగన్ ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

# వచ్చేవారం తెలుగు రాష్ట్రాల మీదుగా మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్?

## పెండేకల్లు-గుత్తిల మీదుగా - పిఎంఒ కార్యాలయం ఆదేశాలకై ఎదురు చూస్తున్న ద.మ.రైల్వే




**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య వచ్చే వారం నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే జోన్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు సంబంధిత రైల్వే జోనల్ ఉన్నతాధికారులు తాత్కాలికంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలకు సంబంధించిన వేళలను రూపొందించి రైల్వే బోర్డు పరిశీలన నిమిత్తం న్యూఢిల్లీకి పంపినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. ఈ నెల 24 లేదా 25 తేదీల్లో ఈ రైళ్లను ప్రారంభం కానుంది. పెండేకల్లు-గుత్తి మార్గం మీదుగా కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య 609.81 కిలోమీటర్ల దూరాన్ని, 8:30 గంటల్లో గమ్యస్థానాలకు చేరుకుంటుంది. బుధవారం మినహా వారంలో మిగిలిన 6 రోజుల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి ఉదయం 5:30 గంటలకు బయల్దేరి, మహబూబ్‌నగర్ 6:59/7:00, కర్నూలు సిటీ8:39/40, అనంతపురం 10:54/55, ధర్మవరం (క్రూ చేయింజ్)11:25/30, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి మధ్యాహ్నం 2:45 గంటలకు బయల్దేరి, ధర్మవరం (క్రూ చేయింజ్) 05:15/20, అనంతపురం సాయంత్రం 5:40/41, కర్నూలు సిటీ రాత్రి 7:50/51, మహబూబ్ నగర్ 09:39/40, కాచిగూడకు రాత్రి 11:15 గంటలకు చేరుకుంటుంది. ఈ మేరకు ప్రధానమంత్రికార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్‌రాగానే 24,25 తేదిల్లో రైలు పట్టాలు ఎక్కనుంది.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సౌదీ అరేబియాలో భారీ నిరసనలు

## తప్పుడు కేసులు పెట్టి వేధించటం దుర్మార్గమని ఆందోళన

**అమరావతి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పదిరోజులుగా గల్ఫ్ వ్యాప్తంగా అభిమానులు, పార్టీనేతలు చేస్తున్న నిరసన కార్యక్రమాలో భాగంగా బుధవారం సౌదీ అరేబియా రాజధాని రియాద్ నగరంలో అతిపెద్ద నిర్మాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న వందలాది స్కిల్డ్ వర్కర్లు నిరసన తెలిపారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ పథకాల ద్వారా లబ్దిపొందిన ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్స్, హెవీ ఎక్విప్‌మెంట్ ఆపరేటర్లు, వెల్డర్లు, సాంకేతిక నిపుణులు నిరసనలో పాల్గొన్నారు.. చంద్రబాబుపై తప్పుడు కేసులతో వేధించటం అన్యాయం, బాధాకరమని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధినేత అరెస్టుకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలను ఖండించారు.. చంద్రబాబు ప్రవేశపెట్టిన స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రాల్లో శిక్షణ పొందిన తాము నేడు సౌదీలో సంతోషంగా ఉద్యోగాలు చేసుకుంటున్నామని అందుకు కారణమైన చంద్రబాబుపై నేడు ప్రభుత్వం కేసులు పెట్టటం దుర్మార్గమని అన్నారు.. ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మద్దతు తెలిపిన తనజీబు, జుబైల్, దమ్మామ్, ఖబర్, రియాద్, చంద్రబాబు అభిమానులు అందరికీ పేరు పేరునా సౌదీ అరేబియా టిడిపి అధ్యక్షుడు ఖాలిద్ సైఫుల్లా, ఎన్నారై టిడిపి గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.



రియాద్‌లో అతిపెద్ద ప్రాజెక్టు వద్ద నిరసన తెలియజేస్తున్న స్కిల్స్ వర్కర్లు

# బ్రేక్ బైండింగ్‌తో నిలిచిన ఫలక్‌నుమా - ప్రయాణికుల బెంబేలు

## సిబ్బంది అప్రమత్తం : లోపాన్ని సరిచేశాక బయలుదేరిన వైనం

**పెదకూరపాడు (పల్నాడుజిల్లా), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌నుంచి హౌరా వెళ్లే ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ పెదకూరపాడు లింగంగుంట్ల సమీపంలో బ్రేక్‌డౌన్ అయి ఒక్కసారిగా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈసంఘటన బుధవారం రాత్రి జరిగింది. సుమారు 15 నిముషాలపాటు నిర్మానుష్య ప్రదేశం పంట పొలాల మధ్య రైలు నిలిచిపోయింది. పెదకూరపాడు రైల్వేస్టేషన్ సమీపంలో 25 కిమీ వద్ద నిలిచిపోవటంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ప్రయాణికులు ఆందోళన చెందారు.. అకస్మాత్తుగా బ్రేక్ బైడింగ్ అవ్వటంతో ప్రయాణికులు పెద్దపెద్దగా కేకలు వేశారని స్థానికులు తెలిపారు. బ్రేక్ బైడింగ్ అధికశాతం గూడ్స్ రైళ్లకు జరుగుతుందని అయితే ఎక్స్‌ప్రెస్‌లకు జరగటం అరుదు అని నిపుణులు తెలిపారు. అనంతరం స్టేషన్ సిబ్బంది అప్రమత్తమై సాంకేతిక లోపాన్ని పరిష్కరించటంతో 15 నిముషాల ఆలస్యంతో ఫలక్‌నుమా బయలు దేరింది. విజయవాడకు 9 గంటల 20 నిముషాలకు గమ్యాన్ని చేరుకోవాల్సి ఉండగా, 30 నిముషాలు అయ్యిందని ప్రయాణికులుతెలిపారు.





బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చిన్న జీయర్ స్వామి

## రామాయణం భూమి మీద జరిగిన అద్భుతమైన చరిత్ర: చిన్న జీయర్ స్వామి

శంషాబాద్ సెప్టెంబర్20,ప్రభాతవార్త: శ్రీ రామాయణం భూమి మీద జరిగిన అద్భుతమైన చరిత్ర అని మానవీయ విలువలతో కూడిన ఉత్తమమైన ప్రామాణికం అని చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామం శ్రీరామనగరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయణం ఆదరణకృత వర్క్ బుక్‌గా నిలుస్తుందని ఇది ప్రతి మానవుని ఆలోచన జ్ఞానోదయం కలిగించే మార్గ నిర్దేశం మానవాళికి వాల్మీకి మహర్షి అందించినటువంటి అద్భుతమైన బహుమతిగా అభివర్ణించారు. రోజువారి జీవనం జీవితాన్ని సరళమైందిగా క్రియాశీలమైనదిగా ఉద్దేశపూర్వకంగా చేయడానికి ఇది ఆదర్శ మానవునికి అద్దంలా పనిచేస్తుందని తెలిపారు.సనాతన సాంప్రదాయాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి గొప్ప వ్యక్తులందరూ ఆరాధించే మహిమాన్వితమైన చరిత్ర అని రామాయణం వంపుకోవడానికి మనమందరికి తెల్పోటానికి ఇక్కడ ఒక పెద్ద అవకాశం ఉంటుందని వివరించారు.గ్లోబల్ క్విజ్ పోటీల్లో పాల్గొనడానికి ఇది సెమీ ఫైనల్స్ వరకు ఆన్‌లైన్‌లో ఉంటుందని గ్రాండ్ ఫినాలే 24 ఫిబ్రవరి 2024న స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ వద్ద ఘనమైన వేదికపై వ్యక్తిగతంగా ప్రారంభమవుతుందని ఇందులో తొమ్మిది లక్షల విలువైన అద్భుతమైన బహుమతులు గెలుచుకోవచ్చని తెలిపారు.



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ప్రసంగిస్తున్న జి.చెన్నయ్య

## వర్గీకరణకు మద్దతు ఇచ్చే పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం చెపుతాం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరిక

హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 20 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెపుతామని, బిజెపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలను అడ్రస్ లేకుండా చేస్తామని, బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మాలలు చేపట్టిన ధర్నాలో జి.చెన్నయ్య ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది దళితులు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని, సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ సాధ్యం కాదని ప్రకటించిందని, అలాగే పార్లమెంట్ కూడా తెలిపిందని, వర్గీకరణ చేపడితే కర్ణాటక రాష్ట్రంలో బిజెపికి పట్టిన గతే దేశవ్యాప్తంగా పడుతుందని హెచ్చరించారు. ధర్నాలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, ఎపి అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, నాయకులు పుష్పరాజు, బిల్లా చెన్నయ్య, రాజేష్, బంగి ఆనంద్‌రావు పాల్గొన్నారు.



బుధవారం బహుజన సమాజ్ పార్టీ దండయాత్ర సమావేశంలో మాట్లాడుతున్న ఛీఫ్ అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

## బహుజనులంతా ఏకమై సిఎం కెసిఆర్ దుకాణం బంద్ చేస్తారు: ప్రవీణ్‌కుమార్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిఎం కెసిఅర్ ఎన్ని బంద్‌లు ఇచ్చిన రాబోయే రోజుల్లో బహుజనులంతా ఏకమై దుకాణం బంద్ చేస్తారని బిఎస్‌పి చీఫ్ అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివమ్స్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన బిఎస్‌పి అధ వ్యర్వంలో నిర్వహించిన బహుజన దండయాత్ర సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరూ అన్యాయానికే గురువుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రగతి భవన్‌లో చాయ్ తాగుతాం..దొరల ఫాంహౌజ్‌లపై నీల జెం డాలను ఎగరవేస్తామన్నారు. అన్యాయం జరిగు బహుజనులకు బిఎస్‌పి అండగా ఉంటుందన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బిఎస్‌పి వైపు నిలువాలన్నారు. రాష్ట్రంలో 13 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే సిఎం కెసిఆర్ మొక్కుబడిగా 5 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిసోడియాను అరెస్టు చేసి కవితను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. సిఎం కెసిఅర్ గజ్వేల్, కామారెడ్డిలో రెండు నియోజకవర్గాలలో ఓడిపోతారని అయన జోస్యం చెప్పారు. రాష్ట్ర నాయకులు మంద ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు అర్ మోహన్, ఉమేష్, అశోక్, ఈశ్వర్, లింగంపల్లి యాదగిరి, రోమాల బాబు, జక్కుల వెంకట్, పులి నిరజ, సంజయ్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు అయా పార్టీలకు రాజీనామాలు చేసి అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో బిఎస్‌పి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో పార్టీలో చేరిన వారికి నీల కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మహిళా బిల్లు వరకు ఎందుకు? మీ సీటు త్యాగం చేయండి: వైఎస్ షర్మిల

హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: మహిళా బిల్లు అమలు అయ్యే వరకు చూడటం ఎందుకు? ఈ ఎన్నికల్లోనే మీ సీటు త్యాగం చేసి ఒక మహిళకు ఇవ్వండి, మిమ్మల్ని అడ్డుకునేది ఎవరూ అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్ విషయంలో తాను సీటు కోల్పోయినా సిద్ధమే అని చెప్పిన కెటిఆర్, ఈ సారి సీటు ఇవ్వాలన్నారు. నిజంగా మీకు మహిళల రిజర్వేషన్ల మీద చిత్తశుద్ధి ఉంటే, మీరు డబ్బాలు కొట్టుకున్నట్లు మహిళా బిల్లు మీ పోరాట ఫలితమే అయితే, ఈ ఎన్నికల్లోనూ మహిళలకు పెద్దపీట వేయాలని, మీ సీటు మహిళలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీ పార్టీ ప్రకటించిన సీట్లలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేసి చూపించాలన్నారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిలలకు సమాన అవకాశాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణను ఆదర్శంగా నిలపాలన్నారు. మహిళలను దారుణంగా అవమానపరిచిన మీరే ఈ రోజు, మహిళల గురించి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారన్నారు. నిరుద్యోగుల కోసం మేం దీక్షలు చేస్తే వ్రతాలు అంటూ ఎద్దేవా చేసింది మీరే అన్నారు. మహిళా మంత్రులు లేకుండా చేసింది మీరే, మహిళా కమిషన్ ఉందన్న సంగతి మరిచిపోయారన్నారు. శ్రీకాంతచారి తల్లి ఓడిపోతే ఆమెకు ఏ పదవి ఇవ్వలేదన్నారు.

# ప్రజల చూపు ఎలక్ట్రిక్ వాహనాల వైపు

### గచ్చిబౌలిలో 25 గ్రీన్ మెట్రో ఎసి బస్సులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 20 ప్రభాతవార్త: ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తున్నారని, కాలుష్యం లేని వాహనాలను అందించడమే మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే కానుక అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10వేలకు పైగా ఎలక్ట్రికల్ ప్యాసింజర్ త్రీవీలర్, ఫోర్ వీలర్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆర్టీసిలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 25 గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులను బుధవారం ఆర్టీసి వైస్ ఛైర్మన్, ఎండి వి.సి.సజ్జనార్‌తో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. 35 సీట్ల సామర్థ్యం ఉన్న గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు నాలుగు గంటల్లో పూర్తి చార్జింగ్ కానుందని, ఒక్కసారి పూర్తి చార్జింగ్ అయిన బస్సు 225 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ 2020 ఎలక్ట్రిక్ వాహన పాలసీ పెట్టి ఫ్రీ రిజిస్ట్రేషన్ ప్రోత్సహించడంతో భారీ ఎత్తున ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయని అన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు తపన పడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి మంత్రి కెటిఆర్‌ల ఆశయాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థలోనూ ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వచ్చే 8 నెలల్లో మరో 525 బస్సులను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఒలెక్ట్రా సంస్థలకు 550 ఏసీ, నాన్ ఏసీ బస్సులను ఆర్డర్ ఇచ్చామని, వాటిని సైతం ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని ఆర్టీసి ఎండీకి సూచించారు. ఆర్టీసిని, మెట్రోతో అనుసంధానం చేసి ఒకే కార్డుతో ఆర్టీసి, మెట్రోతో పాటు ప్రైవేట రవాణా యాప్స్ ఓలా, ఉబెర్‌లలో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకుంటే సొంత వాహనాల వాడకం తగ్గి ట్రాఫిక్ రద్దీని నివారించవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014లో 71లక్షల వాహనాలు ఉండగా, నేడు వాటి సంఖ్య 1.52కోట్లకు చేరుకుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులకు సబ్సిడీ అందించడంతో 40 బస్సులను ఎయిర్ పోర్టుకు కేటాయించామని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి సబ్సిడీ ఇవ్వడం లేదన్నారు. ప్రపంచం మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తుంటే, కేంద్రం మాత్రం సరైన సంస్కరణలు తీసుకురావడం లేదన్నారు. కేంద్రం సరైన పద్దతిలో స్పందించి ఉంటే ఇప్పటికే దేశంలోని అన్ని వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలుగా మారేవని అన్నారు. గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు ఐటి కారిడార్ పరిధిలో అందుబాటులోకి వచ్చాయని, మరో రెండు సంవత్సరాల వ్యవధిలో 1800బస్సులు రాష్ట్రం మొత్తం అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా సీఎండి ప్రదీప్, వర్చుసా సెంటర్ హెడ్ క్రిష్ణ ఏదులా, ఎస్సీఎస్సీ కార్యదర్శి రమేష్‌లతో పాటు ఆర్టిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం జెండాఊపి ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ, ఆర్‌టిసి ఎండి సజ్జనార్

## కులవృత్తులను దెబ్బతీసి ఎంఐఎంను సంతృప్తి పరచాలన్నది కెసిఆర్ లక్ష్యం

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: బిసి కుల వృత్తులను ఆర్థికంగా దెబ్బతీసి అయినా సరే ఎంఐఎంను సంతృప్తి పరచాలన్నది సిఎం కెసిఆర్ లక్ష్యం అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లిం ధోబి ఘాట్లకు, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల ఉచిత పథకాన్ని వర్తింప చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో తరతరాలుగా ధోభి వృత్తిపై ఆధారపడి బతుకుతున్న రజకులు, ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారన్నారు. గల్లీ, గల్లీలో వేరే వర్గానికి చెందిన లాండ్రీ దుకాణాలు వెలుస్తాయన్నారు. ఓవైసి సంతోష పెట్టడానికి రజకుల వృత్తిని నాశనం చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ నయా నిజంకు మతపిచ్చి ఎక్కువైందని, ఒక మతం ఓట్ల కోసం కెసిఆర్ హిందూ సమాజంలో ఉన్న కుల వృత్తులను అణిచివేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది మైనార్టీ వర్గం ఓట్ల కోసం కెసిఆర్ బిసిల కులవృత్తులపై దాడి చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే వేరే వాళ్లు దూరడంతో తమ కుల వృత్తుల వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నా యని, బిసి కులాల వాళ్లు తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మూలిగే నక్కపై తాటి పండు ఎత్తేసి నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న రజకులకు బిజెపి అండగా ఉం టుందని, సమిష్టిగా కెసిఆర్ మత దురహంకారంపై పోరాడుతాం, కుల వృత్తులను కాపాడుకుందామన్నారు.

## ఆయూష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీగా చెప్పకోవడం సిగ్గుచేటు

### మంత్రి హరీష్‌రావుపై మండిపడిన బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప

హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆరోగ్యశ్రీ పథకంగా మంత్రి హరీష్‌రావు ప్రచారం చేసుకోకపోవడంపై బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప మండిపడ్డారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం పేరు పెట్టుకుని సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ఫోటోలను మాత్రమే ఏ విధంగా పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించిన రూ.5లక్షలు ఫాం హౌస్ నుంచి ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. మంగళవారం మంత్రి హరీష్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గ పర్యటనలో పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో నారాయణఖేడ్‌లో చెక్‌డ్యాంలు, నూతన చెరువలు, కాలువలు, నిర్మించినట్లు హరీష్‌రావు ప్రకటించడాన్ని తప్పు పట్టారు. ఇప్పటి వరకు ఒక్క కొత్త చెరువుగానీ, కాలువ గానీ తవ్వించినట్లయితే తాను ఎక్కడికక్కంటే అక్కడి వస్తానన్నారు.

**కొత్త బిజెపి కార్యాలయంలోకి మీడియాకు నో ఎంట్రీ?:** రాష్ట్ర కార్యాలయంలో ఉన్న మీడియా పాయింట్‌ను తరలించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. ఈనెల 29వ తేదీవరకు మీడియా పాయింట్‌ను తరలించాలని, ఆ తరువాత రాష్ట్ర కార్యాలయంలోకి మీడియాను అనుమతించవద్దని ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జావడేకర్ రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కింగ్‌కోఠి బొగ్గుల కుంటలోని ఓ ప్రైవేటు బిల్డింగ్‌లోకి మీడియా పాయింట్‌ను తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలోనే ఇలానే బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి మీడియా పాయింట్‌ను ఇతర ప్రాంతానికి తరలిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకత్వం చెబుతుంది.

## మహిళా బిల్లుతో పాటు బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

### తెలంగాణ గౌడకల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో ప్రవేశపెట్టబోయే మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు బీసీ రిజర్వేషన్‌తో కలిపి ప్రవేశపెట్టాలని తెలంగాణ గౌడకల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్‌చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్‌తో కలిసి బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడారు. చిత్తశుద్ధిలేని బిల్లులు ప్రవేశపెట్టడ వల్ల అణగారిన వర్గాల వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదని విమర్శించారు. ఇప్పుడు పార్లవమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లును 2027లో అమలు చేయడం కాకుండా తక్షణమే ఆ మహిళా బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ లేని ఈ బిల్లుతో అగ్రకుల మహిళలే చట్టసభలో తిష్టవేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పార్లమెంట్ సాక్షిగా అగ్రకులాల మహిళలను అందలం ఎక్కించే బిల్లుగా భావిస్తున్నామన్నారు. అయితే ఈ బీసీ మహిళా అనేది తేల్చకుండా మహిళా బిల్లును ప్రవేశపెట్టడం అర్థరహి తమని అన్నారు. వెంటనే బీసీ రిజర్వేషన్‌తో కూడిన మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ గౌడకల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్

## ఆర్టీసీ విలీన గెజిట్ విడుదల

### 15 నుంచే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ సర్కార్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 15వ తేదీ నుండి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు అందులో తెలిపింది. ప్రస్తుతం ఆర్టీసీలో అమలు చేస్తున్న నియమ, నిబంధనలు, మార్గదర్శకాలు, ఉద్యోగుల పనివిధానం తదితర అంశాలన్నీ యదాతథంగా అమలవుతాయని స్పష్టం చేసింది. కాగా సంస్థలో వివిధ విభాగాల్లో 43,045 మంది అధికారులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా తెలంగాణలో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర సర్కార్ ప్రాథమికంగా నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు నేతృత్వంలో అధికారిక బృందం అధ్యయనం చేస్తోంది.

## సింగరేణి బొగ్గు చోరీ

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:సింగరేణి బొగ్గు దొంగతనానికి గురవుతోంది. రైల్వే వ్యాగన్ల ద్వారా సరఫరా చేస్తున్న బొగ్గును దొంగిలించి అక్రమంగా ఇతర మార్గాలకు తరలిస్తున్నారు. సీహెచ్పి నుండి లోడుతో వెళ్లే రైల్వే వ్యాగన్‌లోని బొగ్గును మూసివేయబడిన రైల్వే స్టేషన్ల సమీపంలో కొందరు దొంగలు కాపు కాసి వాటిని మళ్లిస్తున్నట్లు సింగరేణి అధికారులకు సమాచారం అందింది.దీంతో నిఘాపెట్టిన సింగరేణి సెక్యూరిటీ స్పెషల్ టీమ్ అక్రమంగా దొంగిలిస్తున్న 120కు పైగా బొగ్గు బస్తాను పట్టుకున్నారు. వ్యాగన్ల నుండి దొంగిలించిన బొగ్గును బస్తాల్లో నింపుకుని వాటిని బొలెరో క్యాంపెన్ వాహనంలో రవాణా చేసేందుకు సిద్ధంగా ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా పట్టుబడిన బొగ్గు దాదాపు 5 టన్నుల వరకూ ఉంటుందని అంచనా. అక్రమ రవాణాదార్లు పారిపోవడంతో బొగ్గుతో పాటు,వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకుని సింగరేణి సెక్యూరిటీ కార్యాలయానికి తరలించారు.

## నారీశక్తి వందన్ చట్టం, మహిళా సాధికారత దిశగా అపూర్వ అడుగు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన నారీ శక్తివందన్ చట్టంను స్వాగతిస్తున్నట్లు బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. లోకసభలో న్యాయమంత్రి అర్జున్ మేఘ్వాల్ సమర్పించిన నారీ శక్తి వందన్ చట్టాన్ని స్వాగతిస్తున్నానని, ఇది పూర్తిగా మహిళా సాధికారత దిశగా అపూర్వమైన ముందడగు అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుం దన్నారు. తన తొమ్మిది సంవత్సరాల పాలనలో మహిళల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అందించారన్నారు. ఉజ్వల పథకం కింద ఇప్పటి వరకు 10 కోట్ల కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చి మోడి ప్రభుత్వం మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించగా, ఈ యేడాది మరో 75లక్షల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని ప్రకటించిందన్నారు. సురక్షిత్ మాతృత్వ అశ్వాస్ సుమన్ యోజన కింద గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువుల జీవిత భద్ర కోసం మోడి ప్రభుత్వం ఉచిత ఆరోగ్య సేవలను అందించగా, ఉచిత కుట్టుయంత్ర పథకం 50వేల మందికి, ఆడపిల్లల ఉన్నత చదవులు, పెళ్లిల కోసం మోడి ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కేంద్ర యోజన, సుకన్య సమృద్ధి పథకం, మహిళల జీవితాల్లో అపూర్వమైన మార్పులను తీసుకుని వచ్చిందన్నారు. షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగలకు చెందిన మహిళలకు కూడా రిజర్వేషన్ చట్టంలో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. జనాభా లెక్కలు, డీ లిమిటేషన్ తరువాత 15 సంవత్సరాల వరకు ఈ మహిళా రిజర్వేషన్ విధానం అమలులో ఉంటుందన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్ని పార్టీలు, ఎంపిలకు లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

## తుర్కపల్లిలో 15 ఎకరాలు ఆక్రమించిన సునీత మహేందర్‌రెడ్డి

### టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: టిఎస్ ఐఐసి కోసం తుర్కపల్లిలో సేకరించిన 108 ఎకరాల భూమిలో 15 ఎకరాల భూమిని ఆలేరు ఎమ్మెల్యే సునితామహేందర్ రెడ్డి కబ్జా చేశారని టిపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆరోపించారు. సర్వేనెంబర్ 72లో 155 ఎకరాల భూమి ఉంటే 108 ఎకరాల భూమికి నోటిఫికేషన్ వేసి సేకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఐతే టిఎస్ఐఐసి కి కేవలం కావాల్సింది 93 ఎకారాలు మాత్రమే అని ఆయన అన్నారు. మిగితాది ఎమ్మెల్యే కబ్జాపెట్టడానికి చేశారని ఆయన విమర్శించారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న సునీతరెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. 43 మంది రైతులకు ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడం బాధకరం అని అయోధ్యరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు చూసి బిఆర్ఎస్‌కు వణుకు మొదలైందని ఆయన అన్నారు. హరీష్‌రావు కూడా భయంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రధాని మాటలను కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు

### బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్

హైదరాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: ప్రధాని మాటలను కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులను కాల్చి చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. డిసెంబరు 9, 2009న తెలంగాణ ఇస్తామన ప్రకటన చేసిన తరువాత కాంగ్రెస్ తిరిగి ఎందుకు వెనక్కి తీసుకుందన్నారు. ఆ తరువాత జరిగిన ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మబలిదానాలకు సోనియాగాంధీయే కారణం అన్నారు. బిజెపి మూడు రాష్ట్రాలు ఇస్తే ఎక్కడా గొడవలు, ఆందోళన జరగేలదన్నారు .అదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి పార్లమెంటులో ప్రస్తావించారన్నారు. విద్యార్థులు, యువకుల ఆత్మహత్యలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. మంత్రి కెటిఆర్‌న ఓ పిల్లకుంక అని, ప్రధానమంత్రి మోడి మాటలను అర్థం చేసుకోలేని స్థితిలో ఆయన ఉన్నారన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో సారా ఏరులై పారుతుందన్నారు. ఏ ముఖం పెట్టుకుని కెటిఆర్ ఓటు అడుగుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత వల్లే మహిళా బిల్లు అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. కవిత ఎక్కడ పోటీ చేసిన లక్ష ఓట్ల తేడాతో ఓడిపోవడం ఖాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఏం చేసిందన్నారు. మహిళలు మేలు చేయాలన్నారు.

## ముస్లింల సెలూన్లు, దోభీఘాట్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ రజకులు, నాయీబ్రాహ్మణులకు సంబంధించి దోబీఘాట్లు, లాండ్రీలు, సెలూన్లకు 250 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. ఇదే విధంగా ముస్లింలు నిర్వహించే దోబీ ఘాట్లు, సెలూన్లకు కూడా 250 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ ఒక అధికారిక ప్రకటన చేసింది.

## ఆర్‌బిఐకి రూ.500 కోట్ల అప్పుకు సర్కార్ ఇండెంట్

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ మరో 500 కోట్ల రూపాయల మేర అప్పు తీసుకోనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. బహిరంగ మార్కెట్లో బాండ్లను వేలం వేయడం ద్వారా ఈ అప్పు చేయనుంది. ఇందుకుగాను ఈ నెల 21వ తేదీన జరిగే ఈ వేలం ద్వారా బాండ్లను వేలం వేయనుంది. ఈ 500 కోట్ల రూపాయలను ఏడేళ్ల కాలపరిమితితో అప్పుగా సేకరించనుంది. తాజాగా తీసుకోనున్న ఈ 500 కోట్ల రూపాయల అప్పుతో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు 24 వేల కోట్ల రూపాయలకు చేరింది.

## ఓటర్ల తుది జాబితా ప్రకటన వాయిదా వేయండి

### కేంద్ర ఎన్నికల ప్రధానాధికారికి కాంగ్రెస్ లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త: తెలంగాణలో ఓటర్ల తుది జాబితా ప్రకటన వాయిదా వేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బిఎల్‌వోగా విధులు నిర్వహిస్తారని, బూత్‌లెవల్ ఆఫీసర్లుగా వ్యవహరించే వీరు గత వారం రోజులుగా సమ్మెలో వుండటంతో జాబితాలో సవరణ చేసే పనులు ఆగిపోయాయి. జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపుల పనులు జరగడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు అక్టోబర్ 4న ప్రకటించే తుదిజాబితా ఖరారు వాయిదా వేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్‌కుమార్‌కు బుధవారం లేఖ రాశారు.

## ఇస్కిల్లలో 22న నూతన పాఠశాల భవనం ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:రామన్నపేట్ మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో శిధిలావస్తకు చేరిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా పునర్‌నిర్మించడం తనకు సంతోషంగా ఉందని సుమధుర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జి మధుసూధన్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఈ నెల 22న ఈ నూతన భవనాన్ని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. తాను పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే కల సాకారమైందని చెప్పారు. దాదాపు 2 కోట్ల రూపాయలతో విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, అంగన్వాడీ గదులు, వంటగది లాంటి సకల సౌకర్యాలు కల్పిం చామని తెలిపారు. సిసి కెమెరాలు, వాటర్ ప్లాంటు, అలాగే ఫర్నిచర్, కుర్చీలు, బల్లలు, బీరువా లు, క్రీడా సమాగ్రి సమకూ ర్చినట్లు చెప్పారు. కాగా ఇప్పటికే మొక్కలు నాటడం, మహిళా సాధికారత కోసం శిక్షణా కార్యక్రమాలు చేపట్టా మని, బాలబా లికలకు సైకిళ్లు, యూట్యూబ్, ట్యాలీ, బేసిక్ కంప్యూటర్ కోర్సులలో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.



## ములుగు బిఆర్ఎస్‌లోకి చేరికలు

ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : ములుగు బిఆర్ఎస్ లోకి ఇతర పార్టీల నుండి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు పట్టణానికి చెందిన సుమారు 100 మంది బిజెపి, కాంగ్రెస్‌పార్టీల కార్యకర్తలు బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని పట్టించుకోక పోయినా, సిఎం కేసిఆర్ ములుగు జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని,త్వరలోనే మల్లంపల్లి మండలం ప్రకటిస్తారని తెలిపారు. ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు.

# 'అక్కినేని' తెలుగు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారు



మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.. అక్కినేని శతజయంతి వేడుకలను బుధవారం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా అక్కినేని విగ్రహాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు.. ఈ వేడుకకు సినీ, రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్, రామ్‌చరణ్, మోహన్‌బాబు, రాజమౌళి,

## విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

ఎంఎం కీరవాణి, నాని, మంచు విష్ణు, జగపతిబాబు, రాజేంద్రప్రసాద్, ఎఆకంత్, జయసుధ, బ్రహ్మానందం, అల్లు అరవింద్, అశ్వనీదత్, దిల్ రాజు, మురళీమోహన్, సుబ్బరామిరెడ్డి, సి.కల్యాణ్, చినబాబు, నాగవంశీ, ఎస్.గోపాల్‌రెడ్డి, వైవిఎస్ చౌదరి, జెమిని కిరణ్, గుణ్ణం గంగరాజు, అను పమ్‌ఖేర్, నాజర్ తదితరు లు పాల్గొన్నారు. వెంకయ్య నాయుడు మాట్లాడు తూ, అక్కినేని అంటే తనకు ఎంతో అభిమానమని అన్నారు. ఆయనతో తనకు వ్యక్తిగతం పరిచయం ఉందని తెలిపారు. నేను, ఆయన అనే విషయాలై మాట్లాడుకునే వాం^మని, ఆయన జీవితాంతం నటిస్తూనే ఉన్నా రని అన్నారు. ఆఖరి రోజు వరకు నటించిన నటుడు నాకు తెలిసి మరొకరు లేరని అన్నారు. సినిమా రంగంలో విలువలు పాటించిన మహావ్యక్తి నాగేశ్వరరావు అని అన్నారు. అవతలివాళ్లు నేర్చుకో దగ్గ కొన్ని మంచి సంప్రదాయాలు, విలు వలు ఆయన మనకు చూపిం చారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రయాణించటం ఆయనకు మనమిచ్చే నివాళి అని అన్నారు. ఆయన భాష, వేషం, వ్యక్తిత్వం వీటిలో కొంతైనా మనం అందిపుచ్చుకుంటే అదే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఆయన చక్కని తెలుగు మాట్లాడేవారు.. వాళ్ల కుటుంబమంతా తెలుగులో మాట్లాడటం నాకెంతోసంతోషాన్ని ఇచ్చిందన్నా రు.. విలువలకు సజీవ దర్పణం ఏఎన్నార్ గారు, ప్రేమ అభిమానం వాత్సత్యంలోఆయన తన పిల్లలను పెంచారన్నారు. ఈరోజున వాళ్లను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు..భాషనే కాదు వేషాన్ని కూడ సాంప్రదాయపద్ధతుల్లో కాపాడు కుంటున్నారని అన్నారు. తెలుగు, సినీ, రంగానికి ఎన్టీఆర్,. ఏఎన్నార్ రెండుకళ్లు అని నేను ఎపుడూ చెబుతుం టాను.. నాగార్జున మాట్లా డుతూ, ఎవరి విగ్రహాన్ని అయినా చూస్తే ఆయన గొప్ప వ్యక్తి ఇపుడు మనతో లేరు.. అనే భావన చిన్నప్పటి నుంచి నా మనసులో ముద్రపడిపో యిందని అన్నారు.. విగ్ర హం చూసినపుడల్లా నాకు అదే అన్పిస్తోందని అన్నారు.. అందుకే నాన్నగారి విగ్రహాన్ని వెంకయ్య నాయుడు గారు ఆవిష్కరించే వరకు చూడలేదని అన్నారు.. ఎందు కంటే నాన్నగారు లేరనేది యాక్సెప్ట్ చేయాలని శిల్పి వినీత్ అద్భుతంగా విగ్రహాన్ని తీర్చిదిద్దా రని అన్నారు. నాన్నగారు అద్భుతమైన జీవితాన్ని గడిపారని, మీ అందరికీ నాన్నగారు అద్భుతమైన నటుడు, తరత రాలు గుర్తుపెట్టుకునే పాత్రలు చేసినటుడు అని అన్నారు. కోట్ల మంది తెలుగు ప్రజలు ప్రేమించిన వ్యక్తి అని అన్నార. మాకు మాత్రం నాన్న గారు మా గుండెల ను నాన్న ప్రేమతో నింపారన్నారు. చిరునవ్వుతో మమ్మల్ని పిలిచే వ్యక్తి అని అన్నారు. సంతోషాన్ని, బాధను నాన్న తోనే పంచు కునేవాళ్ల మన్నారు. .ఆయనతో కూర్చుంటే అన్ని బాధలు తీరిపోయే వని అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ అంటే ఆయనకు చాలా ఇష్టమని, నచ్చిన స్థలంలో విగ్రహం పెడితే ప్రాణ ప్రతిష్ఠ చేసినట్టు అన్నారు. ఆయన ప్రాణంతో మా మధ్యలోనే నడుస్తున్నా రని నుకుటు న్నామని. ఆయన మన అందరి మనసుల్లో జీవించే ఉంటారని అన్నారు. మా కుటుంబానికి పెద్ద దిక్కు వెంకయ్యనాయుడు గారు అన్నారు. ఎపుడు ఆహ్వానించినా ఆయన తప్పకుండా వస్తారని, ఈ వేడుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. ఎస్ఎస్ రాజమౌళి, మోహన్ బాబు, నాగచైతన్య, బ్రహ్మానందం తదితరులు మాట్లాడారు.











# నాగచైతన్య మూవీలో సాయిపల్లవి జాయిన్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, దర్శకుడు చందు మొండేటి పాన్ఇండియా చిత్రం ఎన్‌సి 23 ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. .దాదాపునెలరోజుల క్రితమే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించిన టీం , త్వరలోనే సినిమా షూటింగ్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. బన్నీవాసు ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. తెలుగుతోపాటు హిందీలో అనేక కల్ట్ హిట్‌లను అందించిన గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈచిత్రాన్నిసమర్పి స్తున్నారు. ప్రీప్రొడక్షన్ వర్క్స్‌లో భాగంగా తాజాగా సినిమాలో హీరోయిన్ కూడ టీమ్‌తో జాయిన్ అయ్యింది.. తాజా గా ఆమె ఎవరో




ప్రకటిం చారు. బ్యూటిఫుల్ హీరో యిన్ సాయిపల్లవి ., వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కు తున్న ఈచిత్రంలో హీరోయిన్‌గా ఈ టీంలో ఆమె చేరారు.. నాగచైతన్య, సాయిపల్లవి గతంలో సూపర్‌హిట్ లవ్‌స్టోరీ చిత్రంలో కలిసి పనిచేశారు. ఇతర వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# ఉపేంద్ర 'యూఐ ది మూవీ' టీజర్



కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర తన పుట్టినరోజున అభిమానుల మధ్య జరుపుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భం లో మాస్టర్‌స్టోరీ బెల్లర్ బెంగళూరులోని ఊర్వశి థియేటర్‌లో తన అభిమాను లను కలుసుకున్నారు. సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, సలగ వజియ్ కుమార్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉపేంద్ర తాజా చిత్రం యూఐ ది మూవీ కోసం మునుపెన్నడూ లేని ఒక ప్రత్యేక టైజర్ ను లాంచ్ చేశారు. లహరి ఫిలింస్, జిమనోహరన్, వీనస్ ఎంటర్‌టైనర్స్, కెపి శ్రీకాంత్ నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహనిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఉపేంద్ర తన డైరెక్షన్‌లో వెర్స టాలిటీ తో చాలా పేరొందారు.. ఐఎండిబిలో ప్రపంచంలోని టాప్ 20 ఉత్తమ దర్శకుల్లో స్థానం సంపాదించు కున్నారు.. ఈటీజర్ అభిమానులను అబ్బురపరిచింది.. 3డి సౌండ్ ఎఫెక్ట్స్‌లో ప్రేక్షకులను ఉత్కంఠతో ముంచెత్తింది.. ఉపేంద్ర హీరోగా నటిస్తున్న ఈచిత్రంలో రేష్మా నానయ్య హీరోయిన్‌గా నటిస్తోంది. నిధి సుబ్బ య్య, మురళీశర్మ, పి.రవిశంకర్ ఇతర

# డార్క్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా 'భ్రమర'

జిఎంకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నికితశ్రీ, సీనియర్ నటుడు పృధ్వి, పృధ్వీరాజ్ , నాగ మహేష్, జయవాణి తదితరులు నటిస్తున్నారు. టివి రవినారాయణన్ దర్శకత్వం వహిస్తున్నారు. జి.మురళీకృష్ణ నిర్మాణ సార్థ్యంలో వాస్తవ సంఘటల ఆధారంగా థ్రిల్లర్ నేపథ్యలో తెరకెక్కుతునన చిత్రం భ్రమర.. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో సినీ ప్రముఖుల మధ్య అంగరంగ




వైభవంగా ప్రారంభమైంది.. పూజా కార్యక్రమాల అనంతరం ముఖ్యఅతిథులుగా నిర్మాత బెక్కం వేణుగోపాల్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కుర్మాచలం కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమలో హైకోర్టు అడ్వకేట్ సుంకర నరేష్, సహనిర్మాత కళ్యాణ్‌చక్రవర్తి, చిత్ర దర్శకుడు టివి రవినారాయణన్, నటి నిత్యశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'రుద్రం కోట' ను ఆదరించాలని కోరుకుంటున్నా...

సీనియర్ నటి జయలలిత ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం రుద్రం కోట.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనీల్, విభీష, అలేఖ్య, హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రంసెప్టెంబర్22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. .హీరో శ్రీకాంత్



ముఖ్యఅతిథిగా మాట్లా డారు.. జయలలితగారు చాలా మంచి వ్యక్తి అని అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. అనిల్ బాగా చేశాడని అన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటు న్నానని అన్నారు. రాశీ మాట్లాడుతూ, నిర్మాతగా అనిల్‌నాకు తెలుసు అని, కానీ ఆయనలో ఇంత మంచి డ్యాన్సర్ ఉన్నాని తెలియదన్నారు. సుచిత్రగారు చక్కగా చేయించారని తెలిపారు. కార్యక్ర మంలో దర్శకుడు రాము, సీనియర్ నటి జయలలిత, హీరో, నిర్మాత అనీల్ అర్కా, సుచిత్ర, లిరిక్ రైటర్ సాగర్, రామ్‌లక్ష్మణ్ మాస్టర్, డైలాగ్ రైటర్ రంగా, హీరోయిన్ విభీష, అలేఖ్య మాట్లాడారు.




# సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

విశాల్, ఎస్‌జె సూర్య , రీతూవర్మ కాంబోలో వచ్చిన మార్క్ ఆంటోనీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అదిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈమూవీని ఎస్ వినోద్‌కుమార్ నిర్మించారు. ఈచిత్రానికి జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించరారు. సెప్టెంబర్ 15న విడుదలైంది.. మంచి కలెక్షన్లు రాబడుతోం ది... ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. విశాల్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.. ఇందులో ఎస్‌జె




సూర్యగారు అద్భుతంగా నటించారని అన్నారు. కథనెరేట్ చేసినపుడే హిట్ అవుతుందని అనుకున్నా మని అన్నారు. ఎస్‌జే సూర్య మాట్లాడుతూ, ఈచిత్రం సౌత్ ఇండియాలో దుమ్మురేపుతోందని అన్నారు. నా డబి ్బంగ్ బాగా ఉందని అంటుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో సినిమాను తీయటం జరిగిందన్నారు. విశాల్‌గారికి ప్రత్యేకంగా థాంక్స్ చెప్పాలని అనుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో సునీల్, అదిక్ రవిచంద్రన్ తదితరులు మాట్లాడారు.

# 'అతిథి' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్‌అతిథి... ఈ వెబ్‌సిరీస్‌ను వేరాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌బ్యానర్‌పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్‌గా వ్యవహరించారు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోం ది.. ఈసందర్భంగా వేణు మీడియాతో మాట్లాడారు.. అతిథికి మంచి స్పందన వస్తోందన్నారు. ఇదొక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌మూవీ లాంటిదన్నారు. ఇందులో కామెడీ, సస్పెన్స్, డ్రామా, సెంటిమెంట్ అన్నీ ఉన్నాయన్నారు. హారర్ ఎలిమెంట్స్ తక్కువ..అందుకే ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి హాయిగా చూడొచ్చని అన్నారు. ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. లాక్‌డౌన్ టైంలో వెబ్‌సిరీస్‌లను చాలా చూశానని, ఆ టైమ్‌లో నేను కూడ ఒక వెబ్‌సిరీస్ చేస్తే బాగుంటుందని అన్పించిందన్నారు. నేను అనుకున్నట్టు ఈ వెబ్‌సిరీస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అతిథి గురించి చెప్పారని అన్నారు. కథ చాలా బాగా నచ్చింద న్నారు. నా కెరీర్‌లో తొలిసారిగా హారర్ కంటెంట్‌లో నటించానని అన్నారు. ప్రవీణ్ సత్తారు చాలా జాగ్రత్తలు తీసుకున్నా రని అన్నారు.. ఈచిత్రంలో నటించటాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని అన్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో స్పీడ్‌గా సినిమాలు చేయాలనే కోరిక లేదని, మంచి సబ్జెక్టు చేయాలని నటుడిగా నా బెస్ట్ ఇవ్వాలని అనుకుంటున్నానని అన్నారు. ప్రస్తుతం చాయ్‌బిసె ్కట్ వారితో ఓ ప్రాజెక్టు చేస్తున్నానని, సూర్య అనే కొత్త దర్శకుడని చాలా మంచి ప్రాజెక్టు అవుతుం దన్నారు.



# ఆడియెన్స్‌ను అష్టదిగ్బంధనం చేసే కథ

దర్శక నిర్మాతలు బాబా పిఆర్, మనోజ్‌కుమార్ అగర్వాల్ ఎంకెఏకెఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణ లో బాబా పిఆర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అష్టదిగ్బం ధనం.. మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మించారు. సూర్య, నిషిక జంటగా నటించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడూత, ప్రేక్షకులను అష్టదిగ్బం ధనం చేసే కథ అన్నారు. ఈచిత్రంలోని కథ, కథనాలే సినిమా హైలెట్‌గా నిలుస్తాయని తెలిపారు.



# 'కోటబొమ్మాళి పిఎస్' మాస్ సాంగ్ సెన్సేషన్

తెలుగులో అనేక విభిన్న సినిమాలు నిర్మించి సూపర్‌హిట్స్ అందుకుంది జీఏ2 పిక్చర్స్ బ్యానర్. అంతేకాదు కొన్ని ఇతర భాషల సినిమాలను కూడా తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్‌లను అందుకుం టోంది..అదే కోవలో కోటబొమ్మాళి పిస్ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈసినిమాలో వరలక్ష్మీశరత్‌కుమార్ నటిస్తున్నారు. ఇప్పటికేవిడుదలైన శ్రీకాకుళం మాస్ సెన్సే షనల్ సాంగ్ లింగి



లింగి లింగిడి.. సోషల్‌మీడియాలో దూసుకుపోతోంది.. ఈసందర్భంగా నిర్మాత బన్నీవాసు మాట్లా డారు. ఒర పాట హిట్ అయితే సక్సెస్‌మీట్ చేయటం మాకు తెలిసింది ఫస్ట్‌టైం అనుకుంటా అని అన్నారు. 5000 రూల్స్‌లతో ట్రెండింగ్‌లో ఉందని 14 మిలియన్ ఇన్‌స్టాగ్రామ్ న్యూస్‌తో దూసుకు పోతోందని అన్నారు.కార్యక్రమంలో శ్రీకాంత్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ మాట్లాడారు. దర్శకుడు తేజ మార్నిమాట్లాడుతూ, నా సినిమాలో జానపద పాట పెట్టాలి అనేది నా డ్రీమ్ అన్నా రు. సినిమాలో ఈ పాట కాదు ప్రతిసీన్ అదిరిపోయేలా ఉంటుందన్నారు.



# బొట్టుపెట్టుకునే చోట దురద !

బొట్టుబిళ్ల పెట్టుకునే ప్రదేశంలో కొన్నిసార్లు దురద, దద్దుర్లు, వాపు, మచ్చలు ఏర్పడుతుంటాయి. బొట్టుపెట్టుకునే ప్రదేశంలో చర్మం పొడిబారడం వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని అధిగమించేందుకు ఇలా చేయండి చాలు..

**మాయిశ్చరైజర్ :** బొట్టుబిళ్ల తీయకుండా అదేపనిగా ఉంచడం వల్ల చర్మం పొడిబారి దురద వస్తుంటుంది. ఇలాంటప్పుడు రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసి మాయిశ్చరూజర్‌రాసి మర్దన చేయాలి. ఇది పొడిబారిన చర్మానికి తేమనందించి దురదను తగ్గిస్తుంది.

**నూనె :** రోజూ రెండు నిమిషాల పాటు కొబ్బరి లేదా నువ్వుల నూనె రాసి మర్దన చేయాలి. దీనివల్ల చర్మానికి తేమ అంది మచ్చపడకుండా ఉంటుంది.

**జెల్:** అలోవెరా జెల్‌ను రాసి మర్దన చేయడం వల్ల అక్కడ ఏర్పడే దద్దుర్లు, మొటిమలు పోతాయి. అలోవెరా జెల్‌లోని యాటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు చర్మాన్ని దురద, దద్దుర్ల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**గ్లూ తక్కువగా :** బొట్టు బిళ్లలను ఎంపిక చేసేటప్పుడు గ్లూ, గమ్ తక్కువగా ఉండే వాటినే ఎంచుకోవాలి. రాత్రి పడుకునే ముందు బొట్టుబిళ్లను తీసేసి మాయిశ్చర్ రాసుకుని పడుకోవాలి. ఉదయం బొట్టు బిళ్ల పెట్టుకుంటే ఏ సమస్యా ఉండదు. ❑

# రవ్వ పూర్ణాలు



**కావలసిన పదార్థాలు :**
బొంబాయి రవ్వ-2 కప్పులు,
ఏలకులపొడి-1 టీస్పూన్,
కార్న్‌ఫ్లోర్-1/4 కప్పు,
పంచదార-రెండున్నర కప్పులు,
నెయ్యి-1/2 కప్పు,
మైదాపిండి-ఒకటిన్నర కప్పు,
బియ్యప్పిండి-1/4 కప్పు.

**తయారు చేసే విధానం :**
బొంబాయి రవ్వ నేతిలో వేయించి మరుగుతున్న నీటిలో వేసి ఉడికించాలి 3 వంతులు ఉడికిన తరువాత పంచదార ఏలకులపొడి కలిపి సన్నని సెగపై మగ్గనివ్వాలి. మైదా, కార్న్‌ఫ్లోర్, బియ్యప్పిండి కొద్దిగా నీరుపోసి చిక్కగా కలుపుకొని చల్లారిన రవ్వ మిశ్రమాన్ని చిన్నలడ్డూలుగా చేసి పిండిలో ముంచి దోరగా నూనెలో వేయించుకోవాలి. ❑

# మహిళా బిల్లుకు మూడు దశాబ్దాలు..

**ఇంటికి దీపం ఇల్లాలు అంటుంటారు. అలాంటి మహిళలకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించి, చట్టసభల్లో కాస్త చోటిస్తే.. దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించగలదు. ఆ చోటు కోసం రూపొందించిందే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. ఎన్నో రద్దులు, మరెన్నో వాయిదాల అనంతరం.. ఎట్టకేలకు ఈ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు మూడు దశాబ్దాల నుంచి ఊరిస్తూ వస్తోన్న ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయి. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ బిల్లు పూర్వాపరాలేంటి? దీనివల్ల మహిళలకు ఒనగూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..**



ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ శక్తియుక్తులతో, తెలివితేటలతో అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు. పురుషులకు దీటుగా తమకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. అయితే మిగతా రంగాల పరిస్థితి ఎలా ఉన్నా.. దేశ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువే అని చెప్పాలి. ఈ అసమానతల్ని దూరం చేయడానికి రూపొందించినదే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'.

**27 ఏళ్లుగా ఊరిస్తూ...** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్యోద్దేశం. అయితే ప్రస్తుతం చట్టసభల్లో మహిళల శాతం చాలా తక్కువగా ఉందని చెప్పచ్చు. ఇందులో భాగంగా లోక్‌సభలో 542 సీట్లకుగాను 78 మంది మమిళా ఎంపిలుంటే. అదే రాజ్యసభలో 224 సీట్లలో మహిళలకు కల్పించినవి 24 సీట్లే. ఇలా ఉభయసభల్లో కలుపుకొని 102 మంది మహిళా ఎంపిలున్నారన్నమాట! ఈ లెక్కన పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలన్న ముఖ్యోద్ధేశంతోనే ఈ రిజర్వేషన్ బిల్లును రూపొందించారు. నిజానికి ఈ ఆలోచన ఈనాటిది కాదు. దాదాపు 27 ఏళ్ల క్రితమే దీనికి అంకుర్పాణ జరిగింది. 1996లో హెచ్‌డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్‌ఫ్రండ్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది. ఇక తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది. అయితే ఈసారి కేబినెట్ ఆమోదం తెలపడంతో తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఉభయసభల ఆమోదం పొందాక. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. ఈ బిల్లును 'నారీ శక్తి వందన చట్టం'గా పేర్కొన్న ప్రధాని మోదీ 2027లో జనగణన పూర్తయ్యాకే ఇది చట్టరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు.

**చిన్నదేశాలే ఆదర్శం ....** ప్రపంచవ్యాప్తంగా చట్టసభల్లో మహిళల శాతం క్రమంగా పెరుగుతండడం మనం చూస్తున్నాం. ఆయా దేశాల్లో ప్రధానులుగా, అధ్యక్షులుగా మహిళలు పగ్గాలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రపంచ రాజకీయ వేదికపై మహిళల శాతం 24.3గా ఉంది. ఇందులోనూ ఒక దేశంలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటే.. మరో దేశంలో మరీ తక్కువగా ఉంది. ఈ క్రమంలో రువాండా వంటి చిన్న దేశాలే పెద్ద దేశాకలు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పచ్చు. అక్కడి చట్టసభల్లో మహిళల శాతం 61.25గా ఉండడం విశేషం. ఇక క్యూబా, బొలీవియా.. లాంటి దేశాల్లోనూ 53 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఆయా దేశ రాజకీయాల్లో కీలక పదవులు నిర్వహిస్తున్నారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఇలాంటి హెచ్చుతగ్గులే కనిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ శాసన సభలో అత్యధికంగా 14.44 శాతం మంది మహిళలూన్నారు. పశ్చిమబంగ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్,జార్ఖండ్. వంట రాష్ట్రాల శాసన సభల్లోనూ మహిళల శాతం ఎక్కువగానే ఉంది. అయితే మిజోరం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో అయితే ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. అయితే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుతో అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సమీకరణాలు మారనున్నాయిన రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




**ప్రాతినిధ్యం పెరిగితే... ?** అయితే మన దేశంలో మహిళలు రాజకీయాల్లోకి రాకపోవడానికి అసమానతలు, సరైన అవకాశాలు దక్కకపోవడమే కాదు.. పలు వ్యక్తిగత కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇంటి బాధ్యతలతోనే అలసిపోవడం, నాయకత్వ లక్షణాలు లేకపోవడం, పురుషాధిపత్యం. వంటి పలు అంశాలు వారిని వెనక్కి నెట్టేస్తున్నాయంటున్నారు. వీటన్నింటికీ ఈ బిల్లు పరిష్కార మార్గం చూపుతుందని చెబుతున్నారు. ఇలా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు దక్కితే.. ప్రస్తుతం ఉన్న మహిళా ఎంపిల సంఖ్య 82 నుంచి 181కి పెరుగుతుంది. ఇలా ఎక్కువమంది మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడతాయిన నిపుణులు చెబుతున్నారు. అలాగే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు స్వతహాగానే ఎక్కువ. దీనివల్ల ఆయా సమస్యలు పరిష్కారమవడంతో పాటు అవినీతిని అంతమొందించడం, సామాజికంగా మహిళలు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం.. వంటివన్నీ మహిళల సారథ్యంలో మరింత ప్రభావవంతంగా పూర్తవుతాయనడంలో సందేహం లేదు. ఇలా ఎలా చూసినా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం వల్ల అన్ని రకాలుగా ప్రయోజనాలు చేకూరే అవకాశాలే ఎక్కువన్నది స్పష్టమవుతోంది. ❑

## చెలి చిట్కా



మందార పూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది. ❑

# వాస్తవిక దృక్పథం అలవర్చుకోండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** నా మనసు నా మాట వినడం లేదు. కుక్క తోక ఒంకరపోదు అన్నట్టు ఎంత ప్రయత్నించినా ఆలోచనలను నియంత్రించ లేకపోతున్నాను. స్నేహితుడి నిర్లక్ష్యాన్ని, స్నేహితురాళ్ళ విమర్శలను తట్టుకోలేక పోతున్నాను. ఇతరుల మీద ఆధారపడ కూడదు, పట్టించుకోకూడదు అనుకున్నా వీలుకావడం లేదు. పదే పదే వద్దనుకున్న ఆలోచనలు వస్తున్నాయి. నిలకడ కుదరక, నిద్రపట్టక బాధపడుతున్నాను. నా వయస్సు 21 సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నాను. మంచి కాలేజీలో చదవాలనుకుని పొరుగు రాష్ట్రంలోని పేరున్న కళాశాలలో చేరాను. హాస్టల్లో ఉంటున్నాను. నేను కొంత నెమ్మదస్తురాలిని. స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ప్రవర్తి స్తుంటాను. అంటే నా పని నేను చేసుకుంటుంటాను. ఎవరితోను ఎక్కువగా రాసుకుని పూసుకుని తిరగను. కాలేజీలో చేరిన కొత్తలో ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. ఎక్కువగా అతనితోనే మాట్లాడుతుంటాను. చదువుపరంగా వచ్చే అనుమానాలు, ఇతర విషయాలు మాట్లాడుతుంటాను. అతన్ని మంచి స్నేహితునిగా చూస్తున్నాను తప్ప ప్రేమ, దోమ అంటూ ఏదీలేదు. అయితే నా స్నేహితురాళ్లు నా వ్యక్తిత్వాన్ని తప్పుగా అర్థం చేసుకుంటుంన్నారు. నాకు స్వార్థం, అహంకారం ఎక్కువ అని విమర్శిస్తున్నారు. అబ్బాయి ప్రేమలో పడి తమను పట్టించు కోవడం లేదని సూటి పోటి మాటలు అంటున్నారు. దీనితో నాలో కొంత అసహనం, బాధ తలెత్తింది. ఆ విషయం అబ్బాయికి చెప్పాను. అతను మా స్నేహితురాళ్ల మాటలు పట్టించుకున్నాడు. అనవసర విమర్శలకు దూరంగా ఉండటం మంచిదని భావించాడు. దీనితో నాతో కలిసి మాట్లాడటం తగ్గించాడు. దీనితో నాలో యేదో తెలియని దిగులు, బాధ కలిగింది. రోజు తలనొప్పి వస్తోంది. రాత్రుల్లో సరిగా నిద్రపట్ట డంలేదు. ఆకలి కూడ మందగించింది. ఒక్కోసారి విపరీతమైన తలనొప్పితో పాటు, తల తిరుగుతున్నది. దీనితోపాటు వాంతి వచ్చేలా ఉంటుంది. దీనివల్ల సరిగా చదవలేకపోతున్నాను. గత మూడు నెలల్లో రెండుకిలోల బరువు తగ్గాను. నా పరిస్థితి చూసి ఆ అబ్బాయి మరింత దూరం కావడానికి ప్రయత్నిస్తున్నాడు. కనీసం ఓదార్చడానికి కూడా ప్రయత్నించడంలేదు. హాస్టల్లో నాతోకలసి ఉన్న అమ్మాయిలు నన్ను ఆదరించడం మాని హేళన చేస్తున్నారు. ఈ పరిస్థితులకు తట్టుకోలేక పోతున్నాను. అన్ని మరచి పోయి నా పనినేను చేసుకుందామంటే కుదరడం లేదు. బాధ, దిగులు, నిరాశ వెంటాడుతున్నాయి. ఇటీవల డాక్టరు వద్దకు వెళితే పరీక్షలు చేసి ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. తలనొప్పి వచ్చినపుడు వాడమని మాత్రలు ఇచ్చారు. అలాగే రోజు మల్టీవిటమిన్‌లు కొన్నాళ్ళు వాడమన్నారు. సమతుల ఆహారం తీసుకోమని మనసును నియంత్రించుకోమని సలహాఇచ్చారు. అయినా డాక్టరు చెప్పినట్టు ఒత్తిడిని తగ్గించుకోలేక పోతున్నాను. కడుపు నిండా తినలేకపోతున్నాను. ఈ నేపథ్యంలో నామనసును నియంత్రించుకుని చదువుమీద దృష్టి నిలిచే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, చెన్నై**



**జవాబు :** అమ్మా మీరు, మీకు తెలియకనే ప్రేమలో పడ్డారు అనిపిస్తోంది. స్నేహితుడు అనుకుంటున్న అబ్బాయిపై అంతర్లీనంగా ప్రేమ ఉన్నట్టు భావించకతప్పదు. అయితే అతను మాత్రం మీపై ప్రేమ చూపడం లేదని నా భావన. మీరు స్వీయ కేంద్రీకృత వ్యక్తిత్వం కలిగి ఉన్నానని గుర్తించారు. అయితే మీలోని అంతర్లీనమైన ప్రేమను గుర్తించలేకపోతున్నారు. మీలో కలుపుగోలు తనం కూడ తక్కువ ఉండటం వల్ల స్నేహితురాళ్లతో సరదాగా గడపలేక పోతున్నారు. అందరు మిమ్మల్ని అర్థం చేసుకోవాలని, గుర్తించాలని కోరుకుంటున్నారు. అంతే తప్ప మీరు మీ స్నేహితుడు, స్నేహితురాళ్ళను అర్థం చేసుకోవడం లేదు. అలాగే వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. దీనివల్ల మీ స్నేహితురాళ్ళు మీకు అహంకారం అన్న భావం పెంచుకున్నారు. మీ సమస్యను తెలుసుకుని, అర్థం చేసుకుని, ఆవగించడానికి ప్రయత్నించ డంలేదు. అలాగే ఆ అబ్బాయి మీపట్ల పూర్తి స్థాయి విశ్వాసాన్ని పెంచుకోలేకపోతున్నాడు. దీనితో అందరూ మీకు మానసికంగా దూరమవుతున్నారు. మనసును నియంత్రించుకోవడం ఒత్తిడిని తగ్గించుకోవడం అంత సులభంకాదు. దృక్పథం మారకుండా ఆలోచనలు మారవు. ప్రతికూల ఆలోచనలు తగ్గకుండా ఒత్తిడిని నియంత్రించడం అంతసులభం కాదు. సహజంగా దృక్పథం లేదా వైఖరిని బట్టి ఆలోచనలు వస్తుంటాయి. ఆలోచనలను బట్టి శరీరంలో రసాయనాలు ఉత్పత్తి అవుతుంటాయి. ప్రతి విషయాన్ని ప్రతి కూలంగా ఆలోచించే వారిలో ఒత్తిడిని కలిగించే రసాయనాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంటాయి. దీనివల్ల నిరాస, నిస్పృహ, బాధకలుగుతుంది. నిద్రపట్టదు, ఆకలి వేయదు, తలనొప్పి ఇతర నొప్పులు వస్తుంటాయి. అయితే మందులు వాడితే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది. అంటే పొంగుతున్న పాలపై కొద్ది నీళ్ళు చల్లితే పొంగుతగ్గినట్టు బాధలు ఉపశమిస్తాయి. తిరిగి మళ్ళీ ఉద్రేకిస్తాయి. పాల పాత్ర క్రింద మంట తగ్గించినా, పూర్తిగా ఆపేసినా పొంగు తగ్గిపోతుంది. అలాగే దృక్పథం మార్చుకుంటే ఆలోచనలు మారిపోతాయి. కాబట్టి మీరు వాస్తవిక ఆలోచనలు అలవర్చు కునే ప్రయత్నం చేయండి. ఎవరి వ్యక్తిత్వం వారిది, ఎవరి అవసరాలు వారివి, ఎవరి ఉద్దేశ్యాలు వారివి అన్నది గుర్తించడండి. మీకోసం ఎవరో ఏదో చేయాలన్న భావన విస్మరించండి. మీ లక్ష్యంపై దృష్టి పెట్టండి. అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకొండి. ❑

**వ్యథ**

# అరచేతిలో వినాయకుడు

అరచేత గోరింటాకు పండకపోతే పడతులకు పండగ రానట్లే. అందుకే.. వినాయక నవరాత్రుల సందర్భంగా గోరింటాకుతో అరచేత ఏకదంతుడిని దిద్దుకొని, ఆయనమీద తమకున్న భక్తి.. ప్రేమలను చాటుకుంటున్నారు. ఆ స్వామి దీవెనలను అదుకుంటున్నారు.











# కళ్యాణస్థలి

**సాయిబాబా** షిరిడీకి రావటమే కళ్యాణంలో తాను పాల్గొనటానికి. లోక కళ్యాణం కోసం ఆయన షిరిడీని కళ్యాస్థలి చేశాడు. షిరిడీలో సాయి భక్తుల వివాహాలెన్నో జరిగాయి. కోటీశ్వరుడు బుట్టి వివాహం ఇక్కడే జరిగింది. భక్తుల ఇండ్లలో కళ్యాణాలు జరుగుతున్నప్పుడు, సాయిని ఆహ్వానించటం, బాబా తాను వెళ్లకపోయినాగాని చివరకు ఊదినైన ప్రసాదంగా పంపటం చేసేవారు. ఇక సాయి మహాసమాధి తర్వాత పరిస్థితి ఏమీ మారలేదు. అది నేటికి కళ్యాణస్థలియే. అదీ గాక అన్నవరము, తిరుపతి, సింహాచలము మొదలగు క్షేత్రముల వలె నిచ్చట గూడ కళ్యాణములు భక్తులు జరుపుటకు వసతులున్నవి. సిక్కిం రాష్ట్రానికి చెందిన భాయ్ రత్నాభాయ్ కాంట్రక్టరు కుమారుడు జంషెడ్జీ కూడా కాంట్రాక్టరే. మీరు పార్శీ మతమునకు చెందినవారు. జంషడ్జీకి వచ్చిన ఆలోచన ప్రకారం కళ్యాణప్రద కార్యములకు అన్ని వసతులతో ఒక పెద్ద భవంతిని ఆయన నిర్మింపచేసినాడు షిరిడీలో. అది తన మాతృదేవి జ్ఞాపకార్థమే నిర్మాణము చేసిన ఉత్తముడు. దాని పేరే 'శ్రీ సాయి మంగళ కార్యాలయము'. ఈ సాయి మంగళ కార్యాలయమునకు 21 మార్చి 1971న ప్రారంభోత్సవము జరిపారు. అప్పుడే అది రెండు లక్షల రూపాయల వ్యవయముతో నిర్మితమైన కట్టడము. ఈ భవనమును కొంతకాలము ఎక్కువ సంఖ్యలో వచ్చు భక్త బృందములకు కేటాయించుట జరిగినది. ఇచ్చట వసతి తీసుకున్న భక్తులు, వంటలు చేసుకొనుటకు అన్ని వసతులు కల్పించెడివారు సాయి సంస్థాన మువారు. ప్రస్తుతము ఇందులో పోస్టు ఆఫీసును ఏర్పాటు చేసినారు. ఇంతుకు జంషెడ్జీ అవివాహితుడిగా ఉన్నప్పుడే అందరికి ఉపయోగపడే ఈ కళ్యాణప్రద కార్యాన్ని చేపట్టినాడు. సాయి ఎవ్వరితో ఏ పని చేయించదలచున్నారో, సాయికి మాత్రమే తెలియును. మనము అందరము భక్తుల కళ్యాణప్రద కార్యక్రమములకు సహకరించుచూ కాలము గడిపెదము గాక.



**- యం.పి.సాయినాథ్**

**ఆధ్యాత్మికం**

# ఆసీస్‌తో తొలివన్డేకు సిద్ధం అవుతున్న టీమిండియా



**మొహాలి:** ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాతో 3 వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. శుక్రవారం జరిగే తొలి వన్డేలో ఇరుజట్లు పోటీపడుతున్నాయి. 3వన్డేల సిరీస్ ప్రపంచకప్‌కు ముందు తమకు సన్నాహక సిరీస్‌గా ఉపకరిస్తుందని ఇరుదేశాల జట్లు భావిస్తున్నాయి. మెగా టోర్నీల నేపథ్యంలో తమ బలాబలాలు, బలహీనతలు తెలుసుకునేందుకు ఈసిరీస్ వేదిక అవుతుందని చెపుతున్నారు. తొలిరెండు మ్యాచ్‌లకు సీనియర్లకు విశ్రాంతినిచ్చిన బిసిసిఐ మూడో మ్యాచ్‌లో కొందరికి ప్లేస్ ఇచ్చారు. ఈ రెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ సారధిగా ఉన్నాడు. మూడో వన్డేతో మళ్లీ సీనియర్లు వస్తారు. తొలి వన్డేలో ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు బరిలోకి దిగే అవకాశం ఉంది. తుదిజట్టులో శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్ రుతురాజ్‌గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు ఉన్నారు. తొలిరెండు వన్డేలకు కెప్టెన్‌గా రాహుల్, జడేజా వైస్‌కెప్టెన్‌గాను, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, ఎస్‌కె యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, వాషింగ్టన్‌సుందర్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలుంటారు. బెంచ్ ఆటగాళ్లందరికీ తొలి రెండు వన్డేల్లో సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. నాలుగోస్థానంలో తిలక్‌వర్మ, ఐదోస్థానంలో కెఎల్‌రాహుల్, ఆరోస్థానంలో సూర్యకుమార్‌యాదవ్‌లు వస్తారని అంచనా. ఏడోస్థానంలో జడేజా, స్పెషలిస్టు స్పిన్నర్‌గా అశ్విన్ వస్తారు పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్‌ఠాకూర్ రావచ్చు. షమీకి ఛాన్స్ ఇస్తే ఠాకూర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లుగా సిరాజ్,బుమ్రాలు బరిలోకి దిగుతారు.

# ఆట



# వన్డే బౌలర్ నంబర్‌వన్ మహ్మద్ సిరాజ్

**న్యూఢిల్లీ:** హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్ వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంకతో జరిగిన ఆసియాకప్ ఫైనల్‌లో 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసిన సిరాజ్ ఏకంగా ఎనిమిదిస్థానాలు ఎగబాకాడు. ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు కూల్చిన సిరాజ్ శ్రీలంకను 50 పరుగులకే ఆలౌట్‌చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఆసియాకప్‌లో 12.2 సగటుతో 10 వికెట్లు తీసిన సిరాజ్ ఈ ఏడాదిమార్చి తర్వాత మళ్లీ నంబర్‌వన్ పొజిషన్‌కు చేరాడు. ఈక్రమంలో జోష్ హేజిల్‌వుడ్, ట్రెంట్‌బౌల్ట్, రషీద్‌ఖాన్,మిచెల్‌స్టార్క్ తదితర బౌలర్లను సిరాజ్ వెనక్కినెట్టేసాడు. ఆఫ్ఘన్ స్పిన్ ద్వయం ముజీబుర్‌రహ్మాన్, రషీద్‌ఖాన్ నాలుగు ఐదు స్థానాలకు చేరారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్‌మహరాజ్ ఏకంగా పది స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరాడు. ఆసీస్‌తోజరిగిన ఐదో వన్డేలో 33 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసిన కేశవ్ 16.87 సగటున 4.07 ఎకానమితో ఐదు వన్డేల సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసాడు. భారత స్పిన్నర్ కల్దీప్ యాదవ్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్ పరంగాచూస్తే ఆసీస్‌తోజరిగిన నాలుగో వన్డేలో విధ్వంసం సృష్టిచిన హెన్రిచ్‌క్లాసెన్ 20స్థానాలు ఎగబాకి తొమ్మిదోర్యాంకుసాధించాడు. 209.674 స్ట్రైక్‌రేట్‌తో 174 పరుగులుచేసిన క్లాసెన్ తొమ్మిదోర్యాంకుకు చేరడంతో భారత కెప్టెన్ రోహిత్‌శరక్మ తొమ్మిదినుంచి పదోస్థానానికి పడిపోయాడు. మరోవైపు విరాట్‌కోహ్లీ 8వ స్థానంలోనిలిచాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో 2776 పరుగులుచేసిన ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ వన్డే కెరీర్‌లో అత్యుత్తమంగా ఆడి 13వ స్థానానికి చేరాడు. గతంలోమలాన్ 3576 రోజులపాటు టి20 ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు.

# వన్డే వరల్డ్‌కప్‌కు అడిడాస్ జెర్సీ



**న్యూఢిల్లీ:** సోషల్‌మీడియాలోప్రముఖ సింగర్ రాప్తార్‌పాడిన తీన్‌కాడ్రీమ్ అనేపాటతో విడియోను విడుదలచేసిన ప్రముఖ క్రీడా షూ కంపెనీ అడిడాస్ భారత్ జట్టుకు రూపొందించిన కొత్త జెర్సీని విడుదలచేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో కూడా అడిడాస్ కంపెనీ జెర్సీతోనే టీమిండియా బరిలోకి దిగింది. ఈక్రమంలో వచ్చేనెలలో ప్రారంభం అయ్యే వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ధరించే కొత్తజెర్సీని అడిడాస్ విడుదలచేసింది. భారత జట్టుకు అందుతున్న అద్భుతమైన మద్దతుకు ఈ పాట అద్దంపడుతోంది. మూడోసారి భారత్‌ప్రపంచకప్ గెలవాలని కోరుకుంటున్నారు. దీన్నిప్రతిబింబించేలా పాటను తీర్చిదిద్దారు. కొత్తజెర్సీపై ఎడమవైపు అశోకచక్రంపైన రెండు నక్షత్రాలుమాత్రమే ఉండనున్నాయి. మామూలుజెర్సీపైమూడు నక్షత్రాలు ఉంటాయి. ఎందుకంటే భారత్ రెండు వన్డే వరల్డ్‌కప్‌లు, టి20 వరల్డ్‌కప్ నెగ్గిందనడానికి ఇవే నిదర్శనం. వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న నేపథ్యంలో టీమిండియా నెగ్గిన రెండు వరల్డ్‌కప్‌లకు గుర్తుగా కేవలం రెండునక్షత్రాలే ఉన్నాయి. భుజాలపై త్రివర్ణాలతోకూడిన ఈ జెర్సీకి పాటకూడా అదిరేలా సెట్ అయిందని ఫ్యాన్స్ చెపుతున్నారు.

# పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చిన జోరూట్

**లండన్:** వన్డే వరల్డ్‌కప్ మరో రెండువారాల్లోప్రారంభం అవుతున్న వేళ ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ మాజీ కెప్టెన్ జోరూట్ ఆసక్తికరమైన నిర్ణయాన్ని ప్రకటించాడుప. తనను జట్టులోకి ఎంపికచేయకపోయినా పట్టుబట్టిమరీ చోటుసాధించాడు. తనకు మ్యాచ్‌ప్రాక్టీస్ కావాలంటూ పంతం నెగ్గించుకున్నాడు. వన్డేవరల్డ్‌కప్‌కు ముందు ఇంగ్లండ్ ఐర్లాంట్ జట్లు మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్ ఆడుతున్నాయి. ఐర్లాండ్ జట్టు ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరింది. బుధ, గురువారాలతోపాటు ఈనెల 26వ తేదీల్లో ఈ మ్యాచ్‌లుంటాయి. ఇందుకోసం ఎంపికచేసిన జట్టులోజోరూట్‌లేడు. కానీ వన్డే వరల్డ్‌కప్‌జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కొన్నిరోజులుగా ఫామ్‌లేక ఇబ్బందులు పడుతున్న రూట్ తాను ఐర్లాండ్‌సిరీస్‌లో తొలి వన్డేలో ఆడతానని బోర్డుకు చెప్పాడు. ఈమ్యాచ్ తాను ఫామ్‌లోకి వచ్చేందుకు ఉపయోగించుకుంటానని చెప్పాడు. పట్టుబట్టి తనను ఐర్లాండ్‌తో ఆడేజట్టులో భాగంచేయాలని డిమాండ్‌చేసాడు. దీనితో ఆతడి డిమాండ్‌ను అర్థంచేసుకున్న ఈసీబీ ఆతడిని ఐర్లాండ్‌తో తొలివన్డే జట్టులోసభ్యుడిగా చేర్చింది. రూట్ తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు ఈమ్యాచ్ ఉపయోగపడుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకుంది. కీలకమైన మెగా టోర్నీకి ముందు ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి ఇవ్వాలనే వన్డే వరల్డ్‌కప్‌జట్టుసభ్యులు పలువురసీనియర్లను ఐర్లాండ్ సిరీస్‌కు పక్కనపెట్టింది. కానీ రూట్‌మాత్రం పట్టుబట్టి మరీ జట్టులోకి వచ్చాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్‌లో జోరూట్ దారుణంగా విఫలం అయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 39 పరుగులేచేసాడు. దీనితో ఐర్లాండ్ సిరీస్‌తో మళ్లీ ఫామ్ అందుకోవాలన్న లక్ష్యంతోనే పట్టుబట్టి మరీ ఎంపికచేయించుకున్నట్లు తెలుస్తోంది.




# షాదాబ్ వ్యాఖ్యలు తెచ్చిన తంటా

## వన్డే వరల్డ్‌కప్‌లో స్థానం కోల్పోయిన క్రికెటర్

**కరాచి:** ఆసియాకప్‌ఫూఐనల్‌కు చేరకుండానే ఇంటిదారిపట్టినప్పటినుంచి పాకిస్థాన్ క్రికెట్ జట్టు తరచూ వార్తల్లోకి వస్తోంది. ఆటగాళ్లమధ్య ఘర్షణలు, మాజీల విమర్శలు, నెటిజన్ల వ్యాఖ్యలతో జట్టు అట్టుడికిపోతోంది. కీలకప్లేయర్లకు గాయాలు కావడంకూడా జట్టును కలవరపెడుతోంది. అన్నింటికంటే ఆజట్టు వైస్‌కెప్టెన్ షాదాబ్‌ఖాన్‌చేసిన వ్యాఖ్యలు పాకిస్థాన్‌క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలే వన్డే జట్టులో స్థానం కోల్పోయేలా చేసాయి. వాగుడు కట్టిపెట్టాలని ఆతని ఫ్యాన్స్‌కూడా ఆతనికి వార్నింగ్ ఇస్తున్నారు. జట్టు వైస్ షాదాబద్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదంగా ఉన్నాయి. ఇటీవలే ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాకిస్థాన్‌డ్రెస్సింగ్‌రూమ్‌లో కెప్టెన్ బాబర్ స్టార్‌ప్లేయర్ షహీన్‌షా అఫ్రిది మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్లప్రదర్శనపై బాబర్ నిరాశ వ్యక్తంచేసాడని ఆజాబితాలో షాదాబ్‌కూడా ఉన్నట్లు తేలింది. దీనిపై షాదాబ్ స్పందిస్తూ మైదానంలో మేం బాబర్ కెప్టెన్సీని పెద్దగా ఎంజాయ్‌చేయలేం. మైదానంలోకి దిగితేచాలు ఆతడు పూర్తిగా మారిపోతాడు. మ్యాచ్ అయ్యేంతవరకూ అదేమూడ్‌లో ఉంటాడు. కానీ మైదానం బయట మాత్రం చాలా సరదా మనిషి అన్నాడు. ఆతడితో భలే సరదాగా ఉంటుందని అన్నాడు. ఈ వ్యాఖ్యలు క్రికెట్‌బోర్డువరకూ వెళ్లాయి. చీఫ్‌సెలక్టర్ ఇంజమామ్ ఉల్‌హక్‌ను కలిసాడు. ఇద్దరు వన్డేవరల్డ్‌కప్‌పై చర్చించారని సమాచారం. దీనితో షాదాబ్‌ఖాన్‌ను జట్టునుంచి తప్పించారు. ఆతని స్థానంలో యువ స్పిన్నర్ అగ్రర్ అహ్మద్‌ను తీసుకోవాలనినిర్ణయించారు. యువలెగడ్‌స్పిన్నర్ గత ఏడాదే అబ్రర్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. ఆరు టెస్టుమ్యాచ్‌లు ఆడి 38 వికెట్లు తీసాడుప. దీనితో షాదాబ్‌కంటే అబ్రార్‌ను తీసుకోడం మేలన్న ఆలోచనలో బాబర్ ఆజమ్, సెలక్షన్‌కమిటీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# డబ్బుల్లేక ఇబ్బందిపడుతున్న నంబర్‌వన్ టెన్నిస్ స్టార్!

**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రీడాకారులకు ఆదరణ పెరుగుతున్నది. ఆర్థికంగా అండ లభిస్తుండటంతో రాణిస్తున్నారు. కానీ ప్రతిభ ఉన్నా పైకిరాలేని వారుకూడా ఉన్నారు. వీరిలో భారత్ నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ సమిత్ నగాల్ కూడా ఒకడు. జర్మనీలోనినాన్సెల్ టెన్నిస్ అకాడమీలో కొంతకాలంగడా శిక్షణ పొందుతున్నాడు. అక్కడ ఉండేందుకు కూడా డబ్బులు లేక ఇబ్బందిపడ్డాడు. మిత్రుల సాయంతో తన ఆటగాడి తప్పకుండా జాగ్రత్తపడి ఆ తర్వాత డబ్బులు సర్దుకుని జర్మనీలో తన శిక్షణ కొనసాగించాడు. ఏటీపీ టూర్ వెళ్లేందుకు ఒక్కకోచ్‌తోనే వెళ్లినా ఏడాదికి రూ.80 లక్షలనుంచి రూ.కోటివరకూ ఖర్చు అవుతోందని సుమిత్ చెప్పాడు. దీనితో తనకు టోర్నమెంట్లలో వస్తున్న డబ్బులు మొత్తం ఖర్చయ్యాయని అన్నాడు. ప్రస్తుతం తన బ్యాంక్‌ఖాతాలో కేవలం 80వేలుమాత్రమే ఉన్నాయని వాపోయాడు. ఏడాది ఆరంభంలో ఉన్నట్లే 900యూరోలు ఉన్నాయి. కొందరుసాయంచేస్తున్నారు. మహా టెన్నిస్ ఫౌండేషన్‌తోప్రశాంత్ సుతర్ నాకు కొండంత అండగా ఉన్నారు. ఐఓసిఎల్‌నుంచి జీతం వస్తోంది. కానీ బడా స్పాన్సర్ ఎవ్వరూ లేరన్నాడు. సుమిత్ వాడే టెన్నిస్ రాకెట్, షూలు ఇతర వస్తువులు యానెక్స్,యాసిక్స్ కంపెనీలు ఇస్తాయి. సుమిత్ ఈ ఏడాది 24 టోర్నమెంట్లలో ఆడాడు. భారత్‌నుంచి గ్రాండ్‌స్లామ్స్ ఆడుతున్న ఏకైక సింగిల్స్ ప్లేయర్. తాజాగాయుఎస్ ఓపెన్ తొలిరౌండ్‌లోఓ డిన ఆతనికి 22వేల డాలర్లు ప్రైజ్‌మనీ వచ్చింది. భారత్‌లోనంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్‌గా ఉన్నా నాకు ఎలాంటి మద్దతు రావడంలేదనిపిస్తోందని, గ్రాండ్‌స్లామ్స్‌కు క్వాలిఫై అవుతున్న ఒకే ఒక్కప్లేయర్‌ను కాబట్టి తనకు కొంత మద్దతు సహకారం అవసరమని అన్నాడు.



# వాణిజ్యం


# రూ.2.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..

**ముంబై, సెప్టెంబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ పతనాన్ని నమోదు చేశాయి. బ్యాంక్స్, ఫైనాన్షియల్స్, టెక్నాలజీ, మెటల్స్ అండ్ ఎనర్జీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ప్రారంభమైన తర్వాత ఇంట్రాడేలో మార్కెట్ సూచీల పతనం కొనసాగడంతో ఇన్వెస్టర్ల సంపద 2.60 లక్షల కోట్లు ఆవిరైంది. సెన్సెక్స్ 796 పాయింట్లు క్షీణించి 66,800 పాయింట్ల వద్ద నిలువగా, నిఫ్టీ కూడా 223 పాయింట్లు క్షీణించి 19,901 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ బ్యాంకు సూచి 539 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 87 పాయింట్ల మేర నష్టపోయాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు దిగజారాయి. దీనికి తోడు బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల షేర్లు సూచీలను కిందకు లాగిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. యుఎస్ ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈక్విటీల విక్రయానికి దిగటంతో ఒత్తిడి ఏర్పడింది. మార్కెట్లు ముగిసే సమయంలో ఎన్ఎస్ఇలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, ఐషర్ మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బిపిసిఎల్, డాక్టర్ రెడ్డీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరోమోటో కార్ప్, హెచ్‌సిఎఫ్‌సి లైఫ్, మారుతి సుజుకి, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, బ్రిటానియా, టాటా కన్జూమర్, విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, యుపిఎల్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు నష్టాలతో నిలిచాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.08 వద్ద నిలిచింది.



# ‘ఆకాశ’కు పెరుగుతున్న సంక్షోభం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** గాల్లోకి ఎగిరి విజయవంతంగా ముందుకు సాగుతున్న బడ్జెట్ ఎయిర్‌లైన్ సంస్థ ఆకాశ ఎయిర్ సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో కొన్ని రూట్లలో విమాన సర్వీసుల రద్దుకు కూడా ప్లాన్‌చేస్తోంది. ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీ నేతృత్వంలో కొత్తగా ప్రారంభించిన ఆకాశ ఎయిర్ సంక్షోభంలో ఉంది. 43 మంది పైలట్ల రాజీనామాల తర్వాత మూసివేయవలసి ఉంటుందని ఎయిర్‌లైన్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. పైలట్ల ఆకస్మిక రాజీనామా కారణంగా క్యారియర్ సెప్టెంబర్‌లో రోజుకు 24 విమాన సర్వీసులను రద్దు చేయవలసి వచ్చిందని వెల్లడైంది. పైలట్లు ఫస్ట్ ఆఫీసర్ నోటీసు వ్యవధి 6 నెలలు, కెప్టెన్ యేదాది పాటించకుండా కంపెనీని వీడడం ఆకాశను సంక్షోభంలోకి నెట్టిందని కోర్టుకు వెల్లడించింది. దీనివల్ల అనేక విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని ఎయిర్‌లైన్ న్యాయవాది తెలిపారు. వీరందరూ ప్రత్యర్థి సంస్థల్లో పనిచేసేందుకు చేరినట్లు సమాచారం. ఈ చర్య అనైతికమైనదని కంపెనీ ఇతర ఆపరేటర్లకు లేఖలు కూడా పంపింది. రోజూ 120 విమాన సేవలను నడుపుతున్న ఆకాశ, రాజీనామాలు కొనసాగితే ఈ నెలలో మొత్తంగా 600-700 సర్వీసులను రద్దు చేయాలని భావిస్తోంది. గత నెలలో ఇదే సమస్యతో 700 విమానాలను రద్దు చేసింది. తప్పనిసరి నోటీసు వ్యవధి నిబంధనలను అమలు చేయడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)కి అధికారం ఇవ్వాలని ఎయిర్‌లైన్ కోర్టును అభ్యర్థించింది. అలాగే పైలట్‌లపై జరిమానా చర్యలు తీసుకోవాలని ఎయిర్‌లైన్ కోరుతున్నట్లు తెలిసింది. విమానాల రద్దు, గ్రౌండింగ్ కారణంగా ఆదాయ నష్టానికి పరిహారంగా సుమారు 22 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తోంది.



# పసిడి ధరలు పైపైకి

**ముంబై, సెప్టెంబరు 20:** అమెరికా ఫెడ్ మీటింగ్ నేపథ్యంలో పసిడి ధరలు రెండు నెలల గరిష్టానికి చేరాయి. ఈ సమయంలో బంగారం కొనాలా లేక మరికొంత కాలం ఆగాలా అనే ఆలోచనలో చాలా మంది భారతీయులు ఉన్నారు. ఈ భయాల మధ్య బుధవారం కూడా స్వల్పంగా పెరుగుదలను నమోదుచేశాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు ర్యాలీని కొనసాగించాయి. దీనికి ముందు వరుస పతనాన్ని కొనసాగించిన గోల్డ్ తాజాగా అంతర్జాతీయ ఒడుదుడుకులకు లోనవుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర చెన్నైలో రూ.55,500, ముంబైలో రూ.55,200, ఢిల్లీలో రూ.55,350, కోల్‌కతాలో రూ.55,200, కేరళలో 55,200 రూపాయలు, వడోదరలో 55,250 రూపాయలు, మంగళూరులో 55,200 రూపాయలు, నాసిక్‌లో 55,230 రూపాయలు, గురుగావ్‌లో 55,350 రూపాయల వద్ద ఉన్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర స్వల్పంగా పెరిగింది. బంగారం ధరలు ఫెడ్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న వేళ దేశంలో వివిధ నగరాల్లో పరిశీలిస్తే, చెన్నైలో 60,550 రూపాయలు, ముంబైలో 60,230 రూపాయలు, ఢిల్లీలో 60,370 రూపాయలు, కోల్‌కతాలో 60,230 రూపాయలు, బెంగళూరులో 60,220 రూపాయలు, కేరళలో 60,230 రూపాయలు. వడోదరలో 60,270 రూపాయలు, జైపూర్‌లో 60,370 రూపాయలు, కోయంబత్తూరులో 60,550 రూపాయలు, నాగ్‌పూర్‌లో 60,230రూపాయలు, నాసిక్‌లో 60,260 రూపాయలుగా రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,200గా ఉండగా, 24 క్యారెట్ల ధర 60,230 రూపాయలుగా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా 22 క్యారెట్ల ధర రూ.55,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,230గా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలు కేజీకి రూ.300 తగ్గి 78వేల రూపాయల వద్ద రిటైల్ విక్రయాలు జరుగుతున్నాయి.



# సిఎన్‌జి బైకులు రావాల్సిందే: బజాజ్ ఆటో ఎండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** దేశీయ వాహన రంగంలో సిఎన్‌జి కార్లు, ఆటోల వాటా క్రమంగా పెరుగుతున్నాయి. సాంప్రదాయ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాలపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో సిఎన్‌బి విభాగంలో బైకులు తీసుకురావాల్సిన అవసరం ఉందని బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ బజాజ్ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సిఎన్‌జితో నడిచే స్కూటర్లు, బైకులు ఎందుకు ఉండకూడదు. గత కొన్నాళ్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలను ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. అయితే భద్రత, ఛార్జింగ్, బ్యాటరీ సహా వివిధ రకాల సవాళ్లు ఈవీ విభాగంలో ఉన్నాయి. దానికి ప్రత్యామ్నాయంగా సిఎన్‌జి బైకులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నుంచి సహకారం లభిస్తే బజాజ్ ఆటో సిఎన్‌బి బైకులను తీసుకొచ్చే అవకాశం ఉందని రాజీవ్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో సిఎన్‌జి వాహనాలపై ఉన్న జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని ఆయన కోరారు. ప్రస్తుతం బజాజ్‌కు సిఎన్‌జి త్రీ-వీలర్ విభాగంలో 70శాతం వాటా ఉంది. రాజీవ్ బజాజ్ ఆలోచనల ప్రకారం సిఎన్‌జి బైకులు మార్కెట్లోకి వస్తే ద్విచక్ర వాహన రంగంలో పెను మార్పులు ఉండే అవకాశం ఉందని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు.



# ఆర్‌ఆర్ కాబెల్ ప్రీమియం ట్రేడింగ్

**ముంబై, సెప్టెంబరు 20:** ఆర్‌ఆర్ కాబెల్ కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లోకి అడుగుపెట్టడంతో ఇన్వెస్టర్లు తొలిరోజే ధనవంతులుగా మారారు. ఆర్‌ఆర్ కాబెల్ షేర్లపై పందెం వేసిన ఇన్వెస్టర్ల నిరీక్షణ ఫలించింది. కంపెనీ షేరు బిఎస్‌ఇలో రూ.1,179 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.1,180 వద్ద విజయవంతమైన లిస్టింగ్ పూర్తియింది. కంపెనీ షేర్లను రూ.983-1035 ధరకు ఇన్వెస్టర్లకు విక్రయించింది. అయితే లిస్టింగ్ తర్వాత పెట్టుబడిదారులు ప్రాఫిట్ బుకింగ్ కోసం ప్రయత్నించారు. కంపెనీ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, మూడవ రోజున 18.69 రెట్లు నమోదైంది. ఐపిఒకు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.585.62 కోట్ల స్పందన లభించింది. ఈ నెల 12న తెరవబడిన ఐపిఒ ఇష్యూ ముగిసిన రెండు రోజుల్లోనే ఎక్ఛేంజీల్లో అడుగుపెట్టిన తొలి కంపెనీగా నిలిచింది. యాంకర్ ఇన్వెస్టర్ల లాక్-ఇన్ పీరియడ్ ఫిబ్రవరి 1, 2023 వరకు ఉంది. కంపెనీ ఐపిఒలో లాట్ 14 షేర్లతో రూ.14,490 ధరగా నిర్ణయించింది. ఒక్కలాట్ అలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కరోజులోపే రూ.2వేల వరకు లాభం వచ్చింది. కంపెనీకి ప్రస్తుతం హావెల్స్ ఇండియా లిమిటెడ్, పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఫినోలెక్స్ కేబుల్స్ లిమిటెడ్, ఇ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ప్రత్యర్థి కంపెనీలుగా మార్కెట్లో ఉన్నాయి.




# భారత్ స్టాక్స్‌లో కెనడా భారీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 20:** ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాలు గ్లోబలైజేషన్ కారణంగా ఒకదానితో మరొకటి ఏదో ఒక రూపంలో ఆధారపడి ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడులు కూడా పెడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాద నేత హత్యతో ఇండియాకు సంబంధం ఉందంటూ ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇది కాస్త దౌత్య అధికారులను వెనక్కి పంపటం వరకూ వెళ్లింది. అయితే ఈ ఉద్రిక్తతలు పెట్టుబడులపై కూడా ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. కెనడియన్ పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ (సిపిపిఐబి) ఇండియాలో దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను కలిగి ఉంది. అనేక లిస్టెడ్, అన్ లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే.



కెనడా పెన్షన్ ఫండ్ లాజిస్టిక్స్ స్టార్టప్ కంపెనీ ఢిల్లీవెరీలో 6 శాతం వాటాను కలిగి ఉంది. దీని పెట్టుబడి విలువ దాదాపు రూ.1,878 కోట్లుగా ఉంది. అలాగే ప్రైవేటు బ్యాంకింగ్ కంపెనీ కోటక్ మహీంద్రాలో 1.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 2.68 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. దీని ప్రస్తుత విలువ రూ.9,582 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటోలో రూ.2,078 కోట్ల విలువైన 2.37 శాతం వాటాను పెన్షన్ ఫండ్ కలిగి ఉంది. అలాగే దేశంలో విప్లవాత్మక పేమెంట్స్ ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లలో కెనడా పెన్షన్ ఫండ్ కూడా ఒకటి. కంపెనీలో ప్రస్తుతం 1.76 శాతం వాటాతో రూ.973 కోట్ల పెట్టుబడి కలిగి ఉంది. ఇక ఇండస్ టవర్స్ కంపెనీలో 1,085 కోట్ల రూపాయల విలువైన 2.18 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. చివరగా ఆన్‌లైన్ బ్యూటీ రిటైలర్ నైనాలో యాంకర్ ఇన్వెస్టర్‌గా 625 కోట్ల రూపాయల విలువైన వాటాలను హోల్డ్ చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.